**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

## COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

శేషాద్రిశర్మ, జనమంచి, 1882-1950

స్వప్నయాత్ర

చెన్నపురి, 1929

Record no. 345

Śēṣādriśarma, Janamañci, 1882-1950

Svapnayātra

Cennapuri, 1929

Record no. 345

**SUNDARAYYA VIGNANA KENDRAM**
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

శేషాద్రిశర్మ, జనమంచి, 1882-1950.

స్వప్నయాత్ర / జనమంచి శేషాద్రిశర్మచే రచింపఁబడినది.- చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1929.

6, (1),168 p. ;18 cm.

Record no. 345

Śēṣādriśarma, Janamañci, 1882-1950.

Svapnayātra / Janamañci Śēṣādriśarmacē racimpam̐baḍinadi.- Cennapuri : Vāviḷla Rāmasvāmiśāstrulu aṃḍ Sans, 1929.

6, (1),168 p. ;18 cm.

Record no. 345

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

శాస్త్రము

విభాగము... వే.దాం.త..

సంఖ్య.... 22

ఆంధ్ర భాషానిలయము,

విభాగము ....వేదాంతము.......

విభాగ సంఖ్య ...వే - 21.........

(105)

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయము
నం. 221
తేది 16-10-50
హైదరాబాద్ దక్షిణ

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ........................
విభాగ సంఖ్య ....... శ-2౧ .......

6884

ఆనంద బయిండింగ్ వర్క్సు
సుల్తాన్‌బజార్ హై. ద.
ఆనంద భాండారు,
జనరల్ స్టేషనరీ & బుక్ సెల్లర్స్,
సుల్తాన్ బజారు, హైదారాబాదు దక్కన్.
ప్రొ. వి. మంత్రిప్రగడ వెంకటేశ్వరరావు

Sri Krishna Devaraya Andhra Bhasha Nilayam, Hyderabad-195.A.P.

## వచనగ్రంథములు.

| | ప్రతి 1-కి | రూ. | అ. |
|---|---|---|---|
| అయిదుగురు దొంగలకథ | ... | 0 | 6 |
| అరేబియన్ నైట్సుకథలు | ... | 1 | 4 |
| ఈసబునీతికథలు, ప్రథమభాగము | ... | 0 | 6 |
| డిటో రెండవభాగము | ... | 0 | 8 |
| చార్లెస్ డర్వీషుకథలు | ... | 0 | 8 |
| తాతాచార్యులకథలు | ... | 0 | 6 |
| తెనాలి రామలింగనికథలు | ... | 0 | 4 |
| దక్కనుపూర్వకథలు | ... | 1 | 8 |
| దశకుమారచరిత్రము, ఎనమచింతల సంజీవరాయశాస్త్రిది | ... | 1 | 8 |
| దేశింగురాజుకథ, జంగంకథ | ... | 0 | 6 |
| నలచరిత్ర, చిన్నసైజు, పటములతో | ... | 0 | 6 |
| నవనాథభక్తులచరిత్ర, శ్రీ బచ్చురామన్న గారిది | ... | 2 | 0 |
| నలుగురు మంత్రులకథ | ... | 0 | 4 |
| నీతిచంద్రిక, చిన్నయసూరిది | ... | 0 | 6 |
| పంచతంత్రము, వచనము, సులభశైలి | ... | 0 | 6 |
| పతివ్రతలచరిత్ర, మంగిపూడి. వేంకటశర్మ గారిది | ... | 1 | 8 |
| ప్రహ్లాదచరిత్ర, చిన్నసైజు, పటములతో | ... | 0 | 4 |
| భారతరమణీమణులు, ప్రథమభాగము | ... | 0 | 12 |
| డిటో ద్వితీయభాగము | ... | 0 | 8 |
| భోజునికథలు | ... | 0 | 8 |
| భోజకాళిదాసకథలు | ... | 0 | 12 |
| మర్యాదరామన్నకథలు | ... | 0 | 2 |
| మదనకామరాజుకథ | ... | 0 | 14 |
| యజుర్వేదకథాసంగ్రహము | ... | 0 | 8 |
| విక్రమార్కునికథలు | ... | 0 | 8 |
| వీరాంగనలు | ... | 0 | 12 |

శ్రీరస్తు.

# స్వప్నయాత్ర


ఇయ్యది
కడప మ్యునిసిపల్ హైస్కూలునందుఁ బ్రధానాంధ్రపండితుఁడగు
కావ్యస్మృతితీర్థ
జనమంచి శేషాద్రిశర్మగారిచే రచియింపఁబడినది.



చెన్నపురి:
వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
వావిళ్ల ముద్రాక్షరశాలయందు
ముద్రితము.
1929



విభాగము ..................
విభాగ సంఖ్య శ-2

PRINTED AT
THE 'VAVILLA' PRESS,
MADRAS.—1929.

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము

విభాగము ........................................

విభాగ సంఖ్య ........................................

శ్రీ ర స్తు.

పరమేశ్వరపాదారవిందభజనసమాసాదితానందసాగరనిమగ్నహృదయులారా! నిర్మలమానసులారా! మానవశ్రేష్ఠులారా!

మధ్యమలోకమునఁ గృతత్రేతాద్వాపరములు గడువఁ గాలమయ్యుం డగుభగవంతుఁడు శ్రీకృష్ణావతారము పిదప రూపాంతర మూనకయుండుఁ గావుననే కలియుగ మనంబడు నది వచ్చెను. అందు మానవులలోఁ బెక్కండ్రు పరవంచకు లగుదురు. వారిమాటలనమ్మువారు బహుసంఖ్యాకు లుందురు. సత్కర్మానుష్ఠానము లేక మానసములు కలుషితము లగుట వారట్టితరులమాటలకు లోఁబడుదురు. దుష్కార్యములయందు మనోధైర్య ముండినట్లు సత్కార్యములయం దుండదు. శ్రుతిస్మృతిపురాణేతిహాసములందుఁ గలగాథలు కల్పితములని యుక్తియుక్తముగా నిర్ణయింతు మనువా రుందురుగాని నేనే భగవంతుఁడనని యొకఁడో యిద్దఱో పెక్కండ్రో పలికిన నది వంచనావ్యాపార మని నమ్మువారు స్వల్పసంఖ్యాకులే యుందురు. కొందఱు వారిమాటలు మదికి సరిపడకున్నను మోమోటమినొండె, కార్యాతురతనొండె, వేఱువిధమగు లాభమునకునొండె బదులాడక తలలూఁపుదురు. కాని యదితమయంతరాత్మకు విరుద్ధమనిమాత్ర మూహింపరు. కావుననే వంచకులు చెలరేఁగి శ్రుతిస్మృతిప్రముఖప్రమాణప్రకరము నిందించుచుఁ దమ వాక్కులే విశ్వాసపాత్రములని యుపన్యసించుచుందురు. వారి యుపన్యాసధోరణికే కొందఱు ప్రమోదింతురు. భాషానిపుణ

తను మఱికొంద ఱబ్బి తబ్బిబ్బులగుదురు. కొందఱు తెలిసినను దెలియకయున్నను గరతాళధ్వనుల నుపన్యాసవేదిక నూఁగులాడఁ జేయుదురు. ఇవియన్నియుఁ దమ యోగ్యతను జాటునని యుపన్యాసకులు తలంతురు. ఇందు సత్య మేమూల నుండును?

ప్రాయికముగా స్వప్నము లసత్యములని తలంతురు కదా. కొన్నియైన సత్యములు కావా యని తలంపరు. అవి యిగులఁ బొరపాటు. తా నెన్నఁడు వినని చూడని పదార్థములఁ గనఁబడఁజేయుశక్తి స్వప్నమునకుఁ గలదు.

"అదృష్టమప్యర్థమదృష్టవైభవాత్,
కరోతి సుప్తిర్జనదర్శనాతిథిమ్"

నైషధము ౧ సర్గము.

అన వినమా! మనశ్శక్తి యత్యధిక మని యెఱుంగుటయే బుద్ధిమ ల్లక్షణము. పూర్వపుణ్యవశమున భగవంతుఁడు భక్తులకు సకలబ్రహ్మాండములఁ గనఁబఱచును. తనయందే సకల బ్రహ్మాండము లున్నయట్లొకప్పుడును, వేఱొకప్పుడు భక్తులం బిలుచుకొనిపోయియుఁ గనఁబఱచును. అర్జునునకు యుద్ధప్రారంభమునఁ దనవిశ్వరూపమును జూపి సకలబ్రహ్మాండముల నందుఁ గనంబడునట్లు చేసినశ్రీకృష్ణమూర్తియే సైంధవవధార్థమై స్వప్నమున నర్జునుం బిలుచుకొని కైలాసమున కరిగి శంకరుని గనఁబడఁజేసి పాశుపతాస్త్రరాజము నిప్పించెను. కావునఁ గర్తా సురూపముగా మానవులకు ఫలములను గల్గఁజేయునని యంగీకరింపవలయును. భక్తి చక్కఁగాఁ గుదురుటకై యిన్నిరీతులఁ బన్ననియే యిందలిసారము. ప్రస్తుత మీగ్రంథకర్తను గృపాపరతంత్రుఁడైన శ్యామసుందరచక్రవర్తి హిమాలయమును

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ............

నకుఁ బిలుచుకొనిపోయి యెందఱో గాని మహనీయస్థలములం జూపి యందలి మహర్షులు సంభాషించున ట్లొనర్చి దానిమూలమునఁ దనభక్తునకుం గల సందేహములు తొలఁగజేసెను. పామరులు నస్మువిషయములు సత్యములుగా వనియు, మాయావులు పల్కుమాటలు విశ్వాస ముంచఁదగినవి కావనియు వానిని నమ్మిన బాగుపడఁజాలరనియు స్పష్టముగావించెను. హిమాలయ మహిమము వాఙ్మానసాతీతము. అందుఁ గలశిఖరములు మానవుల కగమ్యములు. అత్యల్పసంఖ్యాకములఁ గనుఁగొని యన్నింటిని బరిశీలించితిమని కొందఱందురు. అది యేనాటికిఁ బొసఁగనిమాట. దేవభూములు కనుఁగొనఁదరమా! ఏ వారికేఁగానరాకయుండును. ఆవిషయ మెఱుంగక యన్నింటిఁ బరిశీలించితిమని ప్రల్లదము లాడుదురు. భగవంతుఁ డవ్వారిమాటలకు నవ్వుచుండును. ఆపర్వతరాజమే దేవతానగమనఁ బ్రఖ్యాతిగాంచిన దని యెఱుంగందగు. అందే కలికాలమున మహర్షులు వసించుచుఁ బ్రజలమేలు కోరుదురు. సత్కర్మములు బీజమాత్రములుగానైన నుండుంగాక యని కోరుదురు. వారిని దర్శించుటకుఁ బెక్కండ్రు సజ్జను లుత్సుకులుగా నుందురుగాని మహానులు రూపాంతరములఁ బొడసూపి తమమహిమముఁ గప్పిపుచ్చుచుందురు. పూర్వపుణ్యమువలనఁ గొందఱకు దర్శనమిచ్చుటయుఁ గలదు. జిజ్ఞాసువులే యుండని కాలమున హిమాలయమునకు మహర్షులదర్శనార్థ మరుగువా రుండిన నంతకంటె సంతోషవార్త మనుల కింకేది యుండును! వారి దర్శనమున జనులు దుష్కృతవిముక్తు లగుదురనుట యొక యబ్బురమా?

మహామునులసంభాషణములే యిందుఁ గలముఖ్యవిషయము. వారియాశయములే యిందుఁ గలవు. వారిసాన్నిధ్యమున నెట్టి క్రూరజంతువులేని సాధుస్వభావములుగా మాఱుననుట సామాన్యవిషయము. అందుఁగల నదులమహత్త్వము లిందుఁ జక్కఁగాఁ దెలుపఁబడినవి. మొత్తముమీఁద నీయాఖ్యాయిక భక్తిని మతాభిమానమును గల్గించును. దేవతాశక్తిని బయలుపఱచును. వృక్షములమహిమమును వెల్లడించును. శ్రీకృష్ణుఁడు సర్వకారణుఁడని తేటపఱచును. కావున దీనిని శ్రద్ధమెయిం జదువ భగవద్భక్తి కుదురును. పామరుల మోసపుచ్చఁ బూనినమాయికుల డంబములు కరతలామలకములుగాఁ దెలియును. ఆస్తికులందఱు దీనిం జదివి కృతకృత్యు లగుదురుగాక యని యాశించుచున్నాఁడను. ఇంతకంటె వ్రాయఁదగినవిషయములు విశేషించి కానరావు. పుణ్యకార్యములయందుత్తమోత్తమము మహాత్ముల కాశ్రయభూతమగు హిమాలయదర్శనమని యందఱెఱుంగవలయును. తక్కుంగలవిషయములు గ్రంథపఠనమున విశదములు కాఁగలవు. సర్వే జనాస్సుఖినో భవంతు.

ఇట్లు సాధుజనశ్రేయోఽభిలాషి,
కాశ్యపుఁడు.
శ్రీ. శ్రీ. శ్రీ.

# విజ్ఞప్తి.

మహాశయులారా!

ఈయాఖ్యాయిక వ్రాసి ముగించినవెంటనే దీనిముద్రణమునకై నాలుగుప్రక్కలకుఁ జూపులు సాగింపఁ బూనితి. మహారాజశ్రీయుత వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారే కనఁబడిరి. ఇదమిత్థమ్మని వ్రాసితిని. బదులు త్వరగాఁ, బంపిన ముద్రింతుమనియే వచ్చెను. ఇంతదనుక నేనేపుస్తకమును వ్రాసినను వ్రాయఁబూనుకొన్నను నాపూన్కికిఁ దోడ్పాటు చూపుటలో వెనుకంజవేయక సన్నాదరించుచు నాదాయవ్యయములఁ బాటింపక నాపుస్తకములఁ బ్రకటించుటయే ప్రధానముగా భావించునుదారహృదయులకుఁ బరోపకారధురీణులకు విశేషించి సన్నాదరించు సుగుణమణులకు వేంకటేశ్వరశాస్త్రిగారికి నా కృజ్ఞత నేతన్మూలమునఁ జూపుట యొక్కటితప్ప నితరవిశేషము లిటఁ బెంచివ్రాయ నాకేమియు లేవు.

ఇట్లు విన్నవించుసాధుజనసేవకుఁడు,
జనమంచి శేషాద్రిశర్మ.
శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీః

జయ పరమేశ్వరి !

# స్వప్నయాత్ర.

చ. సిరుల నొసంగుచున్ ముదముఁ। జేకుఱఁ జేయుచు సాధువ
ర్తనం, బరుదుగఁగల్గఁ గూర్చుచు దు।రాత్ములు వంచకు
లర్థలాభత,త్పరులును నైనవారల ని।తాంతము తూలఁగఁ
జేయుచున్ మనో,హరగతిఁ బొల్చుదైవము మ।హాత్మను
నిల్చి చెలంగుచుండుతన్. 1

చ. కృతుల నొనర్చువారలకుఁ। గేవలకీర్తియె కాదు పుణ్యమ
ప్రతిమముగల్గుఁ దత్కృతిని। శ్రద్ధఁ బఠించెడువారు ధర్మసం
గతిఁగనుచుండఁగాఁ దగును। గావున సద్గతిబోధకంబుగాఁ
గృతిని రచించువాఁడఁ బర।మేశ్వరు నమ్మి జగద్ధితార్థినై. 2

క. ఆఖ్యాయిక యిది చదువఁగ
విఖ్యాతపురాణధర్మ।వితతులఁ దెల్పున్
బ్రఖ్యాతిఁ గల్గఁజేయు స
దాఖ్యన్ వెలయించుఁ జూఁడి మ।హా।శయులారా! 3

క. తమ కించుక తెలియనిధ
ర్మములన్ బోధించి దానఁ। బ్రఖ్యాతిని గో
రుమనుజుల మాయలను దె
ల్పుమహిన్ స్పష్టముగ నిద్ది। పూనికఁ జదువన్. 4

తే. కాన నోపికఁబూని యిద్దానిఁ జక్కఁ
జదివి వంచకు లొగిఁదెల్పు సరణులఁ దెలి
సికొని దానికి లోఁబడి చెడక ప్రాక్త
నవిహితాచారములఁ గైకొనంగఁ దగును. 5

శ్రీకరుం డగుభగవంతునిచరిత్రమువలె నాకాశము నిరభ్రమై యుండెను. అందు జ్యోతిస్సులు మిణుకుమిణుకుమని ప్రకాశించుచుండెను అందుఁ గొన్ని మిణుఁగురుంబురువులవలెఁ గనఁబడుచుఁ గనఁబడనియట్లుండెను. మఱికొన్ని యించుక స్పష్టముగాఁ గానఁబడుచుఁ దమయత్యల్పకిరణముల భూమిపైకిం బంపుచుండెను. ఆకిరణము లేభూభాగమునఁబడుచున్నవో దేనిని బ్రకాశింపఁజేయుచున్నవో యదిమాత్ర మెఱుంగ నేరికింగాని తరముగాదు. ఇట్లసంఖ్యాకము లగుజ్యోతిర్విశేషములు తమతమయల్పకిరణముల వ్యాపింపఁజేయుచుండెను. గాని యాకిరణము లన్నియుంగూడి పెద్దవెలుఁగును గలిగింపఁ జేయఁజాలకపోయినను సూక్ష్మముగాఁ బరిశీలించువారలకుఁ దమప్రకాశ మిట్టిదని తెలుపుచుండెను. ఆజ్యోతిర్విశేషములనే తారకలందురు. తెనుఁగుబాసను జుక్కలందురు. చిన్నివలయములుగా నవి కనఁబడుటం గాఁబోలు చుక్కలని పేరుగల్గినది. సత్యము పరికింప నవియన్నియు బ్రహ్మాండములు. భూలోకమునకంటె నొక్కటొక్కటి వేయిమడుంగులో లక్షమడుంగులో కోటిమడుంగులో గొప్పవని స్పష్టమగును. ఎంతదూరమున నుండుటనో యవి యంతచిన్నయాకృతులుగాఁ దోఁచుచున్నవి. వానిదూర మింత యని యెంతటిసూక్ష్మయంత్రములమూలమునఁ బరిశీలించినను దెలియఁదరముగాకయున్నది. అతీంద్రి



యజ్ఞు లగుపెద్దలు (అనఁగా మహర్షులు) జ్ఞానదృష్టిం బరికించి వానిని బ్రహ్మాండము లనిరి. భూమండలమున కెట్లు చంద్రసూర్యులు మఱియుఁ గుజాదు లుపకర్తలుగ నున్నవారో యాబ్రహ్మాండములకు నొక్కొక్కదానికి నిట్లె యొకరు మొదలుకొని యేడుగురు వఱకుఁ జంద్రులుగలరనియు సూర్యుఁ డొక్కఁడొక్కఁడే కలఁడనియుఁ గుజాదులంబోలిన లోకోపకర్తలు గ్రహములు మండలముల నధివసించి వానిం గాపాడుచుందురనియుఁ గనుఁగొని తెలిపిరి. శనిగోళమున నేడుగురుచంద్రులున్నవారని మహాత్ములు తెలుపఁగా విని పక్కున నవ్వినవారిపుడిపుడు సూక్ష్మదర్శకయంత్రములమూలమున నది సత్యమని యెఱింగి ముక్కుపై వ్రేలిడుకొనుచు నమ్ముచు వారిని బొగడుచున్నవారు. ఔరా! జ్ఞానదృష్టులమహాత్వము! అద్దిరా పూర్వులపరిశీలనము! బళీ! ఆర్యులపాండిత్యము! ఇప్పటివారికి వింత గొలుపుచున్నది. ఇంకను వారిమహత్త్వము నెఱుంగుట కిప్పటివారికిఁ దరంబా. కాలము జరగఁగా నింకను బరిశీలించి వారి యమేయమహత్త్వమును గనుఁగొని తలయూఁతురుగాక. శిరములవంచి నమస్కరింతురుగాక. చిరకాల మవ్వారిమహిమములఁ దెలిసికొని యట్టిమహత్త్వమును సంపాదింపఁదలంచుచు వారికి జోహారు పొనరింతురుగాక. మనయోగ్యత కట్టిమహిమ మలవడునా యని నిస్పృహులగుదురుగాక.

అట్టి తారకలు మెఱయుచుండఁగా నవ్యక్తప్రకాశము రాజ్యముచేయుచుండెను. భగవంతుఁడు కానరాకయున్నను దత్కార్యములు స్పష్టములుగా నెల్లరకుం గనఁబడుచున్న యట్లు నక్షత్రముల ప్రకాశము వ్యక్తముగా నంతట వ్యాపిం

చినట్లుతోఁచకయున్నను గాఢాంధకారమునందు నించుక పదార్థములు గోచరించుచుండుట యచ్చెరువుగదా. దీనింబట్టి యూహింపఁగా సర్వదా భగవదాజ్ఞచే నెన్నిలోకములనుండియో ప్రకాశమువచ్చుననియు దానిసాయమున మనము చరించుచున్నవారమనియు గ్రహింపవలయును. ఇన్నిలోకముల సహాయము మనకుఁ గలుగుచున్నదని మాత్రము మనమాలోచించుటలేదు. అదియె మానవులయందున్న లోపము. చంద్రుఁడు భూగోళమునకు సమీపభాగమున నున్నవాఁడు. కాఁబట్టియే యీలోకమునఁ గల వృక్షములు లతలు సస్యములు మానవులు, తీవ్రపరితాపములనుండి తప్పించుకొనఁగల్గుట. అమృతకిరణుఁడనుపేరాచంద్రునకు సార్థకము. చంద్రుఁడు భూగోళముయొక్క యాకర్షణశక్తిచే నాకర్షింపఁబడునఁట. అంతియ కాక యాశీతాంశుని సూర్యగోళముకూడ నాకర్షించునఁట. కావుననే కాఁబోలు జ్యోతిశ్శాస్త్రమునఁ జంద్రుఁడు స్త్రీగ్రహమని చెప్పఁబడినది. స్త్రీగ్రహ మనఁగాఁ బరతంత్రగ్రహమని భావము. తా నితరులకు లోఁబడియుండునని సారము. దీనింబట్టిచూడఁగా భూమికి సమీపమందున్నయది చంద్రలోకమని స్పష్టంబగు.

చంద్రగోళము భూగోళమువంటిదే. అనఁగా నందును భూతకోటికలదని భావము. చంద్రలోకమునఁ బితృదేవతలు గలరని పురాణములు తెల్పుచున్నవి. పితృదేవతలనఁగాఁ దండ్రులవలె భూలోకజీవకోటులఁ బరిరక్షించువారని యంతరార్థము. మనుష్యుల తండ్రులందఱు నందుండువారనికాదు. మనుష్యులకు విశేషించి మేలుగల్గఁగోరువారని సారము. ఈలోకమున



ననేకపుణ్యకార్యము లొనరించి కృతకృత్యులై చంద్రలోకమున నివసించి స్వార్థపరులుగాక లోకోపకారమే తమకృత్యమని భావించుసుకృతాత్ములందుందురనియు, వారు దేవతలవలె జరామరణములు లేకయుండఁజాలువారనియు మనము గ్రహింపవలయు. *ఆపితృదేవతలు సకలలోకవాసుల క్షేమము గోరుచుందురు. మహర్షులకొడుకులై తపంబొనరించి మానవత్వమును వదలి దేవత్వమునొంది చంద్రలోకమున నివసించి మానవుల మేలుకోరుచుందురని స్మృతులు తెలుపుచున్నవి. పురాణములయందుఁ గొన్నితావుల భూమిపై సూర్యుఁడు, ఆపైఁ జంద్రుఁడు నున్నయట్లు కానంబడుఁగదా యదెట్లుసరిపడును? అని కొందఱాక్షేపింతురు. కాని వారాపురాణముల తాత్పర్యమేమని గ్రహింపఁజాలకున్నారు. సూర్యునికంటె భూలోకమునకు నుపకారిలేఁడు కావున నాసూర్యునిం బ్రధానముగా సమీపబంధువని లోకులు వాడుకొనునట్లు చెప్పఁబడినది. అంతకంటెఁ దక్క—

---

* విరాట్సుతాస్సోమసదః సాధ్యానాం పితరస్స్మృతాః, అగ్నిష్వాత్తాశ్చ దేవానాం మారీచా లోకవిశ్రుతాః. ౧౯౫. దైత్యదానవయక్షాణాం గంధర్వోరగరక్షసాం, సుపర్ణకిన్నరాణాం చ స్మృతాబర్హిషదోఽత్రిజాః. ౧౯౬. సోమపానామవిప్రాణాం క్షత్రియాణాం హవిర్భుజః, వైశ్యానామాజ్యపానామ శూద్రాణాం తు సుకాలినః. ౧౯౭. సోమపాస్తు కవేః పుత్రా హవిష్మంతోఽంగిరస్సుతాః, పులస్త్యస్యాజ్యపాః పుత్రా వసిష్ఠస్య సుకాలినః. ౧౯౮. అగ్నిదగ్ధానగ్నిదగ్ధాన్ కావ్యాన్ బర్హిషదస్తథా, అగ్నిష్వాత్తాంశ్చ సౌమ్యాంశ్చ విప్రాణామేవ నిర్దిశేత్. ౧౯౯. య ఏతే తు గణాముఖ్యాః పితౄణాం పరికీర్తితాః, తేషామపీహ విజ్ఞేయం పుత్రపౌత్రమనంతకం. ౨౦౦. ఋషిభ్యః పితరో జాతాః పితృభ్యో దేవమానవాః, దేవేభ్యస్తు జగత్సర్వం చరం స్థాణ్వనుపూర్వశః. ౨౦౧. మనుస్మృతి. 3 అధ్యాయము.

వగ నుపకారముచేయుటంబట్టి దూరబంధువనుకొనునట్లు చం
ద్రుఁడు దూరముననుండునని చెప్పఁబడినదని గ్రహించుటమం
చిది. అంతియకాని పురాణముల కింతమాత్రము తెలియదని
మన మొక్కసారి యాక్షేపింపరాదు.

చంద్రలోకమునుండి భూలోకమున కనేకమార్గముల
నుపకారముకలుగుచున్నది. దాని సామాన్యు లెఱుంగఁజాలరు.
పితృదేవతలు నిరంతర మీలోకమునకు మేలుకోరుచుందురు.
ఒక్కొక్కవర్ణముల వారికి నొక్కొక్కతెగ పితృదేవతలు నిరం
తర మాశీర్వాదములఁ బంపుచుందురు. చంద్రమండలమునుండి
యమృతధారలు కిరణముల మూలమున వృక్షలతాదులఁ దృప్తి
చేయుచుండును. యోగుల కనేకవిధములఁ జంద్రకిరణము లుప
కరించుచుండునని పెద్దలుచెప్పుచుందురు. అంతియగాక చంద్ర
గోళమునఁ గలభూతకోటులన్నియు నితరుల మేలుకోరునవియే.
అట్టిభూతములకే యామండలమున నివసించునధికారము
కలదు. స్వార్థపరుల కందుండఁ జోటుండదఁట. చంద్రునకు నోష
ధీశుఁ డనుపేరు గలదుకదా. ఆతనికిరణముల మూలమున నవి
బ్రదుకుచు మానవులకుఁ బెక్కువిధముల నుపకారముచేయు
చుండును. పశువులకుఁ బక్షులకు వీనికి వానికి ననసేల సకల
భూతములకు నోషధులు వనస్పతులు ప్రాణాధారములైయు
న్నవి. అవియే లేకయున్న నివన్నియు నశించియేయుండును.
ఒక్కక్షణమైనను బ్రదుకవలనుపడదు. కావుననే

"హింసౌషధీనాం స్త్ర్యాజీవోఽభిచారో మూలకర్మ చ,
ఇంధనార్థమశుష్కాణాం ద్రుమాణామవపాతనమ్." ౬౩
మనుస్మృతి. ౧౧ అధ్యా.



అని యోషధులహింసించుట యెండిపోవని వృక్షములను
దెగఁగొట్టుటయు, నుపపాతకములని మనువు బోధించెను.
వానివలని యుపయోగము లిట్టివని వారి కెఱుకపడక
యున్నవారది గొప్పపాపకార్యమని యేల శాసింతురు? లోక
మున కుపకరించువాని హింసించుటయే యొక మహాపాపకార్య
మనుట సర్వసమ్మతనియమము. ఈరీతి నీలోకమునకుఁ జంద్రుని
వలన మహోపకారములు గలుగుచున్నవి. కాఁబట్టియే యందు
న్నపితరులఁ బితృపితామహ ప్రపితామహులనుగా భావించి
పూజించుచున్నవారము.

చంద్రలోకమునుండి యెట్లుపకారములు మనకుంగల్గు
చున్నవో యట్లే బుధశుక్రభాన్వంగారక గురుశని లోకముల
నుండి మనభూమండలమునకు మహోపకారములు పెక్కుచం
దములఁ గలుగుచున్నవనుట నిర్వివాదాంశము. ఈయేడుగోళ
ములనుండి మనకు క్షేమము గలుగుచుండుటచేతనే వారము
లను పేర వాని నిత్యము స్మరించుచున్నవారము. నీయేడు నొక
దానిపై నొకటిగా ననఁగా దూరముగా నున్నవి. ఇన్నియు
బ్రహ్మాండమున నిమిడియున్నవి. ఇన్నింటియందును భూతకో
టులు గలవు. చంద్రుఁడు సూర్యుఁడునను పురుషనామముల
గోళములను జెప్పనేలయని యనుమానించువారుగలరు. రాజ్య
మునకు రాజుండునట్లు గోళమునకు నధిపతియుండును. మానవు
లాగోళాధిపతులనే యుపాసించుచున్నవారు. కృతజ్ఞతకు లక్ష
ణమిదియేకదా. కనఁబడునవి గోళములనియుఁ దదధిపతిపురుషుఁ
డనియు మనవారు చెప్పిరని గ్రహింపక కొందఱపార్థములం
గల్పించి యాకాలపువారికి యంత్రసహాయము లేదనియుఁ

గావున వారికి సత్యము తెలియ నవకాశము లేకపోయెననియుఁ దూలనాడుచుందురు. అట్టివారికిఁ బ్రపంచజ్ఞానముతక్కువయని మనము చింతింపవలయును మఱియు వారికంతటి యోగవిద్యాజ్ఞానము లేదనియు వగవవలయును. సూర్యచంద్రకుజ బుధగురుశుక్రశనులాయాగోళాధిదైవతములనియు వారు భగవదాజ్ఞాధారులనియు వారిని గొల్చినఁ గష్టములు తొలఁగి భగవత్కారుణకుఁ బాత్రులగుదురనియు మన మెఱుంగవలయును. లోకమున నెల్లవారును గష్టకాలమున గ్రహచారము చాలదనుకొనుట సాధారణముకదా. అట్టిగ్రహముల నారాధించినఁ దొలఁగఁదగు కష్టములు తొలఁగునని మనము నమ్మవలయును.

ఇట్లు భూలోకమునకు మహోపకారమును సర్వదా కోరుచుండు గ్రహములు నక్షత్రములు వియద్వీథియందు వెలయుచుండెను. కాని శీతాంశుప్రకాశము లేనికతన నారాత్రి చీఁకటిరాత్రియనియే లోకులు వాడుదురు. స్పష్టముగావస్తువులు కనఁబడక యించుకించుక గోచరించుచుండుటం జేసి యారాత్రి చోరప్రముఖులకనుకూలముగా బాటసారులకుపద్రవకరముగా నుండెను. సాయంకాలమునఁ జేయఁదగుసంధ్యావందనాదులగు నిత్యకృత్యములందీర్చి భానువారమగుట భుజింపక *భాగవతమును గొంతసేపు చదివి యొక సులకమంచముపై శయనించితిని. ఆరేయి తాంబూలచర్వణముచేయుట నాయలవాటు

* ప్రాతర్ద్యూతప్రసంగేన మధ్యాహ్నే స్త్రీప్రసంగతః, రాత్రౌ చోరప్రసంగేన కాలోగచ్ఛతి ధీమతామ్. తొలిజామున భారతమును బఠించుచుఁ బగటినడుమ రామాయణపారాయణముచేయుచు రాత్రి భాగవతమును జదువుచుఁ గాలముఁ బుచ్చవలయునని ప్రాచీనులగుమహాత్ములభావము.



గాదు. కావున నియమముననే శయనించితిని. శయనించునపుడు భగవద్గీతలసారమేమియని వితర్కించుట నాయలవాటులలో నొకటి. తఱుచుగా భగవద్గీతల నాయుద్ధకాలమున నుపదేశించియుండునా యను నాక్షేపముల వినియున్నవాఁడఁగావున సర్వకర్తయగు నాశ్రీకృష్ణపరబ్రహ్మమున కింతమాత్రపుఁబనిచేయ సాధ్యము కాదా యనియుఁ దలంచుచుందును. ఎంతటికార్యమైనను క్షణకాలమునఁ జేయఁగలశక్తి భగవంతునకుఁ గలదనియు, నాపరాత్పరునికార్యముల నిర్ణయించి తెలిసికొను యోగ్యత మానవులకే కాదు మహర్షులకు దేవతలకుం గూడ లేదనియే నావిశ్వాసము. ఎన్నియో యుపన్యాసములవింటిని. వారియాక్షేపములను బరిశీలించితిని. కాని వారి కించుకంతయుఁ దెలియఁదనియు వారికి భగవద్భక్తి లేదనియు నానమ్మకము. కాఁబట్టి యారాత్రి శ్రీకృష్ణమహిమమును నాయోపినంతమాత్రము తలంచితిని. ఏమికారణమో చెప్పఁజాలనుగాని యారేయి గాఢనిద్ర పట్టెను. భగవన్మహిమమును దలంచుచుండఁగనే నాకుఁ దెలియకయే నిద్రనన్నుఁబరవశునిగా నొనర్చెను. అనఁగా నేయూహా మదిఁ దోఁచునపుడు నిద్ర నన్నలముకొనియెనో చెప్పఁజాలనని యిందలిసారము.

నిద్రాదేవి యిట్లు నన్ను వశపఱచుకొనఁగా నామె స్వాధీనమున నుంటిని. ఆమెపరిజనుల వర్ణింపఁదగిన భాష నాయధీనమున లేదు. గాఢనిద్రపోవుచున్నవాఁడనని నాయాత్మకుఁదోఁచుచునేయుండెను. గాఢనిద్రయం దిట్టిజ్ఞానమున కవకాశముఁ గలదాయన్న ప్రశ్నమువచ్చినపుడు బదులుచెప్పుటయుం గూడఁ గష్టమేయనినాభావము. అయిన నారేయి నిద్రగాఢతరస్వరూప

యనిచెప్పనగు. అంత నొకముహూర్తమునకు నెవఁడో యొక పురుషుఁడు నాచెంతకువచ్చుచున్నయట్లు తోఁచెను. ఈసమయమున నెవ్వఁడు వచ్చుచున్నవాఁడో యని తొలుదొలుత దిగులుపడితిని. అంతలో దేహము కంపించెను. చిఱుచెమటలు దేహమునిండఁ బొడమెను. ఇంక దిక్కెవఁడు గలఁడాయని యూహయొకటి తోఁచెను. ఇంచుక దూరములో నాబంధువులు పరుండి యుండిరనుట స్మృతికిం దగిలెను. వారిని బిలువఁ బ్రయత్నించితిఁగాని మాట రాదయ్యెను. పిశాచమా యను భ్రాంతి కల్గెను. భగవత్సేవ చేయువానిచెంతకుం బిశాచము లరుదెంచునా యన్నధైర్యము కల్గెను. నాచేయు దైవసేవ పిశాచోచ్చాటన పటుత గలది కాదేమోయన్న సందియమునుకూడ నుదయించెను. ఇన్నియు నొక్కబుద్ధియందెట్లిమిడినవో స్థలము చాలినదో, యొకదానిపై నొకటి యెక్కికూరుచుండెనో వచింపఁజాలను.

ఇట్టిశంకాదులు కలుగుచు నడంగుచుండునంతలో గజ్జెలకలరవము వీనులంజొచ్చెను. ఇదేమి? వచ్చువాఁడు పురుషుఁడను కొంటినిగదా. ఇపుడువచ్చునది స్త్రీయని తోఁచెడు. మొలనూలు చిఱుగంటల చప్పుడా లేక మణిమంజీరనాదమా యను వితర్కము పొడసూపెను. ఇట్టులూహించుచుండఁగనే వేసిన తలుపు వేసినట్లుండఁగనే యొకబాలుఁడు శ్యామసుందరాకారుఁడు కనఁబడెను. మణిమయమకుటము దివ్యరత్నకుండలములు లోనగునాభరణములు మెఱయుచుండఁగా నురమున శ్రీవత్సకౌస్తుభములు తేజరిల్లుచుండఁగా నాబాలుఁడు కనఁబడి చెంతకరుదెంచెను. మురళి దక్షిణకరమున నలరారుచుండెను.



లీలారవిందము సవ్యకరమున మనోహరముగఁ గనంబడుచుండెను. ఆనయనారవిందములు కర్ణమూలములదనుక వ్యాపించియుండ నారూపమునుజూడ రెండు కన్నులు చాలవనుట యతిశయోక్తి యనువారునుందురాయని తోఁచెను. ఆబాలుని నడక నృత్యముసలుపుచు వచ్చువానివలె నుండెను. మందగమనము నాబాలకుని ప్రశాంతచిత్తమును దెల్పుచుండెను. ముఖసరసిజమునఁ దోఁచుసుస్మిత మతనియానందమయత్వమును వెల్లడించుచుండెను. నామంచమునకు నాబాలకుఁడు నృత్యము చేయుచువచ్చినతావునకు నడుమ బారెడు దూరము గలదు. మహానందమున నాబాలకుంగని రాధానాథునిగా నెంచి

శ్లో. "కనకరచితచేలం యక్షురాజత్కచేలం
కరతలధృతశైలం కాలజీమూతనీలం
త్రిజగదవనశీలం ఖండితారాతిజాలం
నతజనసురసాలం నౌమి గోపాలబాలమ్."

అని స్మరించితిని. ఇంతలో

సీ. "ఇందీవరశ్యాము౯ వందితసుత్రాముఁ
గరుణాలవాలు భాసురకపోలుఁ
గౌస్తుభాలంకారుఁ ౯ గామితమందారు
సురుచిరలావణ్యు౯ సురశరణ్యు
హర్యక్షనిభమధ్యు౯ నఖిలలోకారాధ్యు
ఘనచక్రహస్తు౯ జగత్ప్రశస్తు
ఖగకులాధిపయానుఁ౯ గౌశేయపరిధానుఁ
బన్నగశయను౯ నబ్జాతనయను

తే. మకరకుండలసద్భూషు మంజుభాషు
నిరుపమాకారు దుగ్ధసాగరవిహారు
భూరిగుణసాంద్రు యదుకులాంభోధిచంద్రు
విష్ణు రోచిష్ణు జిష్ణు సహిష్ణుఁ గృష్ణు"

అను భాగవతపద్యము స్మృతికిం దగులఁ బఠించితిని ఆపద్యము పఠించునపుడు నాకెన్నఁడు గలుగనియానందము గలిగి కన్నులనిండి జలము ధారగా వెలువడసాగెను. దాన నవ్వలిస్తుతిపాఠమును బఠింప వలనుపడదయ్యెను. కన్నీటిధారలు చెక్కిళ్లపైఁ బాఱుచుండఁగా నేమియుఁ బలుకఁజాలక యూరకయుంటిని. ఆబాలుఁడు మఱింతచెంత కరుదెంచెను. అంతలో నాకన్నులు మూఁతపడియెను. దేహము వివశమయ్యెను. అత్తఱుణమున నాబాలుఁ డేమి మాటలాడెనో నేనేమి బదులు చెప్పితినో నాకుం దెలియదు. మనస్సుగూడఁ దనపనిని దాఁచేసినట్లగపడదు. చేసియే యున్న నాకేల తెలియకుండును? ఎంతసేపు తద్రీతిగానుంటినో నాకుం దెలియదు. కాని నాకించుక దేహముపై స్మృతివ్యాపించునప్పటికిఁ గృష్ణానదీతీరమున నున్నట్లు తోఁచెను. నాకంటె ముందా బాలుఁడుపోవుచు నాతో నేమేమో మాటలాడుచున్నయట్లును, నేనూఁకొట్టుచున్నట్లును నడుమ నడుమ బదులేమో చెప్పుచున్నయట్లును మాత్రము నాకుఁ దెలిసెను. అంతనా బాలకుఁడు వత్సా! ఇది కృష్ణవేణీతీరము. పరమపావనమైనది. దీనిగాలిసోఁకినయంతన పాపజాలములు తొలఁగును. ఇఁక నిందలి యుదకస్పర్శము మహాఫలదమని వేఱుగఁ జెప్పనేటికి? ఇది రాత్రిసమయము కాన స్నానము చేయరాదు. భక్తిభావమున వీనిని స్పృశింపుము. నమస్క-



రింపుము. ఈజలబిందువులఁ దలపైఁ జల్లుకొనుము. జ్ఞానాజ్ఞానకృతపాపముల నిర్మూలింపుము. లోకపావనీ! యని ప్రార్థింపుమని యానతిచ్చెను. అతఁడిట్లు పలుకుచుండ జలములుగానవచ్చెను. జలచరములు గూడఁ గదలకయుండెను. వారుచెప్పినట్లే చేసితిని. అంతలో వేఱొకనది కనబడెను. ఏమోపిలువఁబోయి గోపాలకృష్ణా! యంటిని. ఆఁ అని యాబాలగోపాలుఁడు పలికెను. కాని తిరిగి చూడకపయనము చేయుచుండెను. నేనునుగూడఁబోవుచు నిదియొక నదియకదా యని యడిగితిని. వత్సా! ఇది గౌతమీనది గోదావరియని దీని నిప్పు డందురు. మున్ను చెప్పినట్లే యిందును జేయుము. అని యాజ్ఞాపింప నేనట్లే చేసితిని. ఇఁకఁగన్నులు మూసికొనుమనియె. కన్నులు మూసి తెఱచునంతలో నొకసముద్రతీరమున నున్నట్లు నాకుం దోఁచెను.

సర్వకాలము పరిపూర్ణమై యద్వంద్వమై మహానందమున నోలలాడుచున్న భావమును దెలుపుచు నిర్వికారమైబహువిధ ప్రాణిసంతతి నిబిడగర్భమై యపరిమేయ గాంభీర్యమై యనంత మహిమమై యగ్నిగర్భమై శుద్ధమై యాసాగరము పరబ్రహ్మమువలె నొప్పారుచుండెను. అకాలమగుటం గాఁబోలు యాదస్సులించుకయుఁ జలింపక యుండెను. అత్తఱి నాజలరాశి యభంగకరమ్ముల వానిని జోకొట్టునట్టులుండెను. దానిమహిమము వర్ణింప నెవ్వరికే నశక్యమని తలంచితిని. భగవత్స్వరూపమే కాకయున్న నిది పరిపూర్ణత సర్వదా కాంచఁజాలునా యని నిశ్చయించితి. ఇంతలో నాకుముందునిలిచియున్న శ్యామసుందరుఁడు వత్సా! యని నన్నుం బిలిచెను. ఊఁ అనిపలికితిని. ఇది

లవణవారాశి. పరమపావనమైనది. భక్తిమై నమస్కరింపుమా
అనియాజ్ఞాపించెను. తదాజ్ఞ శిరసావహించి భగవత్స్వరూపము
గనే దానిని భావించియున్నవాఁడ గావునఁ జేతులెత్తి నమస్క
రించితి. పరమేశ్వరస్వరూపమా, సాగరవర్యమా, నాపాపముల
లోఁగొని నన్నుఁ బాలింపుమా యనివేఁడితి. స్నానముచేసిన
బాగనుబుద్ధి నాకపుడు తోఁచెను. రాత్రి కాలమునఁగాని పర్వ
దినేతరదినములలో యందుఁగాని సాగరస్నానము చేయరాదు.
గ్రహణకాలమున రాత్రిదోషములేదని యాకిశోరమూర్తి
తెలిపెను. నామదిఁగలయూహ యెట్లుతెంగెనోయని యాలో
చించి బాలకృష్ణమూర్తి గావున నాతఁడెఱుంగనివియుఁ గల
వాయని సమాధానము చేసికొని నిలిచితిని. వత్సా! ఈసాగర
భావముననే పురుషోత్తమక్షేత్రముగలదు. ఇందే యాపురు
షోత్తముని మూర్తికనువగు వృక్షముండెను. దానిశాఖచేతనే
పురుషోత్తము నాకృతి యలవరింపఁబడియెను. కావున నీస్థలము
సకలపాపములఁ బోఁగొట్టునది. అని పలికెను. నేను మహాత్మా!
పురుషోత్తముఁడనఁగా నేయవతారమని యడిగితి. పక్కున నవ్వి
యేయవతారమెత్తినను పురుషోత్తముఁడనఁబడునుగదా యని
పలుకుచు నవ్వుచు నాదేవాలయ మున్న దిక్కు మొగంబై నిలువం
బంచి జగన్నాథునకు నమస్కరింపుమనియె. అంతకు మున్నే రెం
డుమూఁడు తడవ లాదేవాదిదేవుని దర్శించినవాఁడను గావున
దన్మహిమమును వినియున్నవాఁడఁగావునను బుద్ధరూపా!మహా
త్మా!కృపానిధీ! నన్నుఁగావుమా యని నమస్కరించితి. అంతలో
నామది నొక్కసందియ మంకురించెను. బుద్ధావతారమిదిగాదని
కొందఱు వచింతురు. తద్విషయమడిగి తెలిసికొనుట యుక్తము.



ఈయూహ నామదిఁదోఁచునంతలోఁబక్కుననవ్వి బాలకా!సంశ
యము నడంచుకొని విచారించుచుంట బుద్ధిమంతులలక్షణము
కాదు. పెద్దలనడిగి తెలిసికొని దానినివొలఁగించుకొనవలయును.
నీవూహించిన సిద్ధార్థుఁడు బుద్ధావతారమని పరిగణింపఁబడునవ
తారపురుషుఁడు కాఁడు. అట్టిబుద్ధనామధారులుపలువురుకలరు.*
బౌద్ధమతమనునది పురాణములయందుఁ జేర్కొనఁబడుచు దూ
షింపఁబడుచుండుట తెలియవా. నీవూహించిన సిద్ధార్థుఁడు మత
ముస్థాపింపఁబూని యందులకుం దగు తపశ్శక్తిలేక యుపవా
సాది నియమములం బూనునంతటి మనోదార్ఢ్యము చాలమి
నెట్టు లింక మతమును స్థాపింతునాయని యూహించి పాండి
త్యము లేనికతన వేదముల కర్థముచేసికొనఁజాలక యెట్టకేలకు
భూతదయ ప్రధానమని బోధింపసాగెను. కాని యక్కాల
మున నతఁడొనరించిన కార్యము మహత్తరమనుటకు శంక
నొందఁబనిలేదు. చాలమంది యాతనికి శిష్యులైరి. వేదములను
దూషించుట యతనిపాండిత్యలోప మనక తప్పదు. అతీంద్రియ
విషయముల నాతఁ డెఱుంగఁజాలకపోయెను. అయినను బుణ్య
పురుషుఁ డనవలయును. ఆకాలమునఁ గేవల దురాచారముగ
నున్న భూతహింసను మాన్పఁ బ్రయత్నించెను. శక్తివంచన
చేయక తన యాయుస్సును దారవోసెను. అంతియకాని యవ
తారములలోఁ బరిగణింపఁ బ్రయత్నించుట యసంగత కార్య

*బుద్ధులు:—ఇహ ఖలు బౌద్ధశాస్త్రేషు సంప్రోక్తాః పంచవింశతిర్బు
ద్ధా దృశ్యంతే. తేషాం శుద్ధోదనౌరసాత్ మాయాదేవీగర్భజాతః శాక్యసింహ
పర్వార్థసిద్ధార్కబంధుగౌతమేతి నామచతుష్టయేన ప్రసిద్ధః. అంతిమతమః
లోకవిశ్రుతో బుద్ధః. అని శబ్దకల్పద్రుమము.

ములలోఁ బ్రధానము. తపోనియతి నెఱుంగనివా రాతనినే బౌద్ధావతారమందురు. వారికేమియుఁ దెలియదు. ఇంకను గలియుగమునఁ గొంతకాలముజరగఁగా వేదములబద్ధము లనువారును, వారిని మహాత్ములనుకొనువారును బెక్కురుందురని తలంపుము. వేదములపూజ్యములనితోఁచినఁగాని ధర్మమునశింపదు. ధర్మము నశించినఁగాని పాపము తలయెత్తదు. అపుడు పాపమతులు లోకవంచనకుం బూని తిరుగుదురు. వర్ణధర్మములు పనికిరావందురు. కల్పితములందురు. ఉండరాదందురు. వారిమాటల నమ్మువారు పెక్కండ్రుందురు. వారే లోకము నుద్ధరింప నవతరించిరనియు భగవదంశసంభూతులగు మహాత్ములు వారి కీకార్యము నొనర్ప నాజ్ఞాపింతురనియు నమ్ముదురు. కావున నీవాశంక నిర్మూలించుకొనుము. అనిపలికి నిమీలితనేత్రుఁడవు కమ్మాయని హెచ్చరించెను.

కన్నులుమూసిన క్షణకాలమునకు గయాక్షేత్రమున నున్నట్లయ్యెను. వత్సా! ఇదియే గయాక్షేత్రము. పితృముక్తిహేతువనంబడు పుణ్యభూమి యిదియే. ఇందు శ్రీమహావిష్ణుపాదచిహ్నిత పాషాణముగలదు. ఆదేవాలయమున నదిగలదు. నమస్కరింపుమనఁ గరయుగము జోడించి నమస్కరించితి. అంతలో గంగాతరంగశీకరసంభృతవాయువులు మేన సోఁకినట్లయ్యెను. శీతబాధమించెను. దానశరీరము కంపించెను. వత్సా! ఇదియే గంగాతరంగిణీ. పరమపావని. త్రిలోకపూతచరిత్ర. వందనమాచరింపుము. ఇదియే మణికర్ణికయనుచోటు. ఇందేకదా నీవొక్కసారి మునిఁగిపోవుచుండ నెవ్వరోపట్టి యీడ్చి బయటవైచిరి. నీవచ్చెరుపడితివి. సంశయ మింకను దొలఁగకున్నది.



ఆమెయే యన్నపూర్ణా భవాని. పరదేవత. మహామాయ. నీకా జననియందు భక్తి కలదుగాని యామెయే నిన్నుద్ధరించెనని యెఱుంగఁజాలవైతివి. వయస్సున నపుడు కడుంజిన్నవాఁడవు. ఆయన్నపూర్ణయనుపేర నొకవిగ్రహ ముండుతా వదియే. విశ్వేశ్వరనామకలింగవరము గలయాలయ మదియే. వినతుఁడవు కమ్మనఁగా శిరస్సువంచి నమస్కరించి తలయెత్తునంతలో నయోధ్యగనంబడియె. సరయూనదీతరంగములు తటము నాస్ఫాలించుధ్వనులు శ్రుతివివరంబులంబడియె. వత్సా! ఇదియే శ్రీరామజననపవిత్రీకృతభూతలం బగునయోధ్యాపురవరంబు. పరమపావనసరయూనదీసమన్వితము. భక్తితో మ్రొక్కుమనఁగాద నామాటలు నాకెంతయో సంతోషము నొసంగుచుండఁగా నార్తరక్షామణీ, ఆపన్నివారణా! శ్రీరామచంద్రా! కాపాడుమా యని నమస్కరించితిని. అంతలో నొకశంక నామదిఁ దోఁచెను. మనసునజీర్ణింపఁజేసికొనుట మంచిదికాదని తలంచి మార్గదర్శకా! శ్యామసుందరా! త్రేతాయుగమున శ్రీరామమూర్తి యవతరించిననాఁటియయోధ్య యింకను నశింపకయుండఁదరమా. ఆపేరఁగట్టిననగరము కదా యనియంటిని. కుమారా! యని నన్నుంబిలిచి యాబాలరూపపరబ్రహ్మము నీమది నిట్టి సందియము లుదయింపనీయకుము. ఆనగరమే యిది. కాలము మాఱుచుండిన భూభాగములు మార్పునొందవు! పెక్కుమార్పుల నొందినదిగాని యీస్థలము మార్పునొందలేదు. గృహములుమాఱినవి. రాజగృహభూమి మాఱలేదు. కావున నదియే యీనగరమని భావింపుము. సరయూనదియం దింకను గొన్ని యాకాలపుఁజిహ్నములు గలవు. ఆస్తికులు కానివారియు

క్షులఁ జెవియొగ్గివినకుము. అవి స్థిరములుకావు. క్షణక్షణవిలక్ష
ణములు. నిరర్థకములు. వృథా కాలము గడపువా రట్లు పల్కు
చుందురు. వానితో నీకేల ! ఇట్టిపవిత్రనగరమును జూడఁగనే
భగవన్నివాసమని భావించి నమస్కరింపుమని హెచ్చరించెను.

### హరిద్వారము.

అత్తఱి నొకతమస్సు నన్నలముకొనినట్లాయెను. దాన
నాయెడలు పరవశమయ్యెను. ఎందున్నవాఁడ? అన్నయూహ
కలిగెను. అంతలో నొకనదీతటమున నున్నజాడ మదిఁదట్టెను.
తుహినబిందువులఁ గురియుంచువాయువులు మేనసోఁకెను. జల
పూరమునుండి వీతెంచువాయువు కదా యిది యని తోఁచెను.
ఎట్టకేలకుఁ గన్నులు విప్పఁజాలితిని. శ్యామసుందరమూర్తి
నాపురోభాగమున నుండెను. నేనూహించినట్లే యదొకనదీతీ
రము. తుహినముమించు నందలిజలము తనమహిమమును
లోకులకు నభంగతరంగవిశాలకరములం దెల్పుచున్నదనఁజాలి
యుండెను. తటమునుదాఁకి తరంగములు శకలములై జలబిందు
వులచే నందున్నవారికిఁ దమభంగమును దెల్పుకొనుచు వెనుక
కుంబోవుచు మరల వీరావేశమున మఱింత పెరిగివచ్చుచున్న
చందమున నొకదానిమించి యింకొక్కటిగ వచ్చుచుండెను.
వాయువులు గంధవహనామమును సార్థకము చేసికొనఁ నెంచి
కాఁబోలు జలములపైఁదేలియాడుకలువపూవుల నటునిటు
తూలించుచు నందున్నసౌరభమును గొనివచ్చుచుండెను. అంద
లిజలజంతువులు విశ్రాంతినొందియుండెను.

అంత బాలకా! యని పిలిచి యాబాలమూర్తిధరుఁడు
చూడుము. ఇదియ హరిద్వారక్షేత్రము. ఇది గంగాతరంగిణి.



భరతఖండమున నత్యుత్తమస్థలములలో నిది విఖ్యాతిం గాంచి
నది. నమస్కరింపుమనియె. నే నట్లే యొనరించి మహాపురుషా!
ఒక్కసందియ ముదయించెడిని. హరిద్వారమనఁగా నర్థమేమి?
అనేకులుతోఁచినట్లెల్ల నర్థము చెప్పుదురు. దేవాలయమునకు
ద్వారములు మూయఁబడినవనియు, అవి తెఱచికొని లోనికిం
బోయినచో వైకుంఠమునకుం బోవుననియుఁ గొందఱు పలుకు
దురు. గుహగలదనియు, దానింజొచ్చినవారు మరలనేరరనియు
నాకారణముననే ద్వారము మూయఁబడియుండుననియు ము
న్నొక్కతఱి నొకఁ డీరహస్యమును బరీక్షింపఁగోరి యొకధీరుని
నడుమునకుఁద్రాడుగట్టి లోనికిఁబంపెననియుఁ గొంతసేపటి కార
శ్మిని లాగఁగా నాపురుషుఁడు వచ్చెఁగాని పరవశుఁడై వెఱ్ఱివాని
వలె నవ్వుచు నెంతకాలమునూచినను వానికి యథాపూర్వ
స్మృతి రాదయ్యెననియు దానిచే లోపలనున్నదేవత లందలి ర
హస్య మితరులకుం దెలియకుండుగాక యని లోనికిం జొచ్చిన
వానినున్మత్తునిగాఁ జేయుదురనియు నిట్లెన్నియో తెఱంగులఁ
బల్కుదురు. ఈసంశయము తొలఁగింపుమని వేఁడితి. దరహాస
మలర నాబాలుఁడు కుమారా! హరిద్వారమనఁగా వైకుంఠ
ద్వారమని యర్థము. ఇందు భగవంతు నియతి నారాధించు
వారు కైవల్యము నొందుదురు. ఇదియ యిందలిరహస్యార్థము.
ఇతరస్థలముల వేయివత్సరములు నియతి భగవంతు నారాధిం
చుటయు నిందొక్కదినము మాత్రము నియతి నారాధించు
టయు సమానఫలము నిచ్చును. చక్కఁగా నిందున్నగంగానదిని
ధ్యానింపుము. త్రిలోకపావని. గంగారూపుఁడగు భగవంతుని
బ్రార్థింపుము. గంగ స్త్రీయనియు భగవంతుఁడు పురుషుఁడనియు

నిట్టి లోకదృష్టిని దూరము చేయును. లింగభేదము సామాన్యులకు. భగవంతుఁడు సర్వశబ్దవాచ్యుఁడు. గంగయు భగవత్స్వరూపిణియే. ఆబుద్ధితో స్నానముచేసిననే పాపములు తొలఁగును. లేకయున్న దేహమలినము తొలఁగు. ఇది సత్యమని నమ్ముము. ఇఁక నిటఁ దడవుండరాదు. పోఁదగుతావు లనేకములు గలవు. అని హెచ్చరించెను.

ఆసమయమున రాత్రియందెంతకాలము గడచెనో నాకెఱుకపడక యుండెను. నక్షత్రములం గాంచి రాత్రిగతైష్యముల నిర్ణయింపఁజాలునంతటి జ్యోతిశ్శాస్త్రపాండిత్యము నాకుం గలదు. కాని యపుడంబరమునఁ బొలుచునక్షత్రములఁ జూచినను దెలిసికొనఁజాలకయుంటిని. ఇదియొక తమోవికారము కాఁబోలునని యపుడపు డెంచుచు నెంతకాలము త్రియామయందు గడచెనని యాబాలునడుగఁ దలఁచియు నంతలో దానిని మఱచిపోవుచుంటిని. అంతలో నాచోటు నాకగపడక వేఱొకస్థలము కనఁబడియెను. ఇంతలో నెట్లువచ్చితినని యచ్చెరువందితి. ఆస్థలమున నొకగ్రామము కనఁబడియెను. చెంతకుం బోయిచూడఁగా నది గ్రామముకాదు. వృక్షవాటి. ఆగాఢాంధకారమున నదేమికారణముననో సకలపదార్థములు నాకుఁ గనఁబడుచుండెను. ఆబాలునిమహత్త్వమునఁ గాఁబోలు. ఆవృక్షవాటిం జొచ్చితిమి. నీరంధ్రముగా వృక్షశాఖ లుండెను. ఆకాశమే కనఁబడదయ్యెను. పరిశీలించి చూడఁగా మినుకుమినుకుమని యొకటిరెండు తారకలప్రకాశము కనంబడుచుండెను. మఱినాలుఁగడుగులు పెట్టితినో లేదో యందొకగృహము కనంబడెను. అదిపరిశీలింపఁగాఁబర్ణశాల. అందెవ్వరో నియతిమీఱఁ



గూరుచుండియున్నట్లు పొడకట్టెను. ఆబాలుఁడు నాకాపర్ణశాలం గనఁబఱచి యందొకమహాత్ముఁడు కలఁడు. యోగమునుండి విరమించుచున్నవాఁడు. నమస్కరింపుము. ఆయన నిన్నడుగుమాటలకు బదులిమ్ము. అనిపంచెను. లోపలి కేగిన నేమనునోయని యనుమానించితిని. కాని యోగియని వింటినిగాన వారికిఁ గ్రోధమునకుఁ జాలదూరమనియుఁ దలంచితిని. మహాపురుషుఁడాజ్ఞాపించుచున్నవాఁ డనియు నూహించి నాలుగడుగులు ముందుంచితిని. అంతలో నాయోగి సమాధిచాలించి కన్నులు విప్పి నన్నుంగాంచి మరలఁ గన్నులుమూసి యొకక్షణకాలముండి నిమీలితనేత్రుఁడై రమ్ము, కూరుచుండుమని సంజ్ఞలఁదెల్పెను. నేనుభక్తియుక్తి నాతనికిం బ్రణమిల్లి కరములొగ్గి నిలుచుంటిని. కూరుచుండుమని దర్భాసనము జూపెను. వారియానతిమైఁ గూరుచుంటిని. బాలకా! నీయాగమనము నెఱింగితిని పరమేశ్వరుఁడు సాయపడి త్రోవచూపుచుండ నరుగరాని చోటు లుండవు. పుణ్యవిశేషమున సర్వజ్ఞుఁడు మార్గదర్శకుఁడయ్యెను. ఇది హిమాలయారంభభాగము. ఇందే నివసించుట కష్టము. ముందుముందు నీవరుగుమార్గములు దుర్గమములు. మానవులకు సామాన్యుల కగమ్యములు. కొన్నితావులుమానవులకు సర్వథా గమ్యములు కావు. ఈయర్ధరాత్రమున సాంద్రనీహారసంవృతభాగములు చూడఁజాలవు. మేము యోగులము గావున సిద్ధులుకొన్ని మాకుం దెలిసియుండు. ఈయంజనము నయనముల నలందుము. నిదాఘకాలసూర్యరశ్ములు వ్యాపించియున్నట్లు సకలపదార్థము లగపడును. భగవంతునను సరించువాఁడవు గావున దుర్గమమార్గములు సుగమములవు.

అనిపలికి యొకయంజనము నీయఁ గన్నులకుఁ బూసికొంటిని. ఆయంజనమాహాత్మ్యమేమనివర్ణింతు! పదియోజనములదూరము ననున్న యత్యల్పపదార్థము స్పష్టముగాఁ గానంబడుచుండెను. అత్తఱి నామునికి మరల నమస్కరించితి. కృతార్థుఁడవుకమ్మా యని యాశీర్వదించెను. సెలవొంది బయటికి రాఁగా నందే నిలుచున్న శ్యామసుందరమూర్తి యద్భుతమహిమముగల యోగివర్యునింగంటివికదా. ఏమిలాభము గలిగె? అని ప్రశ్నింప నంతయు విన్నవించితిని. పకపక నవ్వి యిఁకఁ బయనము సాగింతము రమ్ము. అని ముందునకు నడువసాగెను. నేను నామహాత్మునివెంట నడువ నారంభించితిని.

### హిమాలయపాదము.

ఆవృక్షషండముదాఁటి పదియడుగులమేర దారిసాగపోఁగా మహోన్నతమగుపర్వత మొక్కవిధముగా నాకుంగన్పట్టెను. దానినెక్కఁ బోవుచున్నామనునూహయుఁ దోఁచెను. మదిఁగలయుత్కంఠతో మహానుభావా! ఈగాఢాంధకారము లేకయున్న నీపర్వతరాజమును జక్కఁగాఁ జూడఁ జాలుదు. వేఁకువజామునఁ గుటినుండి యవ్వలఁ బయనముసాగించిన మేలని నాకుందోఁచుచున్నది. తమచిత్తమురీతిఁ జేయుఁడంటిని. వెనుకఁ దిరిగినన్నుంగాంచి నీవన్నది నిక్కము. నిస్పృహచెందనీయక మదినుత్కంఠ దీపింపఁజేయుము. త్వరపడకుము. నావెంట రమ్ము. అని పలికి ముందునకు నడువసాగఁగా నేనును నలుప్రక్కలం జూచుచుఁ గనఁబడియుఁ గనఁబడనియట్లున్న మహీధ్రములం గాంచుచుఁ బలుసందియములంజిక్కినమదితోఁ జనుచుంటిని. కొన్నినిమేషములు నడచితిమో లేదో అంతలో



నొకవిచిత్రము తోఁచెను. ముందరుగుచున్న శ్యామసుందరమూర్తి పకపక నవ్వెను. ఆనవ్వుతోన యాకసమంతయుఁ దెల్లనయ్యెను. చీమలుమొదలుకొని యేనుఁగులవఱకుఁ గలయల్పమహాభూతకోటి కానంబడియెను. పర్వతమెంత యెత్తుగా నున్నదో యందేయేవృక్షము లెంతయెత్తుగా నున్నవో వానియందెన్నిఖగము లున్నవో స్పష్టముగఁ దోఁచెను. నక్షత్రములును గనఁబడుచుండెను. నాకపుడు గలిగినసంశయములపిండు తొలఁగింప శక్యము కాదు. కాని ముందరుగుబాలుఁడు మనుష్యమాత్రుఁడే యైన నాగతి యేమగునో. అతఁడు పిలువకయే పలికి నాప్రక్కమోము త్రిప్పి బాలకా! సంశయింపకుము. ఇదేమి విచిత్రమాయని యూహింపకుము. నీకుఁ గనఁబడవలయుననియే యీతేజస్సు కల్పింపఁబడినది. దివాకరనిశాకరుల తేజస్సు కాదు. ఇది యనిర్వచనీయ మనఁదగు. పట్టపగటియుందువలె వస్తువ్రాతమగపడును. జ్యోతిస్సులును గనంబడు. ఆచర్చ నీకేల? నీశంకలం దీర్పఁగదా వచ్చినాఁడను. ఇఁక నాలకింపుము.

ఇదియొ హిమాలయపాదము. ఇది పరమర్షిసంవాసము. ఇందుఁ బెక్కండ్రుమహర్షులు గలరు. వారిజాడ లితరులు గనుఁగొనఁ జాలరు. ప్రచ్ఛన్నవేషముల వారుందురు. వారినింగాంచినపుడు వనవాసముఁ జేయుననాగరకు లని తోఁచును. యోగులగువారలే వారిజాడం గాంతురు. ఇతరులు వారిం జూచి యేవగింతురు. వారుండుగుహలు సామాన్యులకు గోచరింపవు. గుహయుండినజాడయే తెలియరాదు. హిమావృతములై గుహాముఖము లుండును. వారు వలయునపుడు ద్వారముగా నున్న గండోపలము దారి నొసంగును. ఇది వర్ణనమనుకొన

కుము. ముందుముందు నీకీవిషయము ప్రత్యక్షము గాఁగలదు. మంచుగప్పుకొనఁగా గండోపలము ద్వారమున నుండఁగా లోపలనున్న వా రంధకారమున నేమిచేయుదు రని సందియ మొందెదవేమో వత్సా! వినుము. కలరూపు తెలిపెదను. గుహాంతరాళములు రమ్యహర్మ్యములవలె నుండును. వారి తపశ్శక్తిచే నందు వెలుతురు తోఁచును. దివారాత్రభేదము వారికి స్పష్టమగుచుండు. సంధ్యాకాలములు తెలియఁబడుచుండు. కాలోచితసత్కృత్యముల వా రాచరించుచుందురు. ధర్మమభివృద్ధియగుంగాక యని వారు నిరంతరము కోరుచుందురు. వారితపశ్శక్తిని ధర్మరక్షణకై యుపయోగింతురు. అట్టివారికిఁ గాలభేదములు తెలియఁజేయుట భాస్కరునిపని. కాఁబట్టియే జగచ్చక్షువు, కర్మసాక్షి, లోకబాంధవుఁడు నను పేరులు సూర్యునకుం గల్గెను. పావనజలము లాగుహాంతరాళములం బాఱుచుండును. అందే వారు స్నానముచేయుదురు. ఆగుహాలయందే విశాలాంతరాళములు కలవు. అందు వనస్పతులు క్రిక్కిఱిసి యుండును. కందమూలఫలము లనవరతము వారికందే దొరకును. వారు వెలుపలికి రానక్కఱయే యుండదు. రోగబాధలందుండు వారికిం గలుగవు. జ్యోతిర్లతలు రాత్రులయందు దీపములవలె వెలుఁగుచుండును. అవియున్నస్థలముల వసియించువా రరోగులు, దృఢకాయులు నై యుందురని నమ్ముము. ప్రపంచచరిత్రము వారపుడపుడు దివ్యదృష్టిం బరికించుచుందురు. అధర్మముం గూర్చి విచారింతురు. ధర్మాత్ములు కొలఁదిగా నున్న వారని వారికిం దోఁచిన బరితపింతురు. ధర్మదేవతనే దారనవరతము పూజించుచుందురు. వేయేల? ధర్మరక్ష



ణమున బద్ధాదరులై పాటుపడుదురు. వారికి వాంఛలు వేఱొక కొన్నియైనను లేవు. క్షుత్పిపాసలు వారిని బాధింపవు. కందమూలముల భక్షించువారు కొందఱు గలరు. వాయుభక్షణము చేయుచునుండువారు కొందఱు గలరు. మనశ్శక్తి ననుసరించి వారినియమములు నాహారములు నుండును. వనస్పతులశక్తి యమోఘమైనది. ఒక్కపత్త్రము నమలిన నాఁకలిదప్పు లుండవు. అట్టిశక్తి కలదని మహర్షు లెఱుంగుదురు. అట్టివృక్షము లీమహాపర్వతరాజమున ననేకస్థలములఁ గలవు ఇఁక సందియముల మాని ముందు చూడఁదగుతావులం జూపించెద రమ్ము. అని తెలిపి ముందడుగు వైచెను.

## పర్వతపాంముదోర్ధ్వభాగము.

మాటలాడుచునే పోవుచు నొకయున్నతభాగముం జేరితిమి. పట్టపగటివలెనే యుండెను. ఆపర్వతముపైభాగమునుండి దృష్టివ్యాపింపఁజేసితి. క్రిందిజంతువులు సూక్ష్మరూపముల నున్నయట్లు కనంబడెను. ఎంతయెత్తుననున్నారమో కదా యని తోఁచెను. మేమున్నతావునకు నొక ప్రక్కనుండి యుత్తుంగతరంగములతో శరవేగమును మీఱి నది ప్రవహించుచుండెను. అది యత్యున్నతపర్వతభాగమునుండి వచ్చుచుండ దానివేగము వర్ణనాతీతముగ నుండెను. దానిలోఁతు నెఱుంగ నావంటివానికిఁ దరమగునా? మదపుటేనుఁగు ప్రమాదవశమున దిగిన దానిరూపము సహస్రశకలము లగుననుట స్వభావోక్తియే కాని యతిశయోక్తి కానేరదు. దానింజూడఁగనే నాకమితానందము భక్తియుఁ బొడసూపెను. మహాపురుషా! ఇదొకసెలయేఱు. దీనికేమేనిపేరు గలదా యంటిని. కుమారా! ఇదిసెల

యేఱను భ్రాంతి కలిగినదా. కాదు కాదు. పవిత్రీకృతవిశ్వంభర యనంబరఁగు గంగానది. ఇది యీపర్వతమున ననేకనామములం బరఁగుచుండును. ఇది మందాకిని యనంబరఁగు. మఱొక పేరు కూడఁగలదు. నీవు మందాకిని యనియే ధ్యానింపుము. మఱొక గంగాశాఖయే దీనం గలియు. ఆస్థలములను జూడఁగలవు. ఇందు స్నానమొనరింపుము. ఆలసింపకుము. భయంపడకుము. ఇందుఁ దుహినవాతములు నిన్ను బాధింపఁజాలవు. నదీవేగము నిన్ను విపన్నుంజేయంజాలదు. అని యానతీయ నందు స్నానమొనరించి యాచమించి వచ్చి యామహాత్మునిపాదములకు నమస్కరించి నిలిచితిని. నన్నుఁ జూచి నదీజలముల కవ్వలిభాగమును జూడుమనియె. మందాకినికవ్వల నత్యున్నతపర్వత మొకఁడుండెను. దానిక్రిందనదీజలములను నించుకదూరమున నొక చత్రాతిక్రింద నొకముని తపమొనరించుచుండెను. కౌపీనమును ధరించి జడలుముడిగి నీరుకావిరంగుననున్న యుపవీతమును దాల్చి యూర్ధ్వబాహుఁడై యాతఁడు తపమొనరించుచుండెను. ఎంతటివర్షమైనను, ఎంత హిమము కురియుచున్నను మహాత్ముఁడగు నాతనినియతికి భంగము రాకుండఁ గాపాడుట కాగండోపలము చాలియుండెను. నిర్మలమై దానిక్రిందిభాగము కన్నులపండువుగా నుండెను. హరిణశాబకములు నలుప్రక్కలఁ బరుండియుండెను. కొన్ని నెమరువేయుచుండెను. ఇష్టదేవతను మదిం జేర్చి యామహనీయమూర్తి నిశ్చలస్వాంతమున ధ్యానము చేయుచున్న జాడ కనంబడెను. తన్మూర్తినాకన్నులకుఁ బండువు చేయఁగా నమస్కరించితి. ఆవ్యక్తియందే మనస్సు లగ్నమయ్యెను. కొలఁదినిమేషము లట్లే నిలుచుంటిని.



అంతట వత్సా! యనుశబ్దము శ్రుతివివరములం బ్రవేశించెను. తిరిగిచూచితిని. శ్యామసుందరమూర్తియే. ఊఁ అంటిని. ఆముని యెవ్వఁడో తెలిసికొంటివా యన నంతటిశక్తి నాకుఁ గలదా యని విన్నవించితిని. కుమారా! వినుము. ఇది ముచుకుందాశ్రమ మనునది. ఇచ్చటఁ దపోనియతిం బూనినమానవులు ఫలసిద్ధిగాంచఁజాలరు. వీతరాగులకే యిటఁ దపము ఫలమునొసంగం జాలియుండును. కాని రాగలేశముండిన నది నిష్ఫలమగునని యెఱుంగుము. ఆముని కలియుగమున రెండువేలయేండ్లు కాఁగా నీయాశ్రమమునఁ జేరి తపోనియతింబూనెను. ఈమందాకినియందుఁ ద్రిషవణస్నాన మొనరించుచు భక్తిచే భగవంతు నారాధించుచున్నవాఁడు. ఆహారము కందమూలములు. అవి యాగుహకు నలుప్రక్కల నున్నవి. ఒక్కపూట మాత్ర మవ్వానింగొనుచుఁ గాలము ద్రోయుచున్నవాఁడు. కణ్వముని యీతఁడే అనుమాటలు నాచెవులసోఁకగనే స్వామీ కణ్వాశ్రమ మిదియేనా. అని ప్రశ్నించితి. పక్కున నవ్వి యమ్మహాపురుషుఁడు వత్సా! నీవనుకొనినకణ్వాశ్రమ మిదికాదు. వింధ్యపర్వతసమీపమున నున్నది. కలికాలము కనుక నందుండరాదని యీయాశ్రమమున కాముని యరుదెంచెను.

ప్రశ్నము:—కలికాలమున మహామునుల కేమిబాధ కల్గును. వారి కితరవ్యవహారములు లేవుకదా. తపశ్చర్య నుండువారికిం గొఱంత లేల కల్గును?

ఉత్తరము:—కాలమునకు భేదమనునదియే లేదు. కాని ధర్మము ననుసరించి యుగములనుసంజ్ఞను గాలమునకు మహాత్ములతీంద్రియజ్ఞానసంపన్నులు నిర్ణయించిరి. అందిది కలియుగము.

ఇందుండుజనులు శ్రద్ధాళువులు గారు. ఈర్ష్యాళువులు. సర్వజ్ఞత్వాభిమానభూషితులు. వేదములు కల్పితము లందురు. ఉపనిషత్తులు యుక్తిబాహ్యము లందురు. పురాణములు పనికిరావందురు. ఆందలిగాథలు యుక్తియుక్తములు కావందురు. కల్పితములే కానిజరగినవి కాదందురు వర్ణభేదములు పనికిరావందురు. ఉత్తమమధ్యమాధమాదిభేదములు వ్యర్థములందురు. ఆచారమువ్యర్థమందురు. స్వేచ్ఛగాఁ బ్రవర్తింపవయులనే కాని నియమములకుఁ గట్టుపడి యుండరాదందురు. బ్రాహ్మణులు కులాచారముల దూషింతురు. దురాచారముల నవలంబింతురు. నిత్యకర్మానుష్ఠానముల మాని వేదాంతవాక్యముల నేర్చుకొని వాని నడుగనివారినెల్ల బలవంతముగాఁ బిలిచి చెప్పుచుందురు. దానిచే ద్రవ్యము నార్జింతురు. సురాపానము నిషిద్ధమని సభలఁ బల్కుదురుగాని దాని నాస్వాదించుచుందురు. పెద్దలం గాంచినఁ బరిహసించుచుందురు. భగవత్కథల నెట్లు సమర్థింతురో చెప్పుమని సాధువును దూలనాడుదురు. శ్రౌతయాచారములని స్మృతిప్రతిపాదితములనెల్లఁ బరిహసించుచు వానిమార్పవలయునందురు. గురుద్రోహులుగ శిష్యులుందురు. శిష్యవంచకులై గురువు లుందురు. ధనమార్జించుటయే పరమపురుషార్థమని భావింతురు. దానికై వేదముల విక్రయింతురు. స్నానముచేయుట నిరర్థక మందురు. మానసము పరిశుద్ధముగనున్నంజాలును బాహ్యాచారము లేల యందురు. కాని మానసశుద్ధి యెట్టులగునో వారూహింపఁజాలరు. దేవతాభక్తి వ్యాపారముగఁ గనఁబఱతురు. సభాముఖముననే మంత్రములం దెలుపుదురుగాని వానియందు విశ్వాసము నునుపఁ



జాలరు. చంచలాత్ములయ్యు నితరుల నాక్షేపింతురు. స్త్రీలయొద్ద నుపదేశము నొందుదురు. వారుచెప్పినట్లే ప్రవర్తింతురు. వేదశాస్త్రము లసత్యము లన్న నౌనౌనందురు. దురన్నముల భుజింతురు. ఇట్లెల్లవారును మతాచారముల వీడెడుకాలమున మహర్షు లందుండ వలనుపడకయుండు. వారిసంగతి తపస్సున కంతరాయమగును. కావున మహర్షు లుండఁజాలక యీమహాశైలము నాశ్రయించిరి

ప్రశ్నము:—మహాత్మా! భగవద్గీతాశాస్త్రమున శ్రీకృష్ణపరబ్రహ్మామే,

"చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః,
తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తార మవ్యయమ్."

అని యుపదేశించెఁ గదా. గుణములనుబట్టియుఁ జేయుకర్మములననుసరించియుఁ జతుర్వర్ణముల నిర్ణయింపవలయుననికదా దానిసారము. ఆయుపదేశముననుసరించియే యేవర్ణమునవైన బ్రాహ్మణకర్మములనాచరించువారు బ్రాహ్మణులుగా నిట్లే యితరవర్ణములను గూడ నిర్ణయించిన దోషమేమి?

ఉత్తరము:—వత్సా! హద్దుమీఱుచున్నాఁడవు. అట్లు నిర్ణయింపసాధ్యమా. మాయావియగుమానవుఁడొకఁడు ప్రాతస్స్నానముచేసి విభూతి పూసికొనియైనను నామముఁ బెట్టుకొనియైనను మాంసాహారమును మానితి నననును. సంధ్యావందనము చేయుదు నననును. వానిమనస్సు వంచనాన్వితమా కాదా యనినిర్ణయింప సాధ్య మగునా. అట్టితఱి వానిమనస్సిట్టిదని నిర్ణయింప యోగిదృష్టి యుండవలదా. అధికలవార లుండినఁ

గదా నిర్ణయింపశక్యమగు. అందఱును మతముల నిర్ణయించువారే యైన నావర్ణము లక్ష్లయుండును. ఆవిప్రుఁ డనిపించుకొన్నయాతఁడే మరల మాంసముం దినును. అపుడు విప్రేతరుఁ డనవలసియుండును. క్షణమున కొకవర్ణము గలవాఁడగును. ఇవన్నియు నాలోచించియే శ్రీహరి గుణకర్మముల ననుసరించి చతుర్వర్ణముల నేర్పఱచితి ననియె. నావలెనే మీరు నాయాకాలానుసారము నిర్ణయింపుఁడని గీతాతాత్పర్యము కాదు. కావున జాతిని గుణకర్మముల ననుసరించి నిర్ణయింప నవకాశము సామాన్యులకుఁ గలుగదు.

ప్రశ్నము:— బ్రాహ్మణులలోఁ గొందఱు స్వేచ్ఛగా మాంసమును భుజించువారు కలరు. వారింగూడి భుజించువారు కలరు. వారెల్ల బ్రాహ్మణు-లనియే వ్యవహరింపఁబడుచుందురు. అట్టివిప్రత్వమునకు గతియేది?

ఉత్తరము:—వత్సా! నీయోగ్యతకుఁ దగనిప్రశ్నముల జేయుచున్నాఁడవు. జిజ్ఞాసువవు. కాననించుక తెల్పెద. అట్టిదురాచారు లున్నవంశము భ్రష్టవంశమగు. తత్సంతతి యట్టిది కాదేని మరలఁ బ్రాచీనగౌరవము గల్గియుండును.

శ్లో॥ "త్యజేద్దేశం కృతయుగే త్రేతాయాం గ్రామముత్సృజేత్,
ద్వాపరే కులమేకం తు కర్తారం తు కలౌ యుగే."

అని పరాశరస్మృతియందుఁ గలదని యెఱుంగవా. ఇట్టియనాచారములు కలియుగమునఁగలుగుననియే మహామునులు యోగదృష్టి నంతయుంగాంచి ధర్మముల సంకుచితములుగాఁ జేసి కలియుగమున కింత చాలుననిరి. దానినిగూడ మీఱినచో



వారే చెడుదురు. కాఁబట్టి తానట్టియమార్గమునఁ బ్రవర్తింపకున్నఁ జాలునని యూహించి మానవుఁడు సదాచారముల నాచరింపవలయు. అంతియ కాని యాజాతియే చెడె ననరాదు. గీతాశాస్త్రమునఁ గర్మమార్గము తెల్పుభాగమును బఠించి పెద్దలవలన వానియర్థము నెఱుంగుము.

అంత నేనేదో ప్రశ్నింపఁబూనితిని. అంతలో నాతలంపెఱింగియే కాఁబోలు ముందు సత్వరముగా నరుగవలయు. చూడందగుప్రదేశములు విశేషించి కలవు. ఈమహామునిం గాంచితివి. ఈమునితో సంభాషింప నిపుడదను కాదు. మౌనముద్రాధారి యై భగవద్ధ్యానతత్పరుఁ డై యున్నవాఁడు. అట్టినియతి కంతరాయములఁ గల్పింపరాదు. అని పలికి ముందు నడువసాగఁగా నేను నరుఁగఁ బూనితిని. ఆయాసముగాని మనఃఖేదముగాని లేక నాపదములు భూమిపైఁ గాని పాషాణభాగములపైఁ గాని యునిచినజాడ లేక యంబరమున నరిగినచందమున నుండెను. చనునప్పుడు పర్వతము నెక్కుచున్నజాడ మాత్రము తోఁచుచుండెను. కణ్వముని యాశ్రమము దాఁటి కొంతదూరమాపర్వతము నెక్కిపోవఁగా దానిపై నొకకొండ యున్నజాడ తోఁచెను. అది యాకాశమే యని భావించితి. కాని కొన్నిదృష్టాంతములంబట్టి చూడఁగాఁ దెల్లనికొండయే యని తోఁచెను. అది యీపర్వతమునకంటె నెన్నియోరెట్లెక్కుడుగాఁ గన్పట్టెను. ఇట్టిపర్వతము కూడఁ గలదా యనుశంక యుదయించెను. దానివైపునకు దృష్టిం బర్వఁజేయుటే కష్టముగానుండెను. తెల్లగా నొక్కవిధమున నుండెను. ఈపర్వతమునుండియే వరుసఁగా నాశైలమునకుం

బోవలయు. హిమాలయమింతవనుక రెండువరుసలుగా నున్న దని నిశ్చయించుకొంటి. చూచినది చాల యల్పమని చూచునది యత్యున్నతమని తట్టెను. కొంతదూరమట్లే పోయితిమి. ఇంచుక సమీపమునకుఁ బోవునప్పటికి

“అంబరచుంబిశిరస్సరజ్ఝరీపటలముహుర్ముహుర్లుఠదభంగతరంగ......” అనుపద్యభాగము స్మృతికిం దగిలెను. ఆపర్వతమునుండి క్రిందికొకనది ప్రవహించుచుండెను. మందాకినియని చెప్పిననది యిదియేనా యని యడిగితి. అది యదే. ఇది యిదే. అనిసమాధానము వచ్చెను. ఈకొండనుండియే యాపర్వతము నెక్కనారంభించితిమి. మంచుగడ్డలుగండోపలములవలె నుండెను. అత్యున్నతభాగమునుండి కొన్ని విరిగి పడుచుండెను. జలప్రవాహమున నవి పడునప్పుడు గలిగినధ్వనియు నానదినుండిపైకెగసిననీరు, దానఁగలిగినయురవడియు వర్ణింపశక్యమా. ఒక్కొక్కచోట మంచుకొండలు ద్రవించి క్రిందఁబడుచున్నపుడు పర్వతభాగము పడుచున్నదా యనితోఁచుచుండును. మహాత్మా! యిదేమని ప్రశ్నించితి. నాపలుకుల విన్నంతనే భయంపడకుము. నాతోడ రమ్మనిపలికి పదియడుగులు దాఁటి నిలువంబడి యాసుందరమూర్తి వత్సా! ఈశైలమే హిమాలయ మనంబడు. మనముదాఁటినది ప్రత్యంతపర్వతము. ఈపర్వతరాజమును గాంచుము. దీనిని మించినది మఱొక్కటి కలదు. దీనినెక్కిన గాని యది దృగ్గోచరము గాఁజాలదు. కావుననే దీనిని బర్వతరాజమందురు. నలుప్రక్కలు కలయంజూడుము. ఈశాన్యభాగమునకు దృష్టి నిగుడఁ జేయుము. ఆతరుషండమును గనుము. అందలివిశేషముల నెఱిఁగింతు. వినుము.



## ప్రవరాశ్రమము.

అది ప్రవరాశ్రమ మనఁబడును. ప్రవరుఁడను నియతభూసురుఁ డీపర్వతమునకుఁ బాదలేపన మనునౌషధప్రభావమున వచ్చి చాలస్థలములందిరిగి యీచోట నది సమగ్రముగాఁ గరఁగిపోవఁగాఁ బోవఁజాలక పరితపించెను. ఆయాశ్రమమున కించుక తూర్పుగా నొకసాను వున్నది. చక్కఁగాఁ బరిశీలింపుము. హిమఘనోపలములచే నిండియున్నది. అందు దేవకాంతలుందురు. ఆసమయమున వరూథిని యన నచ్చరమిన్న యుండెను. ప్రవరుఁ డామెను గానఁబోయి మార్గ మడిగి యామె తన్నుం గోర నంగీకరింపక యీతరుషండమున నిలిచి యగ్నిదేవుని బ్రార్థించి తత్కరుణచేఁ దననగరమున కరిగెను. అదిమొదలిందలిమును లాయాశ్రమమునకుఁ బ్రవరాశ్రమ మని పేరిడిరి. అందు యోగు లున్నవారు. శిష్యు లగు బ్రహ్మచారులకు యోగవిద్య నుపదేశించుచు దాని నభ్యసింపఁజేయుచు నుందురు. కావున యోగాశ్రమ మనియుఁజెప్పంబడును. ఇందున్నవారు స్వార్థపరులు గాక నియతమానసులై నిరీహులై లోకోపకారమునే కోరుచు ధర్మము నశింపకుండుఁగాత మని యాకాంక్షించుచు వేదములయందు విశ్వాసమునిచి నిరంతరము యోగము నభ్యసించుచుందురు. ఆపర్వతమునుండి వడిగాఁ బరుగిడునట్లున్నది గంగానదియే యని తలంపుము. ఈస్థలమున నీమహానదికి “అలకనంద” యని పేరు. మనము దాఁటివచ్చినయాశ్రమమునకు నుంతదక్షిణముననున్న దేవప్రయాగక్షేత్రమం దీయలకనంద భాగీరథి యనుదీనితోలిశాఖతోఁ గలియు. దీనిజన్మస్థలము ముందుఁ గాంతువుగాక. ఈయలకనంద తీవ్రవేగమునఁ బ్రవ

హించును. ఉత్తుంగకూటమునుండి వచ్చుచున్నది చూడుము. తెల్లనినురుఁగులతోడను, దుహినోపలములతోడను బ్రవహించుచునుగాన నెవ్వరును దీని దాఁటంజాలరు. ఏనుంగులును దిగినచో మరల స్వరూపములఁ గనఁబడుట యరుదు. పర్వతశిఖరము తుహినావృతముగాన నాకాశమువలెఁ గనఁబడును. దీని యెత్తుఁ గనిపెట్టుటకుఁ గొంతసేపు పట్టును. మేఘము లంబరమున నీయద్రివరమునకుఁ బైభాగముగాఁ గనంబడునాకాశమున సర్వదా యావరించియే యుండును. కావున హిమావృతమగునీపర్వతకూటము, మేఘావృతమగునంబరము నొక్కవిధముగనే యుండును. కావున నిది యెంతదనుక వ్యాపించియున్నదని కనుఁగొనుటకుఁ బట్టుదలయెక్కువగ నుండవలయును. తఱచుగా నీపర్వతభాగము లన్నియు మేఘసంక్రాంతములని యెఱుంగుము. దానికిఁ దోడుగ మంచు దట్టముగనుండును. కావున నాకాశము పర్వతమునిచ్చోట సమానముగాఁ గానఁబడును. తుహినాచలనామము దీననే సార్థకము. ఈయాశ్రమము గాంచితివి. దానికి దక్షిణభాగమున నొకగండోపలము గలదు. పరీక్షించి చూడుము. దానిచెంత నత్యున్నతవృక్షము గలదు. దాని దక్షిణశాఖలు మంచుచేఁ గప్పఁబడుటఁ దెల్లగానుండి కనఁబడకయున్నవి. తక్కినభాగముల మంచు కరఁగిపోయినది. ఆచెట్టునకు నించుకయుత్తరభాగముగా సమీపమందు నాచట్రాయి కనంబడును. దానియధోభాగమునందే కుల్య(చిన్ననది) ప్రవహించుచున్నది. ఆగండోపలము క్రింద వేయిమంది మనుష్యులుండఁదగినంతస్థలము కలదు. ఛత్త్రాకారముగా నాశిల వెలసియున్నది. అందుండి యొకముని నిత్యక



ర్మానుష్ఠానములం దీర్చి రానున్నవాఁడు. ఆనది కరుదెంచుతఱి నీవు పోయి నమస్కరింపుము. వారియుపదేశముల నాలకించి రమ్ము.

అని పలుక నేనాచోటి కతిప్రయాసమునఁ బోయి నిలుచుంటిని. పదిపండ్రెండువిఘటికల కందుండి తాళవృక్షమాత్రదేహముగల యొకపురుషుఁడు వెడలివచ్చెను. ఒడలంతయు జడలచేఁ గప్పఁబడియుండెను. వెండ్రుకలు పొడవులుగా నందందుఁ గనఁబడుచుండెను. కావున దేహచ్ఛాయ యిట్టిదని తెలియరాక యుండెను. మఱియు భూతిలేపమున నించుకంతయు నది తెలియఁ దగకయుండెను. ఏమో చదువుచున్నట్లు నాదము వినఁబడియెను. తద్దర్శనమున నాతనువు భయముచేఁ గంపించెను. మోము వెలవెలపోయెను. చెమ్మటలు గ్రమ్మెను. వీరిదర్శన మింకంజాలు. రక్షకుఁడు దొరకిన బ్రదుకుదునేమో యని తోఁచెను. ఎట్టియూహయు నిలువక మాఱుచుండెను. మొత్తముమీఁద నామనస్సు భయసాగరమున మునిఁగి దరిదొరకమి దొర్లుచుండె ననవచ్చును. వారుమఱియుఁ జెంతకు వచ్చుకొలఁదిని నాయవస్థ వర్ణింప నలవిగాక జాలిఁజూపఁ దగియుండెను. ఆముని కొలఁదియడుగు లాగండోపలాచ్ఛాదితభూభాగమును మీఱివచ్చి కమండలువుశిలాఫలకముపైనునిచి తలయెత్తెను. వారిదృష్టి నాపయిఁ బ్రసరించెను. అత్తరుణమున నామనస్స్థితియెట్లుండెనదియు నేఁజెప్పఁజాలననుట యటుండనీ. కాళిదాసకవితల్లజుఁడు వర్ణింపఁజాలఁడని భగవంతునిచెంత నిలుచుండి చెప్పఁజాలుదు. మాట వెడలదు. పెదవు లదరుచుండెను. సకలావయవములు కంపమున

నిలువఁజాలక యుండెను. ఒక్కభాగము వేఱొక్కభాగము తోటి సంసర్గమును మాని తొలఁగిపోవుదమా యని తలంచుచుండెను. కాని భగవన్నిర్మితస్నేహబంధము వాని వదలకుండఁ గాపాడెఁ గాని లేకయున్న నేభాగమున కాభాగమే విడివడక యుండఁజాలవు. అంతపని కాకయుండ సర్వేశ్వరుఁ డగునా శ్యామసుందరమూర్తి కాపాడెను.

అట్టియిక్కట్టుననున్న నన్నుఁ జూచి యామహాపురుషుఁడు దివ్యజ్ఞానసంపన్నుఁ డగుట నార్తుఁడనని యెఱింగి నిరపకారులమగు మావంటి వనవాసులం గాంచి భయంపడనేల? ఎట్టిజంతువులకుంగాని కీడు రోయము. భయము మానుము. నీరాకకుంగతంబేమి యని ప్రశ్నించి నాబదులు రాకముందే జలంబులందిగి యాచమించెను. ఆమునిపలుకు లమృతధారలవలె నాహృదయమున శ్రవణరంధ్రములమూలమున సోఁకగనే భీతి యెటకో పాఱిపోయెను. ధైర్యము పాదుకొనియెను. క్రమముగా నామహాత్మునియందు భక్తియంకురించి వెలసెను. చేతులు జోడించి యాచమనకృత్యముపూర్తిచేయఁగనే మహాత్మా! అజ్ఞానుఁడను, భీతుఁడను, పూర్వజన్మసుకృతమున మీపాదముల దర్శింపఁగల్గితిని. కడుంగడు ధన్యుఁడ నైతిని. నాయందు శిష్యవాత్సల్యమునిచి రక్షింపవలయునని వేడితిని. ప్రసన్నహృదయుఁడు కావున నీవడుగఁదలఁచిన దేమని ప్రశ్నించెను. మునీంద్రా! తెలుఁగుభాషయందుఁ దమకుఁ బరిచయ మెట్లు కలిగినదో యని ప్రశ్నింప భయంపడుచున్నాఁడను అన్నంతనే నవ్వి యీశ్వరానుగ్రహమున భాషలు వచ్చును అని యూరకుండెను. ఏమియడుగుదునా యని యాలోచించుకొని మహా



నుభావా! తమరెవ్వరో తెలిసికొని ధన్యుఁడనుగాఁగోరుచున్నాఁడను. కరుణింపుమా యంటిని. పేరుతో నీకేమిలాభము. అని పలుకకుండెను. అంతలో లోకోపకారముగానేమో ప్రశ్నింపనెంచితి. నాప్రశ్నమునకు ముందే విప్రకుమారా! కలియుగము భారతభూమి రాజ్యము చేయుచున్నదా యని ప్రశ్నింపఁ జిత్తము స్వామీ యంటిని. వర్ణాశ్రమధర్మము లేపాటిగనున్నవని మరల నడిగిరి. కాలానుసారముగా నామమాత్రశిష్టములై యున్నవంటిని. ఆశ్రమధర్మములో యనఁగా నవి యాశ్రమములందే యడఁగినవి. ఆచారమున నవ్వి నాలుగుసమానపంక్తిఁ జేరియున్నవంటిని. మహాభారతమునుగూర్చి జను లేమనుకొందురు? అని ప్రశ్నింపఁగా భగవద్గీతలు తప్పఁ దక్కినభాగమంతయుఁ గాలానుసారము తోఁచినట్లెల్లఁ గల్పించి యందుఁ జేర్పఁబడినదని సిద్ధాంతముచేయుచున్నవారని బదులిచ్చితిని. గీతలు ప్రక్షిప్తము లనువారు లేరా యనియడుగ నవియుపన్యాసమున కుపకరించుచున్నందున నామాట యనలేదని విన్నవించితి. చింతించుచు క్షణము నిలువంబడి మహాభారతమునఁ బ్రమాణబుద్ధి నశించినదా? దుర్భరము, దుర్భరమని మఱేమియుఁ బలుకక కమండలువునిండ జలములంగొని మరలి పోవసాగెను. శ్యామసుందరునాజ్ఞయైనది కాఁబోలు నేను నామునీంద్రుని వెంబడించితిని. ఆచిన్ననదినెట్లుదాఁటితినో లోపలి కెట్లుపోఁజాలితినో నాకే తెలియదు. స్మృతి నాకుంగలుగునప్పటికి విశాలమగు భూభాగమున నుంటిని. అందు శీతవాతములు లేవు. సుఖస్పర్శము లగువాయువులు వీచుచుండెను. ఆముని కమండలువు క్రిందనునిచి నన్నుం

జూచి నీకేమి కావలయుననియె. తమదర్శనార్థ మరుదెంచితి నంటిని. మాయిరువురసంభాషణము నాలకించి యంగొకవృక్షావళిచాటున నున్నవా రేమో ప్రశ్నించినట్లు వినంబడియె. ఈ ముని యేమో బదులిడిరి. నా కాభాష యెఱుఁగ సాధ్యము కానిదిగా నుండెను. క్షణకాలమిరువురు మాటలాడిరి. నన్నుం జూచి వత్సా! ఇటువచ్చిమహాముని దర్శింపుమనఁగా మేరలేని యానందమున నాలుగడుగులు పెట్టి యందుఁ గృష్ణాజినముపైఁ గూరుచున్నవృద్ధమునిం గాంచి గోత్రము నుచ్చరించి నాపేరు నించుక మెల్లఁగ స్మరించి నమస్కరించితి. మొదటిపేరేల వదలితివని యమ్ముని యడిగె. నాకచ్చెరు వయ్యెను. ఇఁక నట్టివారికడ దాఁచిపెట్టరాదని యది వ్యవహారనామమున లేనందున నీనామము నేయుచ్చరించితినంటిని. ఇట్టిస్థలములయందు దీక్షానామము కదా చెప్పవలయును. గురువు చెప్పలేదా యనియె. వాడుకలేక యుచ్చరింప నైతిని. క్షమింపుఁడని దీక్షానామము నుచ్చరించి మరల సాష్టాంగనమస్కారము లొనరించితిని. ఆశీర్వదించి కూరుచుండనియోగింపం గూరుచుండి 'వారినే చూచుచుంటిని. కొన్నివిఘటికలూరకుండి యేమివాంఛించి యీచోటి కరుదెంచితివని ప్రశ్నించెను. మహాత్ముల సేవించుకొఱకే యంటిని. మఱియును భవదీయనామమును నింతకు ముందు నాతోమాటలాడిన వారి పేరును దెలియఁగోరుచున్నాఁడ నంటిని. పక్కననవ్వి మానామధేయములతో నేమిపని యనెను. పవిత్రనామములను స్మరించుటకన్న నావంటిపామరునకేమిపనిగలదని చేతులొగ్గి ప్రార్థించితిని. మరల నవ్వుచు మనపేరులను దెల్పవయ్యా యని యమ్మునితోఁ జెప్పెను. ఆమునియు



నచటికే వచ్చెను. వారియనుష్ఠానస్థలమున కించుకదూరమున నొకకృష్ణాజినము శిలాఫలకముపైఁ బఱువఁబడియుండెను. దానిపైఁగూరుచుండి విప్రకుమారా! మాపేరుల వినఁగోరితివి. చిరకాలము భారతభూమి వసియించితిమి. కలియుగమాసన్నము కాఁగా నీపర్వతవర్యమునఁ జేరితిమి. అందు నీయాశ్రమమునకు వచ్చి కొన్నివర్షములే యాయెను. అనునంతలో మహాత్మా! భారతభూమియందేభాగమున నివసించితిరి? అని ప్రశ్నించితిని. నాయాతురతం గాంచి యేమోయోజించుచుండఁగా ముదుసలి మాని దాఁప నేల చెప్పుము. పాత్రుఁడుగాఁ గనంబడియెడు ననిపల్కఁగా నించుక యూరకుండి వత్సా! ఆ మునివర్యుఁడు నాకు మాతులుఁడు. కృపాచార్యనామధేయుఁడు అనఁగా నేపట్టరానియానందమున మహాత్మా! అప్రతిమానపరాక్రమమున నలరారి కృతజ్ఞతకు లక్ష్యభూతులరై శాపానుగ్రహసామర్థ్యమున విఖ్యాతినొంది చిరకాలజీవులలోఁ వొలుతనే లెక్కింపఁదగినమహానుభావులరు మీరే కదా. అశ్వత్థామయనఁబడువారు మీరేకదా యనుచు లేచి వారిపాదకమలములచెంత సాష్టాంగవిధిని బ్రణమిల్లితి. వత్సా! లెమ్ము. ఆ స్తుతియిప్పుడుతగదు. ఆకాలము వేఱు. ఆచర్యలు వేఱు. కాలము మాఱినది. యుగము మాఱినది. ధర్మములు తాఱుమాఱైనవి. అనిపలికి కన్నీరు నించిరి. నేను ముదుసలిమునికి నమస్కరించి మహాత్మా!తమయమోఘశక్తి మహాభారతమువలన నెఱింగితిని. పూర్వపుణ్యవశమున నిట మిమ్ము దర్శింప నోచితిని. ధన్యుఁడ నైతిని. నాపాపములు తొలఁగెను. కృతకృత్యత చేకూఱెను. అనిపలుకుచుండ నప్రయత్నముగాఁ గన్నులనుండి యానంద

బాష్పములు ప్రవహింప సాగెను. వారిరువురు నామోమునే చూచుచుఁ గుమారా! ఏలయంతసంతోషపడెదవు? మమ్ముఁ జూచి లాభ మేమి పొందితివి? మాచరిత్రమును భారతమునఁ జదివితినంటివి కదా. కొన్నిమాటలఁ దెల్పుము. అనఁగానే నాకుఁ దెలిసినవిషయమంతయుఁ దెల్పితిని. అశ్వత్థామ యర్జునుని మార్కొనిమహాహవముసల్పినఘట్టము నేఁ జెప్పునప్పుడా యిరువురు మిగుల విచారముం జూపిరి. దుర్యోధనుఁ డూరువులు తెగి భూమిఁబొరలాడునపుడుసాగినకథను దెల్పుతఱి వారును విచారమును జూపిరి. కొంతసేపిట్లు గడపితిని. కృపాచార్యులు నన్ను సాదరంబుగఁ గాంచి వత్సా! అనుష్ఠానమునకు వేళయైనది. భగవత్సాహాయ్యమున నీకీదుర్గమమార్గము సుగమముగ నుండును. వలసినతావులన్నియుఁ జూడుము. మాచరిత్రము భారతము చదువునపుడెల్లం దెలియుచునే యుండును. మేమిందే చిరకాలము నివసింపఁదలంచుకొనలేదు. ఉత్తరమునఁ జాలయోజనములలో సిద్ధాశ్రమము గలదు. అందుఁ జేరి నిష్ఠసలుపవలయునని యెంచితిమి. మహాభారతమును బఠింపుము. అదియే సకలధర్మములం దెల్పును. దానిని బలువురు దూషింతురు. కలికాలమున నొకరిమాట వేఱొక్క రంగీకరింపరు. ఎవ్వరేమన్నను లెక్కపెట్టక నీవనవరతము దానిం బఠింపుము. ఇహపరసుఖములు రెండును గలుగును. భగవద్గీతలు వానినిమించినయుత్తరగీతలు శ్రద్ధతోఁ బఠింపవలయును. ఇంకను విశేషించి యధర్మము వర్ధిల్లఁగలదు. వర్ణసాంకర్యము ప్రబలును. పురుషులు పట్టుపట్టి పురంధ్రీమణుల ననాచారనిరతలనుగా నొనరింతురు వివాహవిధులు తాఱుమాఱగును. మంత్రబలము తగ్గినట్లుండును.



మాయావులు బోధకు లగుదురు. యోగదృష్టి కలదందురు. యోగవిద్య పొట్టకూటి కుపయోగింపఁబడును. యోగాభ్యాసము శశవిషాణ మగును. యోగులుమాత్రము మిక్కిలి యుందురు. వారిమోసపుఁ బలుకులను నమ్మి కొందఱు వారికి శిష్యులగుదురు. ద్రవ్యమునార్జించుపొంటెఁ గొందఱు గురువులగుదురు. గురువులను వంచింపఁబూని కొందఱు వారికి శిష్యులగుదురు. దుష్ప్రవర్తకులెల్ల సత్ప్రవర్తకులపై నిందలుమోపి దోషములఁ గల్పించి తమగొప్పతనమును బొగడుకొనుచునుందురు. వారితులువమాటలను నమ్మి సాధువుల దూషించువారు నుందురు. వేదాంతవిద్య స్త్రీబాలకులయందును, దుర్వృత్తులయందును దాండవమాడుచుండును. స్త్రీలు పురుషులఁ బరిభవింతురు. స్వేచ్ఛాప్రవర్తనము ప్రఖ్యాతింగాంచును. దైవభక్తి మాటలయందే యిల్లుకట్టుకొని యుండును. పలువు రొక్కని గొప్పగాఁ జేసి వానిని ద్రిప్పుచు బ్రదుకుదురు. స్త్రీలకడ నుపదేశమునందువారే పెక్కండ్రుందురు. స్త్రీలమాటలే పథ్యములగు. కావున నిట్టివన్నియుఁ గలికాలమున నభివృద్ధి నొందఁగా సదాచారము లాక్షేపింపఁబడుట యొకవింత కాదు. నీవు మాత్రము భారతమును బఠించుచుఁ బరదేవి నారాధించుచుండుము. లగ్గగును. మరలనొక్కపు డీయాశ్రమమునకు రాఁగోరుదువేని భారతమును సాంతముగా ముమ్మాఱులు పఠించి మమ్ముఁ దలంచి మేము చెప్పినయీవిషయమును స్మరింతువేని నీకిచోటు కనంబడును. నీకొఱకు శ్యామసుందరమూర్తి కనిపెట్టి యున్న వాఁడు. వెళ్లుము. ఈమంత్రము నీకుపదేశింపఁబడినదియే. వినను ఋషిచ్ఛందస్సుల నిట్లుచ్చరింపుమని యామంత్రరహ

స్యమును దెల్పిరి. ఇంక నేనేమో యడుగవలయుననియుం డఁగా నిద్రవచ్చినచందమయ్యెను. కన్నులు తెఱచునప్పటికి శ్యామసుందరమూర్తి పార్శ్వముననుంటిని. ఆయాశ్రమద్వారముననున్న గండోపలము కానరాదయ్యెను. ఏలయనియడుగునంతలో వేఱొకచోటనుంటిమి. ఆప్రశ్నమున కవకాశమీయక యాబాలరూపధారియగుభగవంతుఁడు నన్నుంజూచి యిట్లు పలికెను.

విప్రకుమారా! ఈస్థలము పరమపవిత్రము. దీనిని మందాకిని పావనము జేయుచుం బ్రవహించుచుండును. అదియే మందాకిని. ఇంతకుముందు చూచితివికదా ఇచ్చటనుండియే ప్రవహించును. ఇందుఁ "గేదారేశ్వరుఁ డుండు." నీవు చూచిన చోటులయందెల్లనిది శీతబహుళమని యెఱుంగుము. నీకు శీతబాధలేకుండుటకుంగలకారణము వేఱు. ఎల్లవారి కిట్టులే యుండు ననుకొనకుము. ఈయీశ్వరునింగొనియాడుము. వచ్చిన శ్లోకములఁ బఠించుట భగవత్సేవకాదు. తత్పదారవిందములయందు మనస్సు నిలిపి వినీతుఁడవు కమ్ము. అదియే సేవ. దాన భగవానుఁ డానందించును. క్షణమూరకుండి ధ్యానించితివా? యని ప్రశ్నింప నౌనంటిని. ఇంక రమ్ము. అని కొలఁది క్రోశములు త్తరముగాఁ బోయి యించుక తూర్పుదెసకు మరలి యొకసానుప్రదేశమును గనఁబఱచి యిది మతంగమునియాశ్రమము. ఇందొకవిచిత్రము కనంబడు. ఆశ్రమముఖము గుహావలెనుండును. చూచినంతన దుష్ప్రవేశముగాఁ దోఁచును. కాని మునుల కది విశాలద్వారముగాఁ గనంబడును. ఆగుహాముఖమునఁ గూరుచుండి వినిన నోంకారము వినంబడు. దాని విను



నప్పుడు కలుగుసుఖ మనంతము. మరలిరా నెవ్వఁడే నిష్టపడఁడు. ఇఁకఁ బ్రవేశించినఁ జెప్పవలసినదేమి? అనఁగా స్వామీ! దుష్ప్రవేశము సుప్రవేశ మగుటెట్లంటిని, పకపక నవ్వి పూర్వపుణ్యము దేవతానుగ్రహము కలిగిన నదియెంతపని? నీకు నిష్టమున్నదని తోఁచెను. నాయానతిమై నచ్చటికిం బొమ్మని చిటికెవేయునంతలో నేనందుంటిని. తద్ద్వారము సానుతటమున నున్నది. ఆగుహాయు మధ్యభాగముననున్నది. అచ్చటికిఁ బోవశక్యము కాదు. స్నిగ్ధమగునొకగండోపలమే నిమ్నోన్నతములు లేక యంబరమును స్పృశించుచుండును. చీమయేని ప్రాఁకఁ జాలదు. ఆగుహా యుండుతావున నొకవృక్షరాజము గలదు. దానికడ నల్వురు కూరుచుండునంతవిశాలభాగము కలదు. ఆవృక్షరాజమూలమునుండి క్రిందిభాగము చూచిన మానవుఁడు పడక నిల్వఁజాలఁడు. అధోభాగమునఁ బాతాళమును దెల్పునట్టి గర్తము కలదు. అందున్నతభాగమునుండి యేనుఁగంతధారలసంఖ్యలుగాఁ బడుచుండును. ఆజలమంతయు నతివేగముగాఁ బ్రవహించి యాగర్తమునఁ బడి యందుండి బయలువెడలి యెచ్చటికో పరుగిడును. కానియాప్రవాహమునఁ దరంగములున్నయట్లు కనఁబడక హిమమయశిలలు పఱచినట్లుండును. కాని యవి స్థలాంతరమున కరుగుజాడ కనంబడుట నందు జలము ప్రవహించుచున్నదని యెన్ననగు. దానియురవడికి బృహచ్ఛిలలే పరుగిడుచుండును. ఆశిలలపైనున్న వానగములు మఱికొన్ని జంతువులు ప్రయాణముచేయుచున్నచందము స్పష్టమగును. వానికిఁ దెలియఁ గాఁబోలు. చట్రాలపైఁ గూరుచుండికదలకయుండును. వానింజూడఁగా నౌకలపైఁ గూరుచుండి సాగర

మునుఁ బ్రయాణము చేయుచున్నవని తలంపవచ్చును. అవి యెంతదూర మరుగునో. యేచోట నవి గట్టెక్కునో యెఱుంగఁ దరంబుగాదు. ఇఁక నావృక్షరాజమూలమునుండి యాకసము వైపు దృష్టిఁ బఱపితిమా నక్షత్రము లాసానూర్ధ్వభాగమును స్పృశించుచున్నట్లుండును. అంతయెత్తు, నంతలోఁతు గలిగి యున్న రెండుభాగములను జూడకయుండిననే మనుష్యమాత్రుఁడు బ్రదుకనోపును. అట్టివిషమభాగమున నుంటిని. శ్యామసుందరమూర్తియాజ్ఞమెయి ధైర్యముకలుగ ద్వారముకడకుం బోయికూరుచుంటిని. ఆచోటు మదికింపుగానుండక భీభత్సరసమున కుదాహరణనుగా నుండెను. అందొక శిలాఫలకము కనఁబడ నందుఁగూరుచుండి కర్ణవివరముల నందుప్పతిల్లునాదమును విన నియోగించితిని. కొన్ని నిమేషములకు నామనస్సు దిటవుఁగనె. నిక్కము వచించెద ఒక్కనాదము వినంబడసాగెను. ఓంకారమందు వినంబడు శబ్దము.

క. "వీనులవిందై యమృతపు
సోనలపొందై యమందసుమచలదళినీ
గానముక్రిందై యాస్వన
మానందోబ్రహ్మమైన నధిపతి పలికెఁ."

అనువసుచరిత్రపద్యము స్మృతికిం దగిలెను. ఈపద్యము దానిమహిమమును దెల్పఁజాలదేమో యని తోఁచెను. ఆస్వన మొక్కరినోటినుండి యుప్పతిల్లినది కాక పెక్కుముఖముల నుండి కలిగినజాడఁ దెల్పెను. వచింపఁజాలనుగాని యవ్యక్తమధురమై భవసాగరదుఃఖోర్ముల నడంపఁజాలినది యనిమాత్రము చెప్పఁగలను. మఱికొంతసేపటి కొకధ్వనివినఁబడియెను. గుండెలు



వికావిక లయ్యెను. భగవంతుఁడే మోసముచేసెనే యనుకొనుచుంటిని. ద్వారము కనంబడియెను. శిష్యుఁడొకఁడు వచ్చి రమ్ము రమ్మని పిలిచెను. లోఁ బ్రవేశించితి. ద్వారమున కభ్యంతరమున సమీపమందే కదళీవనము కనఁబడియెను. దానినడుమ నొక నిర్మలజలముగలకుల్య గనఁబడియెను. దానియధోభాగము శిలాఫలకమని స్పష్టముగాఁ దెలియుచుండెను. పట్టపగలుగా వెలుతురుండెను. దానిందాటగనే మహర్షులు తపమొనరించుస్థానములు వృక్షమూలములఁ గనఁబడసాగెను. ఆతావులఁ గృష్ణమృగచర్మములు పఱవఁబడియుండెను. అప్పుడందు మునులు లేరు. నేను నాచోటఁ గించుకచెంతకుంబోవఁగనే యొక్కరొక్కరుగా నందుఁ గూరుచుండ సాగిరి. ఎవ్వరిని దొలుత సందర్శింతునా యనుశంక బాధింపసాగెను. శిష్యు నడిగితిని. ఆవటువు గీర్వాణభాషతో మాటలాడ సాగెను. వచ్చిరానిమాటలతో బదులు చెప్పితిని. నాల్గవయాసనమునఁ గూరుచున్నముని కడకుం బిలుచుకొనిపోయి మతంగమునివర్యునకు నమస్కరింపు మనియెను. విధియుతముగ నే నమస్కారాదికర్మముల నడపితిని. కనుసంజ్ఞచేఁ గూరుచుండ నియోగించెను. శిలాఫలకమునఁ గూరుచుంటిని. నియతక్రియలు సాగఁగా నన్నుఁ గాంచి యేలవచ్చితివనియె. భాష దేవభాషయే. దర్శనార్థమంటిని. ఈచోటి కెట్లురాఁజాలితివని కన్నులు మూసికొని యించుక ధ్యానించి నీకిఁక నరుగరానితావు లుండవు. ఈయాశ్రమమున మాతో మాటలాడఁబంచెనుగదా శ్యామసుందరుఁడు. వినుము. ఇందీశ్వరుఁడు దక్షిణామూర్త్యవతారమున నిర్మముఁడై తపమొనరించెను. తదాదిగా నిది దక్షిణామూర్త్యాశ్రమమని విఖ్యాతి

పొందెను. పెక్కండ్రుమహర్షులు తపంబిందొనరించి కృతకృత్యులైరి. ఈశ్వరానుగ్రహమున మేమందఱమిందుఁజేరితిమి. ఇపుడు దీనిని "నా పేరఁ" బిలుచుచున్నవారు. ఇందుఁ గూరుచున్న మునులెల్ల నన్నుగురువునుగా భావించుచున్నారు. వీరిసాయమున నిందున్నవాఁడ. అనియె.

నేనించుక విన్నవింపఁబూని మహామునీంద్రా! ఇచ్చోటికి రాకమును పెందుండి తపమొనరించితిరి? తెలుపవలనుపడునేని సెలవిండు. అనఁగా నామౌని చిఱునవ్వుపొలయఁగాఁ బ్రాంతవార్తలఁ దెలుపుమందువా. శేషాచలమను గిరీంద్రము కలదు. దానియుత్తరభాగమున శ్రీశైలమను శివక్షేత్రము. దక్షిణభాగమున శ్రీ వేంకటాచలక్షేత్రము కలదు. పరమపావనమాపర్వతమనుట సత్యము. ఆపర్వతమధ్యభాగమున నోంకారమను రహస్థలము కలదు. అందుఁ గొంతకాలముంటిమి. కాలము విపరీతముగా మాఱుట వదలుకొని వచ్చితిమి. మేమీయాశ్రమమును బ్రవేశించి రెండువేల సంవత్సరము లయ్యెను. అనఁగా నేఁ బరమానందమున మునీంద్రా! నేను నాపర్వతప్రాగ్భాగమున నివసించువాఁడను. తమదర్శనమున నాకష్టములు గట్టెక్కినవనినమ్మెదను. కాలము విపరీతమైన నరణ్యమున నందును బర్వతగుహలలో నివసించు తమకేల కష్టములు కలుగునో వినఁగోరెద నంటిని! దానికించుక మౌనమూని వత్సా! నీకా విషయమంతయుఁ దెలుపునంతటియవకాశము మాకిపుడులేదు. సంగ్రహముగాఁ జెప్పెదము. ధర్మములు విపరీతములగునట్లు తోఁచెను. ఇపుడట్లే మార్పునొందినవి కదా. అధర్మవాయువులు దేశమెల్ల నావరించినపుడు తద్బాధ మానులకుఁ



దెలియును. కావున నందుండ మానితిమి. విశేషించి మాటలాడునవకాశము మాకులేదు. ధర్మబుద్ధి నీకుంగలుగుంగాక. పరమేశ్వరానుగ్రహపాత్రుఁడ వగుదువుగాక. అనియాశీర్వదించెను. మునికులతిలకమా. ఒక్కవిన్నపము కలదు. తమకది కాలము వృథాచేయునట్టిది కాఁజాలదు. జిజ్ఞాసువులకుఁ దెలుపుట మీవంటిమహాత్ములకు నియమము కదా. అన నడుగుమనియె. హిమాలయమున నున్నమహర్షులు భారతవర్షమునకు మేలుచేయఁగోరి శిష్యులను బంపుటయో తమయంశము నితరులయం దావేశింపఁ జేయుటయో నిరంతరము వారికష్టములను స్మరించుచు వారికధికారము గలుగవలయుననియో, తమతపస్సును ధారపోయువారు కలరా యని ప్రశ్నించితిని. చెవులు మూసికొని మహర్షులెప్పుడుగాని ధర్మము నశింపకుండుఁగాక యనికోరుదురు. వేదశాస్త్రములయందు విశ్వాసము లోకమున నశింపకయుండుఁ గాక యనివాంఛింతురు. భగవద్భక్తి తగ్గక మానవులయందు నెలకొనియుండుఁగాక యని యభిలషింతురు. తక్కుంగల కార్యములను స్మరించువారుండరని నమ్ముము. ఒక్కదేశమని కాదు. ప్రపంచసుఖమును గోరుదురు. ఇట్లు కల్పించువారున్నవారు కాఁబోలు. ఆమాటలు నమ్మఁదగవు. ఈపర్వతరాజముననే "బ్రహ్మర్షి రాజర్షి నికరము" నివసించును. వేఱొండు తావులమాశిష్యులు కొందఱు గలరు. వారింకను బరిపక్వాంతఃకరణులు కాలేదు. ఆయోగ్యత లభింపఁగనే యిచ్చట కరుదెంతురు. వారుగూడ నీప్రశ్నమునకు సంబంధించినవిషయములం బ్రవేశింపరు. నిత్యకర్మానుష్ఠానమున కిదె సమయమగుచున్నది. నీవింకను భగవత్సాహాయ్యమునఁ జూడఁదగుతావులం జూడు

ము. మునీంద్రులు మాటలాడుదురు. సకల సంశయములు తీఱును. అని చిటిక వేసెను. అంతలో నాకేమోమబ్బు గ్రమ్మినట్టు లయ్యెను. తెలివివచ్చునంతలో శ్యామసుందరమూర్తి చెంత నున్నట్లు తోఁచెను. చక్కఁగాఁ జూడఁగాఆమూర్తియే పురోభాగమున నుండెను. నలువలంకులు కలయంగాంచితి. ఆసానువు కనఁబడుచుండెను గాని నేఁ జూచినప్పటి గుహాచిహ్నములు కానరావయ్యెను. ఇదేమి చిత్రమా యని చింతించుచు నిలువంబడితిని.

అట్లు తోఁపక యేమో యాలోచించునన్నుంజూచి యాపురుషోత్తముఁడు వత్సా! మతంగముని దర్శించితివికదా. తరణోపాయ మేమని ప్రశ్నించితివా లేదా యని యడిగెను. మహాపురుషా! అన్నింటికి నిన్నే చూపెనని బదులిడితిని. ఆసమయమున నాచిత్తము చంచలరహితమై తదీయపాదారవిందములయందుఁ దగిలియుండెను. ముందేమి చేయవలయుననియుఁ దోఁపదయ్యెను. మ్రొన్పడియుంటిని. కానియాపురుషోత్తముని నే తలంచుపనిమాత్రము మానలేదు అంత నామహాపురుషుఁడు బాలకా! విచారమింకఁజాలు. వేఱొకచోటు చూడఁదగియుండును. వెంటరమ్మని కొన్ని యడుగులమేర పోయెనో లేదో యొకవిచిత్రస్థలము దృగ్గోచరంబయ్యెను. పూర్వస్థలమునదిచెంతనేయున్నట్లూహించినాలుగుప్రక్కలుచూచితిఁగాని యందలి గుఱుతులలో నొక్కఁడైనను గానరాదయ్యెను. చిత్రంపడియుంకను జూచుచుండఁ బూర్వస్థలముదాఁటి చాలదూరము వచ్చితిమి. ఆచింతమాని యీవిచిత్రపావనస్థలముఁ జూడుము. దీనిం దర్శింప భారతీయులు పెక్కండ్రరుదెంతురు. ఇందు స్నానము



చేసినముక్తులమగుదుమన్ననమ్మక మింకను గొందఱకుం గలదు. చక్కఁగఁబరికించి సర్వదామతినిలుపుకొనఁదగిన దీస్థలవర్యము. భగవన్నామమువలె స్మరింపఁదగినది. అనియొకభాగమును నిర్దేశించి యీరీతిఁ బల్కెను. ఆవిషయమును దెలుపునప్పుడా మహాత్ముని మోమున నానందము తాండవమాడుజాడ నాకుం దోఁచెను.

## గంగాప్రాదుర్భావము.

వత్సా! నాహస్తము నిర్దేశించుస్థలముం జూడుము. ఆచోటునుండియే గంగానది భూలోకమున కవతరించెను. ఆయున్నతభాగము హిమాలయపంక్తులలో నొకభాగము. ఆభాగము తెల్లగానున్నది. చూచితివి కదా. అందున్న గండోపలములుతుహినసంవరణమునఁ దెల్లఁగా నున్నవి. ఆమంచు నిరంతర మావరించియే యుండును. రవికరసంస్పర్శము కల్గుటయే కష్టము. ఒకప్పుడు కలిగినను బైభాగముననున్న మంచునందు శతాంశమైనను గరఁగదు. త్రేతాయుగమునుండియిట్లే యున్నది గాని మార్పు లేదు. గంగోత్తరయనిపేరు దీనికేగలదు. నదీమూలమెఱుంగఁ దరంబుగాదు కదా యనునూహ మంచిదికాదు. ఆజలపాతముఁ గన్నులారం గాంచుము. విశాలభాగమును దన ధారలచే నావరించినది. ఆజలధారలు కొన్ని వలయాకారములుగాఁ బడుచున్నవి. కొన్నిధారలు శ్వేతాంబరము పఱచినట్లు పాషాణముల నాశ్రయించి పడుచున్నవి. కావుననే జలధారలుగాఁ గానరాకున్నవి. పైభాగమునకుం బోయిచూచిన నెందుండి వచ్చునో తెలియరాదాయని యూహించుచున్నవాఁడవా? మంచుశిలలు తప్పఁ బైభాగమున నేమియుఁగానరాదు.

ఆమంచు కరఁగి యిట్లు పడఁగూడదా యని కదా యిప్పటి నీయూహ. అదిపొరపాటుగాని వేఱుగాదు. హిమ మెల్లతావుల దట్టముగ వ్యాపించియున్నది. సానుతలములనెల్ల నిట్టి జలధారలు పడుట చూచితివా. ఆయూహ దురూహయే. దానిపై భాగమున దట్టముగవ్యాపించి మహోన్నతములగు భూరుహములు గలవు. చూడుము. అందుఁగల పక్షులు కనఁబడుట లేదా. పెద్దనదిపైనుండి క్రిందికి దిగుచున్నవని యూహింప నవకాశము కలదా! నాస్తికులవాదమునకు శ్రుతిరంధ్రములఁ జోటీయకుము. వారికిదిముక్తినొసఁగదు. పుష్పరసము కప్పకు రుచింపనట్లు నాస్తికులకు ముక్తివాక్యములు రుచింపవు.

ఈచోటనే భగీరథుఁడను మహారాజు చిరకాలము తపంబొనరించెను. గంగాదేవిని మదినిలిపి ధ్యానించెను. ఆమె ప్రత్యక్షముగఁ దోఁచె. నదీరూపమున రమ్మని ప్రార్థించెను. భక్తపరాధీనయగు నాగంగాదేవి యంగీకరించెను. ఒకానొకశాపమామెకుం గల్గెను. ఆకోపమునవచ్చుచుండ భగీరథప్రార్థితుఁడై మహాదేవుఁడు తనజటాజూటమున దానినంతయు నిల్పెను. ఆమహానదీజలమంతయు భగవచ్ఛక్తిచే నొకబిందువయ్యెను. ఎంత కాలము భగీరథుఁడు వేచినను నది వెడలి రాదయ్యెను. మరల శంకరుని బ్రార్థించెను. భక్తపరాధీనుఁడుగావున భగీరథునిపైఁ గరుణించి యాయున్నతశైల భాగమునుండి జటాజూటమున నున్నగంగానదిని వదలెను. తనవేగమింతయల్పమా యన్నకోపమునఁబరుగిడునట్టు లాగంగాదేవి యాభాగమునుండిభూమి కవతరించెను. ఆయున్నతభాగమునఁ బ్రవహించునదికి గంగ యని



యే పేరు. భూమిపైఁ బడినది మొదలు భాగీరథియనునామము వచ్చెను. ఆపతనస్థల మెంతమనోహరముగ నున్నదో పరికింపుము. గంగాయాత్రాస్థలములయందెల్ల నిదిముఖ్యతమమైనది. ఇందే వ్యాసపూర్ణిమలయందు మహర్షులు స్నానము చేయుదురు. లోకమున సదాచారములు నిలువవలయుననియే యితరులకు మార్గదర్శకులగుచు మహర్షులు వచ్చుచుందురు. ఈస్థలమునందే అద్వైతమతముశ్రుతిప్రమాణనిబద్ధముగా సిద్ధాంతముచేసి లోకులకెల్ల బోధించినశంకరాచార్యులు తనపనిపూర్తి కాఁగా నద్వైతమునెల్లరకు బోధింప శిష్యుల నియోగించి వారికిఁ జెప్పఁదగినమాటలం జెప్పి సాగనంపి యీజలధారల నుండి కైలాసమునకు నిర్గమించెను. ఆవిషయము చాల విచిత్రమని నీవు తలంతువు కాఁబోలు. మానవులకు సిద్ధులనేవో తెలియవు కావున నన్నియుఁ జిత్రములుగనే తోఁచుచుండును. శంకరుఁడు మానవరూపమున భూమినంతటను దిరిగి దుర్మతముల ఖండించి సనాతనములగు షణ్మతములను దోషరహితములుగా సిద్ధాంతమొనర్చి శిష్యులకుఁ జక్కఁగబోధించి తాఁజేయఁదగుపని యైనందున నీగంగోత్తరయం దవగాహన మొనర్చి స్వరూపావలోకనమున మానవదేహమునకు దేవత్వమును గల్పించియుఁ బరిశుద్ధమగు మానవతనువును గంగాజలములం గలియునట్లొనరించి తేజోరూపమునఁ గైలాసమున కరిగెను. ఇది పరమపావనమని దేవతలెఱింగినట్లు మానవు లెఱుంగరుకదా! మహర్షులును జక్కనెఱుంగుదురు. మఱొకవిశేషము నెఱింగించెద వినుము.

వైకుంఠమునుండి గంగాదేవి శాపమున ననుభవింప భూలోకమునకు వచ్చి శంకరుని ప్రాపుననుండిఁ వగతొలఁగునట్లు లామహాదేవుఁడు నెత్తిపైఁ బెట్టుకొనఁగా నూఱుటఁ జెంది యిమ్మార్గమున వెడలినది. సూక్ష్మదృష్టి నావలనఁ బొంది పరికింపుము. సహస్రముఖముల నిందుఁ బడుచున్నది. ఒక్కొక్కధారదిగ్గజాకృతిని బరిమాణమున మించినది. కొన్ని ధారలు వలయాకారములుగా నగపడుచు భూతలమునకు దిగుచున్నవి. కనుఁగొనుము. [2]ఫేనములనెల్లెడలఁ బడునట్లుఁ జిమ్ముచుఁ గొన్ని ధారలనంతవేగమున వచ్చుచున్నవి. [3]మఱికొన్ని ధారలు శాంతవేగముగా వచ్చుచున్నవి. ఈమూఁడు భేదములు త్రిగుణములనంబడు. సత్వరజస్తమస్సులను దెలుపుచున్నవి. గంగ లోకులదుర్గుణములఁ దొలఁగించును. తమోగుణప్రధానులు వలయాకారములుగఁ బడుచున్నధారల యందుఁ దొలుతస్నానము చేయవలయు. దీనఁ దమోగుణము తొలఁగెనని నమ్మవలయును. మరల ఫేనములనెగఁజిమ్ముచు వచ్చుధారలస్నానము చేయవలయు. దాన రజోగుణము తొలఁగినట్లు నమ్మవలయును. మూఁడవతడవ శాంతవేగముగ నిలఁబడుధారల నిమజ్జన మాచరింపవలయు. దాన సత్త్వగుణము స్థిరమగునని యూహింపవలయును. ఇట్లు మూఁడుపర్యాయములు భక్తిభావమూని యీసుక్షేత్రమునకు యాత్రకై రావలయు. ప్రథమయాత్రయందుఁ దమోగుణము నడంచుకొనవలయును. అదియడంగదేని మరలనందే స్నానముచేసి భవానిం బ్రార్థించి తల్లీ! నాతమోగుణము నడంపుమా యని వరమడుగవలయు. మరల యాత్రకరుదెంచినపుడాసందేహము తొలఁగదేని, అనఁగా స్వానుభవమునఁ దెలియ



బడదేని మరల నందే మునుంగందగు. ఇట్లు పునఃపునర్యాత్రాకరణమున ధూతపాపుఁడు కావలయు. ఇదియే యెఱుంగఁ దగు విషయము. వత్సా! సాష్టాంగనమస్కారము నొనరింపుము. గంగాభవానిం బ్రార్థింపుము. మనశ్శుద్ధి నొసంగునది గంగాభవాని కదా. అని హెచ్చరింప నామహాపురుషునాజ్ఞ శిరసావహించి యట్లే చేసితి. గంగాజననిం బ్రార్థించితి. ప్రాగ్జన్మదుష్కృతములఁ దొలఁగించి కృతకృత్యునిగ నొనర్పుమా యని వరమడిగితిని.

### గౌతమమునియాశ్రమము.

అంత నాబాలరూపధరుఁడగు పరమపురుషుఁడు నన్నుం బిల్చి గంగావతరణభాగమున కించుకసమీపమును బరికింపుము. అందుండి యొకజలధార వెలువడుచున్నది. అది ప్రాచీనగంగ యనం బ్రఖ్యాతిని గాంచెను. గంగరాకముం దాజలధారయే ప్రాచీనగంగానామమునఁ బ్రవహించుచుండెను. అది యిప్పుడు భాగీరథిని గలియుచున్నది. గౌతమముని తపస్సొనరించు తావు దానికించుక తూర్పుదెసఁ గలదు. ఆభూరుహములనడుమనున్నది. అందొక్కయద్భుతము గాననగు. రమ్ము. అనిపిలుచుకొని పోయి వత్సా! చూడుము. బెబ్బులిదాపున గోవు నిలిచియున్నది. నెమరువేయుచున్నది. అది బెబ్బులి కాదని గదా నీ భావము. హిమప్రధాన మీభాగమను మాట మఱవకుము. ఇందు వర్ణము మార్పునొందును. తక్కిన భూధరములందును గాననములందునుండు వానికంటె నివియున్నతములైనవి. పొడవుగనుండును. బలిష్ఠములునగు. వానిచెంత నిర్భయముగా గోవులు నిలుచున్నవి కదా. మహాముని శాంతమువర్ణనార్హము కాదా.

వానిప్రక్కనఁ జిఱుతపులి యావుదూడను నాఁకుచున్నది. పరికించితివి కదా. పెద్దపులిమీఁద మేఁకపిల్ల యెగిరి కూరుచుండఁ బ్రయత్నించుచున్నది. అదిగో కూరుచున్నది. సావధానముగా నరయుము. వత్సా! ఇదొకగారడి యనుకొనుక్షుద్రులుగలరు. ఇది మహారణ్యము. మనుష్యప్రచారమిందు లేదు. అట్టి తావులనుండుసత్త్వములు భయంకరములుగ నుండును. అట్టులుండియు మహర్షులతేజోబలమునఁ దమక్రౌర్యమును విడిచి సహజవాత్సల్యము నెఱపుచున్నవి. ఒక్కమాట చెప్పెద. సర్వదా మది దాని నిలుపుకొనుము. మహాత్ములనఁగా సర్వభూతదయాళువులు.

శ్లో. సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః.

అనుగీతావాక్యముచొప్పున సమదర్శనులనంబడుదురు. అట్టివా రుండుతావుల సర్వభూతములు క్రౌర్యముమానియుండును. మహాత్ములనఁగా నెవరిదర్శనమునవ్యాఘ్రాదులు తమ సహజక్రౌర్యమును వీడి సర్వభూతములను దమ్ముగా భావించునో యట్టివారు మహాత్ములు. మహాత్ములని పేరుపెట్టినవారెల్లఁ గారు. తమకుఁదెలియని ధర్మముల నితరులవలన నేర్చుకొని వానిని దమ రాచరించినట్లు ప్రేలు కపటాత్ములు దుష్టతములని భావింపుము. అట్టివారు ప్రపంచమునఁ బెక్కురు కలరుకదా. తమవాదమునకుఁ బ్రతివాదము వినఁబడఁగనే మితిమీఱినకోపము గలవారు మహాత్ములగుదురనుట కేవలభ్రాంతి. అట్టివారిని బామరులు గౌరవింతురు. వారికీర్తి శాశ్వతముగా నిలువఁజాలదు. తఱచుగా వారినుండి లాభమును గోరువారే వారి



వెంటఁ దిరుగుచుందురు. కావున మహాత్ములశక్తి ఘోరపరీక్షలకు నిలువవలయును.

గౌతమమునితపశ్శక్తి యిట్టిదని వచింపనలవికాదు. భార్యయగునహల్యకు శాపవిముక్తి కాఁగాఁ దనయోగదృష్టి నెఱింగి యచ్చటికింబోయి యామె నోదార్చి యాశ్రమమునకుఁ దోడితెచ్చెను. ఇం దయ్యిరువురు తపోనిష్ఠనున్నారు. నియమములకు లోనై యుపవాసములను గ్రహించియున్న యట్లు వారగపడుదురు. కానిమనోబలమున నవీనవయస్సు గలిగియున్నవారు. వారెంతకాలమైనను జీవింపఁగలరు. ఓషధుల నాహారముగాఁ గొనువారు చిరకాలము జీవింతురు. లంబికాది యోగముల నభ్యసించువారునుందురు. వారి యస్థిపంజరము క్రొత్తగనే యుండును. అందంతర్వర్తిగానున్న మజ్జయనుపదార్థము దినదినమభివృద్ధి నొందుచుండునని యెఱుంగుము. ఇప్పటిమానవుల కీమాటలు నమ్మరానివిగా నుండును. ఏలయన వారికి యోగమననేమో తెలియదు. పుస్తకపఠనము యోగశాస్త్రమునఁ జాలదు. చిరకాలాభ్యాసమున నది సమగ్రఫలప్రద మగును. గౌతమమునియే లోకోపకారముగోరి గౌతమీనదిని దెచ్చిన మహానుభావుఁడు. ఇఁక వానిదర్శించి రమ్ము. ఆయాశ్రమమున కరిగి వానిని దర్శించి రమ్ము. అనిపలికెను. నేనామహాత్మునానతి విని యాయున్నతపర్వతము నెక్కి వ్యాఘ్రాదులట నుండ వానింగాంచి భీతిల్లక వాని కాహారము గాకపోయి రాఁగలనా యని ప్రశ్నించితిని. పక్కుననవ్వి యిదే గౌతమాశ్రమమనునంతలో నాయాశ్రమమున నుంటిని.

ఆయాశ్రమమున నిరంతరము పూచెడు లతలుగలవు. నిత్యఫలవంతములగువనస్పతులు గలవు. లతానికుంజములు గలవు. లతామండపాభ్యంతరములఁ గూరుచుండి యెందఱో మునులు తపస్సుచేయుచుండిరి. వేదపాఠము కొందఱు చేయుచుండిరి. వారిం గాంచినంతనే నాయొడలు హర్షాతిశయమునఁ బులకరించెను. హిమవాతము లందున్నజాడ నాకుఁ దోఁపలేదు. గ్రీష్మాతపబాధయునందుండు వారికి లేదని నాకుందోఁచెను. సర్వర్తుకుసుమములు ఫలములును దదాశ్రమమునఁ గలవు. ఒకవంక గున్నమామిడిచెట్టు కనంబడెను. దానిక్రిందఁ గూరుచుండిన ఫలములు చేతికి దొరకును. దానికించుక యుత్తరభాగమున లతాగృహములుకనఁబడియె. వానియందొక్కచోట మాత్రమే మునివరుఁడు నాతనికించుకదూరమున సాధ్వీమణి యుఁగూరుచుండి యుండిరి. వారికిదక్షిణభాగమున మూఁడుదర్భాసనములు కృష్ణాజినములపైఁ బఱచియుండినవి. అని చక్కఁగాఁ గనఁబడినవి; కాని యందెవ్వరును గూరుచున్నజాడ కానరాదయ్యెను. ఏలయూరకయున్నవనియూహించితిని. సందేహించుచునించుకసమీపమునకుఁ బోయియమ్మునివర్యుని జక్కఁగాఁజూచితిని. ఆమహాపురుషుని ముఖమున బ్రహ్మతేజస్సు వెలయుచుండెను. అంకద్వయమున నేవో పక్షులు శయనించియుండెను. వానిచెంత హరిణశిశువులు రెండు నెమరువేయుచుఁబరుండియుండెను. వానిం జూడఁగనే

శ్లో. ధన్యానాం గిరికందరే నివసతాం జ్యోతిఃపరం ధ్యాయతా
మానందాశ్రుజలం పిబంతి శకునా నిశ్శంక మంకేశయాః.

అనుభర్తృహరిశ్లోకము,



క్రియానిమిత్తేష్వపి వత్సలత్వాదభగ్నకామామునిభిః కుశేషు,
తదంకశయ్యాచ్యుతనాభినాళాకచ్ఛిన్నమృగీణామనఘా ప్రసూతిః.

అనురఘువంశస్థకాళిదాసమహాకవిశ్లోకము నీ రెండును స్మృతిగోచరములయ్యెను. నన్నుంజూడక యమ్ముని నియతిమైనుండెను దక్షిణశ్రవణమూలమున జపమాల వ్రేలాడుచుండెను. ఆమూఁడుదర్భాసనములపై నెవ్వరులేకున్న వారే ఏల? యనుసందేహము నన్ను బాధింపసాగెను. ముహూర్తమాత్రము నిలుచుండఁగా మెల్లన నమ్ముని దేహము కదలినజాడ కనిపించెను. సమాధినుండియిప్పుడే విరమించుచున్నాఁడని తలంచితిని. క్షణకాలమునకు నేత్రముల విప్పిజలములచే వానిం దుడిచి యాచమించి పక్షులనేమనక నన్నుం జూచెను. ఏమనునోయన్న భయము నాకుం గల్గెను. మోమున వింతదైన్యము దోఁచెను. వత్సా! రమ్మనిదేవభాషంబిల్చెను. సమీపించి సాష్టాంగనమస్కారము లొనరించి నిలువంబడ నమ్ముని కూర్చుండ సంజ్ఞచే నియమించి నీరాక నెఱుంగుదు. ఇందలివిశేషములంజూడఁగోరితివి కదా చూడుము. జ్యోతిర్లత లవియే! అవి తామసీరాత్రులందు మండుచుండును. ఆలతలు పచ్చగానుండక తెల్లనిగనున్నవి. చూచితివికదా! అవి కందమూలఫలాదు లనంబడువానిలోఁ జేరినవి. వాని యాకులు చిదిమిన వెంటనే "ఫుటకే ఫుటకే మధు" అన్నన్యాయానుసారము పుష్పరసము స్రవించెను. దానిం ద్రావిన నొకమాస మాహారవాంఛ యుండదు. ఆలతల కవ్వల నల్లుకొన్నతీఁగలం జూడుము. వానిమూలభాగమున వట్రువగానున్నదుంప యుండును. అదియే కందమనంబడును. వానినొకప్పుడు వహ్నితప్తముగా నొనరించి భక్షిం

చిన నితరాహారవాంఛ చాలకాలముండదు. ఇందు యథారుచిగా భక్షించుట మాయందఱ యాచారము. ఇతరస్థగమనాపేక్ష యాహారవిషయమున మాకు లేదు. వృద్ధగంగయందు స్నానము చేయుదుము. విశేషము లివ్వియే. ఇంక నేమి కోరుదువు? అని ప్రశ్నించెను. మహాత్మా! భవదీయపాదరజస్స్పర్శమున ధన్యుఁడ నైతిని. రెండుమూఁడు సంశయములు గలవు. సెలవే నడిగెద.

ముని—అడుగుము. సంశయమేల! వచింపఁదగినవేని సమాధాన మిత్తును.

ప్రశ్నము—ఆయాసనము లూరకున్నవే. అందలివా రెందున్నవారు?

ఉత్త—వారు గంగాప్రాదుర్భావస్థలమునకు స్నానార్థమరిగిరి. అందే జపము చేసికొనుచునుందురు. వచ్చినను వత్తురు.

ప్రశ్న—తమయొక్కయు నామాతుశ్రీయొక్కయు నామధేయమును వినఁగోరెద. ఆమువ్వురనామములును వినఁగోరెద.

ఉత్త—మాయిర్వురపేరులు చెప్పఁబడియె. వాని నెఱింగించియే నీవిటకుఁ బంపఁబడితివి. మరలఁ జెప్పనక్కఱ లేదు. వారే మేమని నమ్ముము. ఆమువ్వురు గర్గశౌనకవైశంపాయను లని పిల్వంబడుదురు.

ప్రశ్నము—వారేల యిచ్చట నున్నారు?

ఉత్త—కలికాలమున భారతభూమి నుండఁదగినది కాదని వచ్చిరి. కలిని గొంతకాలమందే గడపిరి. పిదప వచ్చిరి.



ప్రశ్న—కలికాలమున నట్టివారుండి ధర్మమును గాపాడవలదా? స్వలాభము చూచుకొనుచుండ నేల?

ఉత్త—మహర్షులు నిష్కపటులు. వారిమాట లీకలికాలమునఁ బనికిరావు. డాంబికులపల్కులు వేదతుల్యములు. కావునఁ గొంతకాలము చూచి చివరన బోధింతురు.

ప్రశ్న—కలికాలమున నల్పపుణ్యకార్యము చేసినను మోక్షము కరతలామలక మని చెప్పుదురు కదా! అట్టివా రుండరా?

ఉత్త—అల్పపుణ్యకార్యము చేయుటకుంగూడ వారికి భక్తి యుండదు. శ్రద్ధయు శూన్యమే. కొందఱు చేసినను బ్రతిష్ఠార్థ మొనరింతురు. దాన యశస్సు లభించుటయే ఫలము. అదియుఁగొలఁదికాలముననే నశించును. శ్రద్ధాభక్తులు నిర్మలస్వాంతము లేక చేసినపుణ్యకార్యమునకు ఫలమైహికసుఖమే. అదియునల్పమే. కాఁబట్టియే కలికాలమున నెంతపుణ్యకార్యము శ్రద్ధాభక్తులు గలిగిచేసినను ననంతఫలమని పెద్దలు చెప్పిరి.

అని పల్కియు నింకను నే నేమో ప్రశ్నింపఁబూను ఊఱెంగి వత్సా! ముందు నీప్రశ్నములకు నుత్తరము లిచ్చువారు గలరు. వారినడుగుము. వేళ యైనది. అనుష్ఠానమునకుఁ బూనుదుము. అనఁగాఁ జేతు లొగ్గి మహామునీ! కృతార్థుఁడ నైతిని. పూర్వపుణ్యవశంబున మిమ్ముదర్శింప నోఁచితిని. ఒక్కమనవి గలదు. వేళ యైనను సెలవీయ వేఁడెదను. అనఁగా నవ్వి యడుగు మనియె. భగవద్గీతాశాస్త్రము ప్రమాణమని యొప్పుకొనుచునందుఁ గొన్ని శ్లోకము లితరులు చేర్చి రనియు భారతమున ననేకభాగములు ప్రక్షిప్తములనియుఁ జెప్పుచుందురు.

సత్య మందేది? అనునంతలో నేను శ్యామసుందరమూర్తి సన్నిధి నుంటిని.

ఆచిత్రచర్య నా కత్యంతాశ్చర్యముగఁ దోఁచెను పెన్నిధినిగోలుపోయినపేదవలె నాయాశ్రమముప్రక్కఁ జూచుచుండఁగాఁ బకపకనవ్వుచు నాచెంతనున్న బాలసుందరమూర్తి చిటికె వ్రేసెను. అంతలో వేఱొకతావుననుంటిమి. ఆపర్వతము మిగుల నున్నతము. దానియొక్కభాగము చూడ విచిత్రముగా నుండెను. దానికిఁ బ్రక్కన నింతకంటెనెత్తుగాఁ గనంబడు పర్వత ముండెను. ఈరెండును గనంబడునట్లొక్క పవిత్రస్థలము కనంబడియెను. ఆతావున నిలుచుండి వీక్షించిన మహోన్నతాశ్చర్యకరభూరుహశృంగద్వయము కనఁబడుచుఁ బరమేశ్వర సృష్టివైచిత్ర్యమును జాటుచుండును ఏభూతముగాని యాచోటనున్నచో శాంతగుణప్రధానముగ మాఱునని నాకుం దోఁచెను. సర్వభూతశరణ్యుఁడీచోటఁ బ్రియముననుండునా యనియు స్ఫురించెను. అత్తఱి నామదిఁగలయుత్తలపాటెఱిఁగి నాయానందమునుగుఱించి సర్వజ్ఞుఁడుగావున నిట్లు పలికెను. ఆతరుణమున నామహాపురుషుని మోమున సంతోషము మూర్తీభవించినజాడ గనఁబడుచుండెను. నాకే యచ్చెరువుగా నింతలో నిట్లు మాఱ్పునొంద నేల? యనియుఁ దోఁచెను.

## బదరీనారాయణక్షేత్రము.

వత్సా! ఇది బదరీక్షేత్రమనియు, బదరీనారాయణక్షేత్రమనియు, బదరికాశ్రమమనియుఁ జెప్పఁబడును. పరమపావనము. జగద్విఖ్యాతము. నరనారాయణులను నాదిమమునులు కృష్ణార్జునులుగ నవతరించిరనివింటివికదా. ఆనరనారాయణు



లీస్థలమున నిలిచి చిరకాలము శంకరుఁగూర్చి తపం బొనరించిరి. కావున నిది తపస్సిద్ధిప్రదము. పరమపవిత్రము. ఇందున్నపవిత్రశిలమీఁదఁ బితరుల నుద్దేశించి పిండదానము చేసినచో నక్షయపుణ్యలోకములు వారికిం గల్గును. పుణ్యపూరుషులు సకలకష్టములపాలై యిచ్చటి కరుదెంచి భగవంతుని సందర్శించి పితృదేవతాసంతృప్తి నొనరించి పోవుదురు. నరనారాయణాశ్రమమగునిందు మహర్షు లెందఱో తపస్సుచేసి పరమేశ్వరకరుణాపాత్రు లయిరి. ఈస్థలమున నాఱునెలలు మునులే భగవంతుని బూజింతురు. హిమశిల లీస్థలమున నప్పు డావరించియుండు. కావున మనుష్యుల కీచోటు దుర్గమము. హిమశిలలు కరఁగుచుండఁగ మనుజు లరుదెంచి భగవంతు నారాధింతురు. చక్కఁగా నీపరమపావనస్థలమును వీక్షించి నమస్కరింపుము. అంతియ కాక యీస్థలము ధ్యానింపఁదగినది. కాఁబట్టి మది నిలుపుకొనుము. అని యాదేశించిన భక్తినమ్రకంధరుఁడనై నరనారాయణక్షేత్రమును ధ్యానించి భగవత్స్థానమగు వైకుంఠమనియే భావించితిని.

అంతలో నెచ్చటికో పోవుచున్నచందము తోఁచెను. రెండుకన్నులు విప్పిచూడఁగా నొకపర్వతశృంగము గోచరించెను. నలుప్రక్కలఁ బర్వతపంక్తు లున్నయట్లే నాకుం దోఁచెను. శ్యామసుందరమూర్తి బాలకా! యని నన్నుం బిలిచి యీశైలశృంగమును జూడు మనియె. మహాత్మా! ఇది యేపర్వతమని యడిగితి. హిమాలయమనియే నమ్ముము. ఈయాత్ర హిమాలయయాత్రయనియే విశ్వసింపుము. ఈశిఖర మత్యున్నతము. నందదేవీశిఖరమని దీనిని వాడుదురు. ఆకసమును దాఁకుచు

న్నయ ట్లగపడును. మేఘములు దీనియంతర్భాగమున వ్రేలాడుచుండును మేఘమండలము నున్నతిచే మించినదని తలంపుము. ఇది సార్థద్విక్రోశపరిమితోన్నతిగలది. (1 మైళ్లు 6ఫ. 206 గజములు) దీనిం జూచినంతనే సామాన్యజనులు భీతిల్లుదురు. దీని నెక్కఁజాలరు. ఇందు విశేషించి క్రూరజంతువు లున్నవని విఖ్యాతిగలదు! కాని యది కల్ల. యశోద సంతానము. వడయంగోరి యీశిఖరమున భర్తయగునందుని గూడి తపం బొనరించెను. కావుననే నందదేవీశిఖరమనుపేరు జగద్విఖ్యాతంబయ్యెను. దీని నెక్కవలయునను కుతూహలము గలిగినదికదా. ఇదె రమ్మనునంతలో దానిశిఖరమున నుంటిమి.

### నందదేవీశిఖరము.

నందదేవీశిఖరాగ్రమునుండి చూచితిని. క్రిందనున్న శిఖరము లతిస్వల్పములుగాఁ గనంబడియెను. గజములు చిన్నపిట్టలకంటె నల్పములుగాఁ బరికించిచూడఁ దోఁచెను. క్రిందిభాగమును జూడఁదగ దనియుఁ దోఁచెను. అత్తఱి నామహాత్ముఁడోయీ! ఈనదిని దిలకింపుమనియె. ఒక్కభాగమును దిలకించితిని. గండోపలములఁ దనజలవేగమునఁ దొరలించుకొని పోవుచుండెను. అగాధజల మందుఁగలదని తోఁచెను. నాకన్నులు తిరుగసాగెను. నిలువఁజాలనని తోఁచెను. స్వామీ! దిక్కుతోఁపకయున్నదని విన్నవించితిని. భయంపడకుమీ యన్నంత ధైర్యము గలిగె. కన్నులు తిరుగుటమానెను. దిటవుగలిగినందునఁ జక్కఁగాఁ జూడఁగల్గితి. ఆనదిలో మునింగియొకవృద్ధువు కమండలువునిండ జలంబులం దీసికొని వచ్చుచున్నజాడ కనఁబడియెను. ఎవ్వఁడామునిచంద్రుఁ డని ప్రశ్నించితిని. ముందు నీకే



తెలియఁగలదు. అనునంతలో నామునివర్యుఁడు కొంతదూరము శిఖరాగ్రమున కెక్కివచ్చి యించుకతూర్పునకుందిరిగి కొంచెము దూర మేగి యొకగుహఁ జొరనుండెను. వత్సా! ఆగుహ మనకు సమీపముననే యున్నది. ద్వారసీమం గలపూవులఁగోయుచున్న యమ్మునిచెంత కరుగుము. ఆమునితో నాశ్రమమునకుం బొమ్ము. ఎవఁడవని ప్రశ్నింపక నీతో మాటలాడును. అన్నిసందియములు తొలఁగును. అని పంపఁగా నే నచటికిం జేరునంతలో మరలఁ గమండలువు చేతనందుకొని పుష్పములుంచిన యాకుం దీసికొని గుహలోనికిం బోవుచుండెను. వెంటఁబడితిని. ద్వారభాగము చాలచిన్నదిగానుండెను. ఎట్లు చొరనగునా యని చింతించితి. రెండడుగు లామునివెంట నరిగితిని. ద్వారము దాఁటునంతదనుకఁ గష్టముగా వంగిపోవలసిన ట్లుండెను. ద్వారమును దాఁటఁగనే పాషాణనిర్మితసోపానము లుండెను. వాని నెక్కునప్పు డలవాటులేనినే నించుక యాయాసపడితిని. కాని యెట్లో యమ్మునిద్వారముపోకయుండ ననుసరించి పోవఁగల్గితిని. శ్యామసుందరమూర్తి కరుణకలదుగాన నెట్లో చొరఁబడితిని. సోపానము లెక్కి దిగఁగానే విశాలభాగము కనఁబడియె. పర్వతభాగమే యని తోఁచెనుగాని యం దంతర్భాగ మని తోఁపదయ్యెను. శిఖరాగ్ర మున్నదా యని పరికించితిని. కాన రాదయ్యెను. గుహాంతరాళమనియు వెలుతురుండుటకుఁ గారణము తెలియఁజాలననియు నూహించుచుండ నాపదములచప్పుడు విని తిరిగి చూచి నవ్వెను. భయము నామదినుండి తొలఁగెను. సంతోషము సగము సత్తువ యన వినియున్నాఁడను. పలుకరింపక నడువసాగెను. నేనేమియుఁ బ్రశ్నింపక శ్యామసుందరమూర్తియా

నతినమ్మి నడువసాగితిని. నడుచునపుడు కంటకములుగాని కఠినపా
షాణములుగాని కానరాక మార్గము మెత్తగనుండెను. లతా
మండపములు తఱచుగాఁ గనఁబడియెను. అవివలయునని పెంచు
చున్నయట్లు తోఁచెను. ఫలవృక్షములు విశేషించి కనఁబడలేదు
గాని దట్టముగా నాకాశమువఱకుఁ బెరిగినట్లున్న భూరుహము
లుమాత్రము కనఁబడియెను. వానిపై హాయిగాఁ గూ
రుచుండినపక్షులకలనాదములు నన్నానందమునఁ దేల్చెను. నేనం
తకుముం దెన్నఁడు నట్టిపక్షులను జూడలేదు. పంచవర్ణశుక
ములు వేలకు వేలుండెను. కొంగవలెనుండి యీఁకలు దట్టముగ
నుండుట పక్షులు లావుగానుండఁగాఁ జూచుట కంతసుం
దరముగాఁ గనంబడకున్నను నది వృక్షశాఖాగ్రమునఁ గూరు
చుండి వ్రేళ్లు దానిం దగులునట్లుచేసి యాకొమ్మను జుట్టివచ్చు
నట్లు తిరుగుచుండుటమాత్ర మచ్చెరువును గల్గించును. నడు
మనడుమ నదియొక కలరవ మొనరించును. అది కోయిలకూఁత
వలె నింపుగా నుండదన్న ననవచ్చునుగాని కొందఱ కింపుగా
నుండును. నాచెవుల కెంతో ముచ్చటగా నుండెను. కొన్నితా
వుల నాపక్షులే తనకుటుంబముతో నున్నయపు డావృక్షశాఖ
యంతయు వెండివలెనే కనంబడును. తమలోఁదా రవియన్నియు
నేమోమాటలాడుచుండఁగా నౌరా! భగవన్మహిమము! అనియుఁ
బ్రతిప్రాణియు జీవితాశంగనిసుఖము చెందఁగోరి యెంతో ప్ర
యత్నముచేయునట్లు కల్పించినకర్మ మెంతబలవత్తరము! అనియు
మదికిందోఁచును. వేఱొకజాతిపక్షు లంతకుముందు నేనెన్నఁ
డును జూడనివి విననివి కనంబడియెను. ఆపక్షిజాతివర్ణము
పారావతములరంగుఁబోలియుండెను. కాని పావురములు



త్రము కావు. అవి గరుడపక్షియంత యాకారముకలిగియుం
డెను ముక్కుమాత్రము దానివలెఁగాక యించుకపొడవుగను
సూక్ష్మముగనుండి కొంగముక్కును బోలియుండె ననవచ్చును.
అది జలములలోఁ జరియించుమత్స్యములను పైనుండి తటా
లున దుముకి పొడిచి తీసికొని పోవుటకుఁగా నిర్మింపఁబడిన
దేమో యని తోఁచెను. కాని దానితత్త్వ మిద మిత్థమని నిర్ణ
యింపఁజాలకయుంటిని. మఱొకతావున నుడుతలు పలురం
గులఁ గనఁబడెను. అ వొకవింతగాదు కాని యందొక్కజాతియు
డుతలు పొడవుగను లావుగలవిగనుండి పక్షములుగలిగి చివా
లున నొకశాఖనుండి వేఱొకశాఖకును, ఒకచెట్టునుండి వేఱొ
కచెట్టునను నెగురుచుండఁగంటిని. తొలుదొలుతఁ జిన్నివానర
ములా యని విభ్రాంతినొందితిని. కాని వానివాలములను వీఁపు
పైనున్న తెల్లనిరేఖలనుజూచినపుడు వానరములుకావు. ఉడు
తలే యని నిశ్చయించుకొంటిని. వానరములా యనుకొన్న
ప్పుడు వానిపక్షములను గుఱుతింపక యట్లు భావించితి. స్పష్ట
ముగా నవి క్రిందినుండి పైకెగురునపుడుడుతలే యనుకొంటిని.
ఆయుడుతలు గుంపులుగా నుండునపుడు చూచినచో నెవ్వని
కైన మెప్పు తోఁచును. అవి శ్రీరాముకార్యమును యథాశక్తి
సాయపడి సాగింప నెగురుచున్న ట్లూహ కల్గును. వానిధ్వని
యించుక వానరములకంఠధ్వనిని బోలియుండెను. కాయలు
పండ్లు వాని కాహారమైనట్లు లవి సంచరించుచోటఁ బడియున్న
విత్తనములే తెల్పుచుండెను. పక్షములులేనియుడుతలతో నవి
కలసియుండక తమజాతియుడుతలతోఁ గలసియుంటయు,
వేఱొక్కచో నవి కనఁబడినపుడు వానితోఁ గలహించుట

యుంగంటిని. ఉడుతలకుంగూడ జాతియం దభిమానముకల
దుగదా యని గ్రహించితి. ఈయభిమానము సనాతన
ముకాని నవీనముగాని యజ్ఞానకల్పిత మనికాని చెప్పవలను
పడదనియు సంభావించితి. ఏల స్వల్పజంతువులనుండి యీజా
త్యభిమానము కల్పితమయ్యెనో భగవంతునియిచ్ఛ యెట్టిదో
యెఱుంగఁజాలకయున్నాఁడను. నావంటియల్పమతి కిది శక్యము
కాదేమో యనియు నూహించితిని. కొన్ని కావుల నుడుతలం
బోలినజంతువులు కన్పట్టెనుగాని యవయవసంస్థితియందు వ్యత్య
యము కనఁబడియె. వానిపే రెఱుంగఁజాలనైతిని.

ఆబయలునందు బహువిధవృక్షములు కన్పట్టెను. వాని
యం దివ్వియని నే నెఱుఁగజాలినవి బహుస్వల్పతమములనుట
కంటె వాఙ్మయము నాకుం దోఁప లేదు. వానియందుఁ గన్పడు
పుష్పములు పలువన్నెలుగలవి. పరిమళమును వర్ణింపఁజాలను
గాని వానిసౌందర్య మప్రతిమానమని చెప్పఁగలను. క్షణమున
కొకతడవ ముకుళించుకొనుచు మరలవికసించుపుష్పముల నంత
కుముం దెన్నఁడును జూడ లేదు. ఆసృష్టివైచిత్ర్యము మహాత్ము
లకేని వర్ణనాతీతము. భగవంతుఁడే యెఱుంగునన్నటనావంటి
వానికిం దగినది. ఎత్తుగానుండక తీఁగలవలె నల్లుకొనుశాఖలు
గలవి పెక్కు లందుఁ గనఁబడెను. ఆకొమ్మలనిండఁ గుసుమ
ములే. పూలపాన్పుపఱచినట్లే కనంబడియెను. అది చూడఁదగి
నదేకాని చెప్పఁగా విన్నంతన యంతసంతృప్తియుండదు. కొన్ని
వృక్షములనిండ ఫలములే కన్పడియెను. పూవులఁ జూడ నెంచి
నను గనంబడకుండెను. అదియు నొకవిచిత్రమేకదా. ఇట్లు తెలు
పసాగిన నందలి విచిత్రపదార్థముల కిట స్థలము చాలదు.



కొంతదూరము మునివెంటఁ జనఁగాఁ జిన్నినది యొకఁడు
కనంబడియె. అది స్నానమునకుంగాక తిర్యగ్జంతువులనిమిత్తము
స్వల్పజలపూరముతోఁ బ్రవహించుచున్నదని తలంచితి. నా
యూహ నిజమే యైనను గాకున్నను మునివరుఁడుమాత్రము
గుహకు వెలుపలనున్న సెలయేటికి స్నానమునకు వచ్చినదిమా
త్రము సత్యము. దానింబట్టియు నాచిన్నయేటియందు జల
మల్పముగ నుండుటయు నాయీయూహకుఁ గారణముల
య్యెను. దానిందాఁటఁగనే యాశ్రమస్థలములుగా నున్నవృక్ష
మూలములు కనఁబడియెను. వేదికలుగా వృక్షమూలములయం
దమర్పఁబడియుండెను. వ్యాఘ్రచర్మములందుఁ గన్పట్టుచుండెను.
వానింజూడఁగనే యించుక మనస్సు చంచలించెను. మునియు
నందొకచో నాసీనుఁడయ్యెను. తక్కుంగలయాసనములలోఁ
గొన్ని రిత్తవిగ నుండెను. దూరముగఁ గొందఱు కూరుచుండి
యుండిరి. నేను ప్రోల నిలువఁబడఁగనే ముని యాచమించి
కూరుచుండు మనియె. కూరుచుండి చేతులు జోడించితిని.
నామది నీతఁడే మదుగునో బదులేమి చెప్పవలయునో యని
యాలోచించుచుంటిని. ఇంతలో బ్రాహ్మణకుమారా! యని
సంబోధించి నీశంకలకు నుత్తర మీయవలయునని భగవదా
జ్ఞకదా. నీవాంఛఁ బ్రశ్నింపుమనియె. మునీంద్రా! ధర్మములు
మాఱుచుండునని పెద్దలందురు. కలియుగమున నట్లు మార్పు
నొందరాదనియుఁ గొందఱందురు. మార్పునొందుట శాస్త్రవి
హితమేయైనచో వర్ణాశ్రమధర్మములు తోఁచినట్లెల్ల మార్ప
వచ్చునా? దీనికి శిష్యవాత్సల్యమున సమాధాన మిందు.
మఱియుఁ దోఁచినవాని విన్నవింతు నని యూరకుంటిని.

వత్సా! ధర్మవర్తనము ననుసరించియే యుగము లను విభాగము చేయఁబడినది. కలియుగమున ధర్మ మొకభాగముగ, నధర్మము మూఁడుభాగములుగ నుండుటంబట్టి జఘన్యయుగ మని పేరు పెట్టఁబడియె. కృత త్రేతా ద్వాపరములయందు మునులసంచారము గలిగి యుండెను. తపస్సు వ్యయించి లోకమున కుపకారముచేయుచు వారుండిరి. శాపభయమున వారిం గాంచిన నెల్లరు భీతిల్లుచుండిరి. వారు పరమశాంతధనులై ధర్మస్వరూపమును బోధించుచు నుండిరి. కలికాలమున మనుజులకు వారిపైఁ బ్రీతి తగ్గెను. అంతియగాక వేదదూషకులు పెక్కండ్రు ప్రబలిరి. లోకులు కొందఱు వారి ననుసరింపసాగిరి. అజ్ఞానులు జ్ఞానధనుల నిందింపసాగిరి. వీరు వారి నేమనఁజాలక పరిభవింపఁబడుచుండిరి. వేదములందువిశ్వాసము తగ్గుటయేకాక యవి పురుషప్రణీతములే యనువారు పెక్కుమందిగ నుండిరి. ఇఁక శాస్త్రములమాట చెప్పనేల? ఉపనిషత్తులుపన్యాసవేదికలందుఁ దోలుబొమ్మలపగిది నాడింపఁబడసాగెను. ఎవ్వరైనను వాని వినఁజదువ నర్హులే యగుచుండిరి. భగవద్గీతలమాట యిఁకనేటికి? మంచినీళ్లవలె నవి యుండెను. వానిం బఠింపను యోగ్యుఁ డెవ్వఁడనువిచారము శూన్యమయ్యెను. వేదాంతగోష్ఠి కధికారు లందఱు నయిరి. దుష్కార్యము లొనరించుచు నుపన్యసించునపు డుపనిషత్తుల నుదహరించుచుండిన లాభ మేమియుండును? ఆయుపన్యాసము ధనార్జనమునకే యగుచుండు ననక తప్పదుకదా. అట్టివేదాంతోపన్యాసకులే గౌరవ పాత్రులగుచుండిరి. వారిశిష్యులసంఖ్య దినదినాభివృద్ధినొందసాగెను. వైరాగ్యసంపద శూన్యమయ్యెను. శిష్యవిత్తాపహారకులే



సద్గురువులైరి. స్త్రీలు భర్తలయానతి లెక్కింపక తిరుగువారైరి. దేవతాప్రార్థనములు గౌరవార్థమయ్యెను. స్మృతులు ప్రతిక్షణము మార్పునొందింపవలయు ననుదురవస్థకుఁ బాల్పడెను. ఇఁక మును లాభూభాగమున నుండ నవకాశ మెట్లు కల్గును? కావుననే మును లాభాగమును వదలి హిమాలయమునకుఁ జేరిరి. ఇంక భారతభూమి వర్ణాశ్రమధర్మములు నిరంతరము తాఱుమాఱగుచుండును. మును లందుండ వెఱతురు. మాశిష్యులు కొందఱింకను బుణ్యభూధరముల నున్నవారు. వారు నింతకు వత్తురు. అనిపలికి యింక నేను బ్రశ్నింతునేమో యని యూహించి కాఁబోలు మాకిఁక నాహ్నికమునకు వేళ యైనదని పలుకుచుండఁగనే శ్యామసుందరునిదాపున నుంటిని.

### శ్వేతశిఖరి (ధవళగిరి.)

ఆమహాపురుషుఁడు నన్నుంజూచియుఁ జూడనట్లుండి క్షణకాలమున వేఱొకతావున నుండఁజేసెను. నేను బయనము చేయుచున్నట్లుండెనుగాని మార్గ మిదనికాని యిట్లు నడుచుచున్నాఁడ ననికాని యెఱుంగఁజాలనైతిని. పరవశముగనే పోవుచున్నాఁడనని నాకే తోఁచుచుండెను. ఆవ్యక్తి నిలువఁగా నానడక కనిలిచెను. నిలువంబడి యేల యిచ్చోటుచేరితిమి? ఇందేమేని విచిత్రముగలదా? అని యిట్లు మనసునఁ దర్కించుకొనుచుంటిని. నాలుగుప్రక్కలుకలయంగాంచితింగాని యించుకయు నేయూహకు నవకాశముగలుగకయుండెను. తూర్పుపడమర లివి యని దక్షిణభాగము లివి యనియుఁ దోఁపకుండెను. మనస్సు కలవిలపాటొందుటయేగాక విచారసాగరమునందు మునుంగుచుఁ దేలుచునుండెను. స్వామీ! యని పిలువను

గూడ నోరాడకుండెను. నాయిక్కట్టుల నాలోచించి కాంబోలు
ముందున్న మహాపురుషుఁడు వత్సా! ఈపర్వతమును జూడుమని
హస్తము నెత్తి కడు వచ్చెరువుగాఁ జూపెను. తూర్పో పడమర
యో తెలియదుగాని - యాకసమే యిది యనునూహను బుట్టిం
చునత్యున్నతశిఖరి కనఁబడియెను. ఆభూధర మంబరమే యనవ
లయునుగాని పర్వతమన నవకాశమే లేదు. సమీపమున
నున్నందున నించుక పర్వతమే యనునూహ కల్గునుగాని దూర
మునుండి వీక్షించినఁ గొండ యిది యని తోఁపదు. మంచు
సాంద్రముగా వ్యాపించుటయు నత్యున్నతముగానుండుటయు
వృక్షాదులు చక్షుర్గోచరములుగాకుండుటయు, జలధారలు
కనఁబడుచున్న నవి మంచుజాలనడుమఁ బ్రవహించుట నదు
లుగాఁ గనఁబడకుండుటయుఁ గారణములుగా నాపర్వతము
వ్యోమమే యనితోఁచును. ఈపర్వతమును జూడుమని శ్యామ
సుందరమూర్తి తెలుపుట నించుక పరిశీలింపఁగల్గించుచుండెను.
కొంతసేపటి కది పర్వతమని తోఁచెను. నడుమ నించుక వర్ణము
మారినజాడ కనఁబడఁగా నందు వృక్షములుగలవనియు మదికిఁ
దట్టెను. జలజలమని పాఱుజలధారలు తుహినశైల మనునూ
హను గల్గించెను. వెఱ్ఱివానివలెఁ గాంచుచుంటిని. నావి
భ్రాంతి నెఱింగి కాంబోలు శ్యామసుందరచక్రవర్తి వత్సా!
యని సంబోధించి యిట్లు పలికెను.

విభ్రాంతి నొందకుము. ఇదియు హిమాలయభాగమే.
ఇదొకశిఖరము. ఈభాగమును మానవులు శ్వేతగిరి
యందురు. పెద్ద లీనామము నొసర్చిరి. దానినే మానవులు
వాడుచుందురు. ధవళగిరి యనియుఁ గొందఱందురు. కాని



యిదొకశిఖరము. ఉన్నతము విశాలమునగుటఁ బర్వతమందురు.
దీనివాస్తవనామము కొందఱు మహర్షులకుఁ దెలియును. పుణ్య
శిఖరమని యెఱుంగుము. ఈశిఖరమున నప్పుడప్పుడు శంకరుఁ
డుమాదేవిం గూడి ప్రమథులు సేవింప నుండును. ఆసమయ
మున మహర్షులా పరమేశ్వరుం దర్శింప నరుగుదెంచి కృతకృ
త్యులై యనేకవిషయముల నాశంకరుఁడు తెలుప వినుచుం
దురు. ఇందొకచోట నొకవటవృక్షము గలదు. దానిమూలమున
ననే మహాదేవుఁడు కూరుచుండును. కావున నందలిపాషాణ
ములు శంకరపాదపంకజచిహ్నితము లగుటఁ బరమపావన
ము లని భావించి సర్వకాలము తద్దర్శనముచేసిపోవుట మునుల
కలవాటు. ఈపర్వతశిఖరమున నింకొకవిచిత్రము కనుపట్టును.
ఒక్కసారి కనంబడిన పావనస్థల మింకొకపర్యాయ మగపడదు.
ఋషుల కిది నివాసస్థలము. ఇందుండువా రాధివ్యాధిబాధితు
లు కారు. ద్వంద్వములు బాధింపఁజాలవు. మనుష్యుల కగమ్య
ములగుస్థలములు పెక్కులు గలవు. ఇందలిసత్వములు విచిత్ర
వృత్తిగలవి. వానినన్నింటిని దెలుప వలనుపడదు. ఈశిఖరంపు
టున్నతి సార్ధక్రోశద్వయాధికమని యెఱుంగుము. ఒక్కయాశ్ర
మమును గనుఁగొందువు. దానిం గాంచినపుడు భయమందఁ
గలవు. కాని నామాటను నమ్మి నిర్భయముగాఁ బ్రవేశింపుము.
నీకుం గనఁబడకయుండ నేనును వెంబడింతును. అందుండుజం
తువు లెవ్వరికి నపకారము చేయవు. సామాన్యులకుఁ గ్రూర
మృగములుగాఁ గనఁబడునుగాని జంతువులుమాత్రము కావు.
మును లట్టియాకారములఁ గనఁబడుదురు. సామాన్యులు చెంతఁ
జేరకుండుటయే యావేషములకు ఫలము. కావున నీ వా

యాశ్రమమును బ్రవేశించునపుడు భీతినొందక వేవేగ యరుగుము. నాయానతిని నేక్రూరమృగమైనను జెంతకు రా వెఱచును. విశ్వాసము నామాటయందుఁగలదా! అన్నంతన చేతులొగ్గి స్వామీ! క్రూరమృగము లన్నంతన గుండె చెదరుచున్నది. నాదృష్టికి శునకముకూడఁ గ్రూరమృగమే. దానిచూపునకే నామది కంపించుచుండును. కావున నట్టియిక్కట్టునకునన్ను గుఱిచేయక కాపాడుఁడు. మీపాదముల నాశ్రయించితిని. వేఱొకరిజోలి నాకేల? శాంతధనులగుమునులఁ జూడఁగోరెదను. అని ప్రార్థించుచు దీనత్వము మోమునం దోఁప నున్న నన్నుం గాంచి చిఱునవ్వు మాటలయందుఁ గలసియుండ నా బాలరూపుఁ డిట్లు పల్కెను.

బాలకా! మాఱుమాటలాడకుము. నాయానతి శిరసావహింపుము. నేను నీ చెంత గనఁబడుచుండును. నా వెంటవచ్చుచుండుము. ఇతరులు నన్నుం గాంచఁజాలరు. కాని నీపార్శ్వమున నున్న యట్లు నీవు కనుఁగొందువు ఇఁకనైన భయంపడవుకదా? అనఁగనే నామోము కలకలలాడెను. అట్లేని సింహవ్యాఘ్రసమూహాంతరమునఁ బోఁగలనని యంటిని. అంతలో నాశిఖరము నెక్కుచున్నయట్లు మదికిఁ దట్టెను. వడివడిగ నరుగుచుంటిమి. ఆమంచు పాషాణమువలెఁ గఠినమైయుండెను. కాని దానిపై నెట్లు పాదము లుంచి శీతబాధనొందక యుండ నుంటిమో నేను జెప్పఁజాలను. ముహూర్తమాత్రమున నత్యున్నతశిఖరోపాంత భాగమును జేరఁగల్గితిమి. ఆచోట వానరములు పలువిధములగు రంగులఁ గనఁబడియెను. కొన్నింటికి మోము లెఱ్ఱగనుండెను. కొన్నింటి వెనుకభాగము లెఱ్ఱరంగుగలిగియుండెను. మఱి



కొన్నింటిముఖములు నల్లరంగుగలిగియుండెను. దంతములు జీలకఱ్ఱపోఁచలవలె సన్నగనుండి తెల్లగనుండెను. బూడిదరంగుగల కోఁతులు కొన్ని కనఁబడియెను. వానిం జూచినంతన తొడలు కంపించుననుట నిక్కము. కాని యవి శాంతమూని యొండొంటితో నాడుకొనుచుఁ గిలకిలారావములు చేయుచుండెను. నావైపు కన్నెత్తియైనఁ జూడకుండెను.

మఱొకవంక మునిపక్షు లనఁబడు గబ్బిలములు కనఁబడియెను. వృక్షశాఖలనుండి తుహినజలబిందువులు స్రవించుచుండిన నవ్వాని వదలక తలక్రిందుగా వ్రేలాడుచు నిశ్శబ్దముగ నుండెను. వానింజూడఁగనే తలక్రిందుగా వ్రేలాడుచుఁ దపస్సొనరించిన శీఘ్రకాలమున ఫలించుననియు, శీతవాతాదులు బాధింపఁజాలవనియు నాకుఁ దోఁచెను. అది నిజమౌనో కాదో యెవ్వరెఱుంగుదురు. దివానిశము లవి యట్లే యుండునో క్షుత్తు తోఁచినప్పుడు సంచారముచేయునో యందలియాచార మెట్టిదో యెఱుంగఁజాలను. ఆగబ్బిలములు నేనంతకుముందుఁజూచినట్టివి కాక పెద్దకొంగలంతవిగ నుండెను. వర్ణము నీలము. నీలరక్తముగ నుండెను. తలయెత్తి వానిం గనుంగొనఁగా నవి యున్నతభూరుహశాఖల నాశ్రయించి వ్రేలాడుచుండుట చిన్నవిగాఁ గనఁబడి యచ్చెరువు గల్గించెనుగాని సమీపమందున్న నింక నెంతపెద్దవిగాఁ గనఁబడునో యెఱుంగఁజాలను. మఱొక ప్రక్కన మార్జాలములు పెక్కురంగులఁ జూపట్టెను. వాని వర్ణములు విచిత్రములు. నేనెన్నఁడును జూడక వినక యుండు నట్టివర్ణములు కలవి. సాధారణముగా వేటకుక్కలంతవి. పొడవుగాఁ గొన్నియుఁ, బొట్టివిగాఁ గొన్నియు నుండెను.

అందుఁ గొన్నివృక్షముల పెనుఁగొమ్మలపైఁ గూరుచుండియుండెను. కొన్నిపాషాణములపై నుండెను. కొమ్మలపైఁ బిల్లలతోఁ బిల్లులుండుట యప్పుడే నేఁ గాంచితిని. ఆకొమ్మలయందే యవి నివసించునట్లు నాయూహ. ఎఱ్ఱపిల్లులు చాలఁ బెద్దవి. వానిచూపులు భయముగొలుపును. నల్లపిల్లులు చూడఁజూడ వేడుకగా నుండెను. వానిం జూడఁగనే,

శ్లో. అరణిం కృష్ణమార్జారం చందనం సుమణిం ఘృతమ్,
తిలాన్ కృష్ణాజినం ఛాగం గృహే చైతాని రక్షయేత్.

అను పరాశరస్మృతిశ్లోకము స్మృతిగోచరమయ్యెను. ఒక్కదానిం గొనిపోయి పెంచిన బాగుగానుండుననియుఁ దోఁచెను. దానిబొచ్చు పొడవుగనుండెను. మంచుగురియుతావుల నట్లుండవలయునని భగవదిచ్ఛయేమో! చలిబాధ నాపుకొనుట కది వానికి సాయపడవలయుఁగదా. మచ్చలపిల్లులు మిగులఁ జిన్నవి. కాని దృఢతనములు. గున్నయేనుఁగునుం బోలియుండెను. పొడవు విశేషించి లేకలావుగలిగి క్రొవ్వినట్లుండెను. వానింగనినపుడు నాయొడలు కంపించెను. ఇట్టివనేకవిధములు గలవు. వానినన్నింటిని బేర్కొనఁజాలను.

కొలఁదిగ నున్నతివిశేషముగలుగు తావున నొకబిలము గనంబడియెను. శ్యామసుందరుఁడు పార్శ్వమునందుంటంబట్టి యేశంకలు లేక యందుఁ బ్రవేశింప సాహసించితి. ఇతరుల కగపడునో లేదో యెఱుంగఁగాని నాప్రక్కన నడచుచు నన్ను భీతిల్లవలదని హెచ్చరించుచు నడువుమని త్వరపెట్టుచుండెను. నిమ్నోన్నతములుగఁ దోఁచిన యాభాగమున నంధకారముగ



నుండుచోట వడివడిం జనంజాలక భీతిల్లుచునే యడుగులిడుచుంటినిగాని ధైర్యమూనఁజాలనైతిని. మహాపురుషుఁడుచెంత నుండఁగనే యిట్టులైతిని. ఇఁక నొంటరిగాఁ బోవఁగలనా. ఎట్లో నడచుచుంటిని. అంతలో నాకాలిక్రింద నొక బృహద్దారుశాఖ యుండినట్లయ్యె. రెండవకాలు తగ్గున నుండెను. శ్యామసుందరమూర్తి పక్కుననవ్వెను. నాయొడలు జల్లుమనియెను. వడఁకు తోఁచెను. నోటమాట వెడలదయ్యెను. ఏమో చెప్పఁబోయితిని. నీటిలో మునిఁగినవాఁడు పిలిచినశబ్దము దరినున్నవారికి వినఁబడనట్టులయ్యెను. ప్రయత్నించి మహాపురుషా! యనఁబూనితిని. కానియొక్కయక్షర మేనియు వినఁబడఁజేయఁజాలకపోయితిని. మహాపాయస్థితి నున్నవాఁడనని చెప్పనూహ నాకుఁదోఁచెను. ఏమిలాభము? ఒడలంతయుఁ జెమ్మటచేఁ దడిసిపోయెను మృత్యువాసన్నమగుతఱిఁ గలుగుచిహ్నములు తోఁచెను. తుదకు మాటాడఁజాలక కన్నీరు వదలితి. పకపకనవ్వుచు నాయార్తత్రాణపరాయణుఁడు వీఁపునఁ జేయిపెట్టి తట్టుచు వత్సా! భయపడితివా. మొదలనే చెప్పితినే. ఏల యిట్టిదురవస్థకుఁ బాలైతివి? ఇదె చూడుమని నిన్ను మ్రింగ నోరు తెఱచుకొని శిరస్సునెత్తి నాప్రక్కకు వంచు నాకొండచిలువ తలపైఁ దనపాదము నిడి త్రొక్కెను. అదియొకనిట్టూర్పువదలెను. ఆధ్వని పదియోజనముల దనుక వ్యాపించి యుండకుండునా? యని యే నాయూహ. అంతలో నామహానుభావుఁడు హుంకరించి రెండవప్రక్క నుండి యెత్తినతోఁకను గాలం ద్రొక్కెను. అప్పటియాపరమపురుషునిపాదములయంతరము రమారమి యిరువదిబాహువులంత యుండు ననుట యతిశయోక్తి కాదు. ముందడుగిడుము.

భీతివదలుము. అని నవ్వుల నెట్లో యడుగిడఁబోయి బోరగిలఁబడితిని. ఒకబాహువంత యెత్తునుండి యడుగుపెట్టఁబూనుట యవివేకము కాదా? అంతలో నాబాలమూర్తి లేవనెత్తి యెత్తుకొనిపోయెనేమో కాని నాకాభీతి యించుక తొలఁగునంతలో వెలుతురు కనఁబడియెను.

స్వామీ! ఏజంతువు బాధింపదంటివికదా. క్షణ మూరకుండిన మ్రింగియుండదా యని కన్నీరు వదలుచుఁ బలికితిని. మ్రింగునా యని నవ్వెను. పిల్లికిఁ జెలగాటయు నెలుకకుఁ బ్రాణసంకట మన్నట్లున్నదంటివి. ఇంచుకయుఁ గోప మూనక యాకరుణానిధి వత్సా! నీమది నిలుకడఁ గాంచ నెంచి యూరకుంటిని. లేకున్న దానిం గానరాకుండఁ జేసియుండనా యనియె. ఏమియుఁ బలుకలేక నమస్కరించితిని. దరహాసభాసురముఖసరసిజుండై యాపుండరీకాక్షుఁడు ముందైన భయంపడకుమని హెచ్చరించెను. స్వామీ! భయంపడకయుండఁజేయుభారము నీయదియే యంటిని.

శ్లో. అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్.

అన్నప్రతిజ్ఞ నే నమ్మితినంటిని. సత్యము సత్యము అను మాట లెందుండియో వినవచ్చెను. నాల్గుదిక్కులు కలయం జూచితిని. ఎవ్వరును గానరారైరి. బాలమూర్తి మాటలాడినట్టులుగాక దూరమునుండి వినవచ్చుజాడ కనఁబడెను. విచిత్రవృత్తాంత మిది భగవన్మాయయే యని తలంచితిని.

అంత నాశ్యామసుందరమూర్తి వత్సా! ముం దాశ్రమముగలదు. నే నితరాదృశ్యుఁడనై యుండునని ముందే తెల్పి



తిఁగదా. కొలఁదిదూరమునఁ గ్రూరమృగములుకనంబడు. వానిం గాంచి బెగడకుము. నేను వానిని దాఁటిపోవుదనుక నీచెంతనే యుండును. అవి మృగములుకావు. మహర్షులు. ఆరూపముల నితరులకుం గనంబడుదురు. ఇంచుకంతయు సంశయింపక పోవుచునే యుండుము. అనిపలుక స్వామీ! అవికనఁబడఁగనే నాచిత్తము భయరహితముగ నుండునోలేదో చెప్పఁజాలను. అవి కనఁబడకుండఁజేయుము. కనఁబడక తప్పనిచో భయములేకుండఁజేయుము. నాశక్తిని బరిశీలింపకుము. నే నుత్తరకుమారునకంటె ధీరుఁడను. నన్నుఁ బరీక్షింపవలయునా? నాశక్తి తమ రెఱుంగనిదియా? యని చేతులొగ్గి ప్రార్థింప నాపరంధాముఁడు నవ్వెను. బదులిడక నడుచుచుండు మనెను. అంతట నూరక యుండక యింతకుముం దాశ్రమమునకు నడువకయుండఁగనే చేర్చుచుంటిరికదా. ఇపు డేమి గ్రసాచారము నాకుఁ జాలదని నడిపించి భయపెట్టుచున్నవారో యెఱుంగనంటిని. ఆమాటకుమాత్రము బదు లీయఁబూని కాఁబోలు వత్సా! యని పిలిచి యీమునులదర్శించినఁగాని లాభములేదు. వారెల్లఁ దమభయంకరాకృతుల మాని నిన్నుఁ గరుణంజూతురు. కావుననే నడిపించుచున్నాఁడ నని పలుకుచు నడచుచుండెను. తద్దర్శనము చేయుచునే యరుగుచుంటిని.

కొన్నియడుగులుపెట్టితిమి. కుడిప్రక్క నొకలతామందిర మగపడియె. ఊరకుండక దానిని దాఁకితిని. లోపలనుండి రివ్వున బాణవేగమున నొకవ్యాఘ్రము వచ్చెను. అబ్బా! దాని వేగము, నాదము చెప్పనలవిగాదు. దంష్ట్రాకరాళవక్త్రము దెఱచుకొని నాపైకి రాసాగెను. నిక్కము చెప్పఁజాలనుగాని

మీఁది ప్రాణములు మీఁదనే పోయినవి. ప్రపంచము నాకు గోచరింపలేదు. ఆశ్రమముగాని తుదకు శ్యామసుందర మూర్తిగాని కనఁబడలేదు. మ్రాన్పడియుండఁగా నెవరో వీఁపు నిమిరినట్లు తోఁచెను. మఱొకక్షణమునకు నేనుండ నీకేమి భయ మనుమాట చెవిలోఁ జెప్పినట్లుండెను. ఎంతకాల మట్లుంటినో చెప్పఁజాలను. కన్నులు తెఱచితిని. శ్యామసుందరమూర్తి నాకు స్పష్టముగా మందహాసము ముఖారవిందము నలంకరింపఁ గనఁబడియె. ఇట్టి గతికిఁ బాల్పఱచితివి స్వామీ! యని విలపించితిని. కుమారా! మున్నే చెప్పితినిగదా. మునిసత్తముఁడు కాని వ్యాఘ్రిముకాదు. ఇంచుక పరిశీలింపుము. అనునంతలో మంత్రించినట్లు మునివరుఁడుగఁ దోఁచెను. ఆజానుబాహువు. శ్రవణమూలలంబమానజపమాలికాజాలుఁడు. కృపాతరంగితాంతఃకరణుఁడు. ఆమహర్షి నన్నుం గాంచి నవ్వి యేల యిట కరుదెంచితివని ప్రశ్నించెను. మహాత్ముల దర్శింప నరుదెంచితిని. నాపూర్వపుణ్యవిశేషమున మిముం గంటి నంటిని. మనుష్యుల కగమ్య మీచోటు. ఎట్లు కనుఁగొంటివనఁ బరమేశ్వరానుగ్రహమున నని బదులిచ్చితి. నవ్వుచు నింక ముందు ఘోరరూపులుగా నుండుమునులు గనఁబడుదురు. నీవు భయంపడకమానవు. ఈమూలికం గొని చనుము. సౌమ్యరూపములఁ గనఁబడుదురని యొకమూలిక నిచ్చెను. దానిని భక్తిమెయిఁ బరిగ్రహించి నమస్కరించి పావనమూర్తీ! తమనామధేయము వినఁ గుతూహల ముదయించెడిని. ఈకోరికం దీర్పుమా యని వేఁడితి. అట్టికోరికకలదా. నన్ను వ్యాఘ్రిపాదుఁ డందురు. అనఁగా నీయాశ్రమ మెవ్వరిదని ప్రశ్నించితిని. ఇది విశ్వామిత్రు నాశ్ర



మము. పూర్వ మీచోట దక్షిణామూర్తి యనుపేరు దాల్చి శంకరుఁడు తపమొనరించెను. ఇపుడు మే మెల్ల నిందున్నవారము. విశ్వామిత్రుఁ డిందు నియతిమై నున్నవాఁడు. ముందరుగుమని కనఁబడకపోయెను. అత్తఱి శ్యామసుందరమూర్తి పాడ కట్టెను. కంటివికదా మహాత్ముని! ఇంక సంశయ ముడిగి భీతి వాసి పొమ్ము. వలసినతఱి నన్ను స్మరింపుము. మ్రోలనుండెదనని యదృశ్యుఁడయ్యెను. ముందు నడువసాగితి. నాసంశయము. లెక్కింప నాయాదిశేషుఁడును సమర్థుఁడు కాఁడు. అట్లే పోవఁగా నొక్కచో వివిధమృగములు కనఁబడియెను. క్షణమాత్రమున నారూపములు కూడ మునిరూపములుగఁ దోఁచెను. కాని వారు నాతో మాటలాడక నియతిమైనుండిరి. వారున్నతావు మీఱి కొన్ని బాహువులదూర మరిగితిని.

### విశ్వామిత్రు నాశ్రమము.

అందొక రమ్యపర్ణశాల కనంబడియె. పర్ణముల నాచ్ఛాదింపఁబడినదియే కాని దానినిండ లతావిశేషము లల్లిబిల్లిగ నల్లుకొనియుండెను. కావున నది లతాగృహమే యనందగి యుండెను. దానియందము వర్ణింపఁదగినదియే. లతలనిండఁ బుష్పములు పఱచినట్లుండెను. భృంగము లందందుఁ దిరుగుచుండెను. నానావర్ణప్రసూనము లందుఁ గనంబడియెను. ఫలములు మాత్రము వానియందుఁ గానరాలేదు. ద్రాక్షాఫలము లుండినఁ దిని చూతమనియే నాయూహ. కాని కానరాకుండుట వానిలోపమే గాని నాయపరాధముగాదు. వానిం జూచుచు నిలుచుంటిని. ఒకవటువు తాటియాకులపుస్తకమును జేఁదాల్చి వచ్చి రమ్మురమ్మని పిలుచుకొనిపోయెను. ఆబాలకు మోమున

శాంతరసము నటించుచున్నట్లుండెను. బ్రహ్మతేజస్సు వెలుఁగుచుండెను. కడుంగడుం జిన్నవాఁడు. పదియేండ్లుండు నని నాయూహ. ఎవ్వరిందుండువారని ప్రశ్నించితిని. ఇంతకుముందే తెలిసికొంటివికదా. మరల నేల ప్రశ్నింతువు? వా రసత్యము పలుకువా రనుకొంటివా? యని నవ్వెను. ఆసంగతి నీబాలుఁ డెట్లెఱింగియుండు నను సంశయము తోఁచెను. మది నిలువనందున మునివర్యా! నీ కెట్లు తెలిసినది? దయయుంచి తెలుపుమా యని బతిమాలితిని. యోగమహిమమున అనియె. మీ రేమి చదువుచున్నవారను నాప్రశ్నమునకు వేదములనని బదులు వచ్చెను. యోగశాస్త్రపాఠమైనదా యనియుఁ బ్రశ్నించితిని. యోగశాస్త్రపాఠమా! క్రొత్తమాటవింటినని యతఁడు నవ్వెను. యోగశాస్త్రపాఠ మననచ్చెరు వేలయని యడిగితిని. యోగాభ్యాస మనవలయు ననియె. మా దేశమున యోగోపన్యాసము లిచ్చుచుందురు. కావున నడిగితి నంటిని. ఆర్యా! యోగము నభ్యసించువా రుపన్యసింపఁజాలరు. దానివిధ మెఱుంగుట సులభము. దాని నభ్యసించుటకే చిరకాలముపట్టును. ఉపన్యాసము లిచ్చువారు యోగులని మీ రెఱుంగుదురా యనఁగా వారి యుపన్యాసములనుమాత్రము వింటిని. చక్కఁగా మాటలాడుదురు. లోకులను మెప్పింతురు. అను నామాటలకు వారికి యోగసిద్ధియైనదని మీకుఁ దెలియు టెట్లని వటుమహాశయుఁడు ప్రశ్నించెను. వారికి సిద్ధియైనదో లేదో మీ కెట్లు తెలియ శక్యమగును? అంటిని. ఖేచరులుగా వారరుగుదురా యనియె. నాకపు డాశ్చర్య మొదవ, మీరన్నదాని కర్థమే మంటిని. వియద్వీథిం బోవు శక్తిగలదా యని దానియర్థమనియె. ధూమశకట



మునసే వారు పోవుదురు. మే మెఱింగినంతదనుక నట్టివారు దయచేయఁగా గమనాగమనములకు వ్యయమునకై ద్రవ్య మిచ్చుటయుఁ గలదంటిని. పక్కున నవ్వి, యట్టివారికి యోగ సూత్రములమాటలు మాత్రమే తెలియునుగాని తదనుభవ ముండదు. వారితత్త్వ మెఱుంగక యందఱు మోసపోవుదురు. వా రెవ్వరికైన యోగము నభ్యసించునట్టిపద్ధతుల నేర్పినారా యన నాపాపమునకు వారొడిగట్టలేదని పల్కితిని.

ఆవటువంతట మఱేమియు మాటలాడక నన్నా యాశ్రమములోనికిం దీసికొనిపోయి యొక్కచో వ్యాఘ్రాసనమున నాసీనుఁడై జపించుమునివరుం జూపి సమాధి చాలించుసమయమువఱకు నిందే యుండుమని తనవలయుతావున కరిగెను. నేను గూరుచుండక నిలిచియేయుంటిని. అత్తఱి శ్యామసుందరునియాకృతి నాకగపడకుండెను. కాని కన్నులఁగట్టిన ట్లున్నతదాకారమును గనుచున్నట్లే యుండెను. నాతో మాటలాడుచున్నట్లే యుండెను. ముహూర్తమాత్ర మట్లు నిలిచియుండఁగా నాముని మెల్లన శ్వాసమువిడిచెను. సమాధిఁ జాలించు సమయ మిదే కాఁబోలు నని తలంచుచు నేమిమాటలాడవలయునో యని సంశయించుచు వేచియుంటిని మఱొకక్షణకాలమునకు నేత్రముల నించుక విప్పినజాడ కనఁబడియెను. దేహమును సవరించుకొని నమస్కరింప సిద్ధపడితిని. నిట్టూర్పు వదలి కన్నులఁ దెఱచెను. జపమాల చెవియందే వ్రేలాడుచుండెను. జపమాలిక చేతఁబూనక యేమిచేయుచున్నారో యనుశంక కలిగెను. ఇంతలో నాముని యాచమించెను. నావైపు దృష్టిని వ్యాపింపఁజేసెను. గోత్రమును నామము నుచ్చరించి నమస్క-

లించితి. దీక్షానామమునే యుచ్చరించితిని. తేవగనే సంజ్ఞచేఁ గూరుచుండ నియోగించెను. పాదతలములను వస్త్రమున నాచ్ఛాదించియే కూరుచుంటిని. దోసిలొగ్గియే యుంటిని. ఏల వచ్చితివని వారు ప్రశ్నించిరి. యుష్మత్పాదదర్శనార్థమని బదులిడితి. ముసిముసి నవ్వులతో నీరాక నెఱుంగుదును. అశక్యకార్యమునకుం బూనితివి. భగవత్కరుణకుం బాత్ర మీకాలము కాదు. కొంతకాలము జరిగిన నది వచ్చుననిరి. మహాత్మా! నాకర్థము కాలేదు. మూఢుఁడ నగునాకు వివరించి చెప్పుమా యని వేఁడితిని. హాసము పలుకులం గలిసియుండ నిట్లనిరి.

భగవత్సాహాయ్యముగలకాలములు కృతత్రేతాద్వాపరము లనఁబడును. ధర్మమునకు హాని వాటిల్లుకాలము కలియుగ మనంబడును. ఇది కలికాలము కావున భగవత్కరుణకుఁ బాత్రమగుకాల మిదికాదు. భగవంతుని యనుగ్రహము చాల స్వల్పముగ నుండును. ధర్మము నామమాత్రముగ నుండును. వర్ణాశ్రమములయాచారములు వాఙ్మాత్రములుగ నుండును. ఆచరణమునకంటె విరుద్ధముగ వాక్కులుండును. ఇది కలికాల స్వభావము. అనుటయు మరలఁ బ్రశ్నింప నేమియుఁ దోఁపనందునఁ జేతులు జోడించి స్వామీ! తమనామధేయ మెఱుంగఁ గోరుచున్నాఁడ నంటిని. వారు మౌన మూనియుండిరి కాని ముఖమునఁ గ్రోధచిహ్నము లేవియుఁ గనఁబడకయుండెను. ఇంతలో నొకముని యరుదెంచి వత్సా! శ్రీరామావతారమునకు నాధారభూతుఁడై మూఁడులోకములఁ దనతపశ్శక్తి వణఁకు నట్లుజేసి బ్రహ్మర్షిత్వమందిన విశ్వామిత్రమహర్షి యని యెఱుంగుమనిరి. ఆమాటలు విన్నయంతనే నాయానందమునకుఁ బరి



మితిలేకుండెను. పులకాంచితసర్వాంగుఁడ నైతిని. మరల నమస్కరించి నేఁటికి నాజన్మము పవిత్రమయ్యెను. ధన్యతముఁడ నైతిని. నామనోరథములు ఫలించెను. ఆశ్రితకల్పవృక్షము లనందగుమిమ్ము దర్శింపనోచితిని. రామాయణమును సమగ్రముగాఁ బఠించితి. చాల శ్రమించి తెనిఁగించితిని. చాలపురాణములఁ బఠించితి. భవన్మహిమ మపారము. త్రిశంకుచరిత్రమున మీయఖండతపోమహిమము నుతింప శక్యమగునా. ఇతరుల కట్టిమహత్త్వముకలదా. వసిష్ఠునిచేతనే బ్రహ్మర్షివైతివని యనిపించినమహానుభావుఁడవు. నిరుపమానతపోరాశివి. ధన్యులనుగా నాశ్రితుల నొనరించుకరుణాళుఁడవు. భవన్మహిమము నెఱుంగ నాతరంబె. అని ప్రార్థించితిని.

మౌన మూని కొన్నినిమేషములుండి వత్సా! సీతాకల్యాణానంతరమే నాపని నిర్వర్తించితినని భారతభూమినివదలి యిట కరుదెంచితిని. తపస్సుచేయుచున్నవాఁడ. నీ విందున్న మమ్మెఱుంగుట భగవత్కరుణచేతనే. ద్వాపరయుగంబున నొక్కపర్యాయ ముద్ధవునిజూడ నరుదెంచితిమి. ద్వారకానగర సమీపమున రైవతాద్రియందు వేంచేసియున్నగోపాలబాలుని దర్శించి యుద్ధవునిం గలిసికొని కొన్నిదినములుండి మరలి వచ్చితిమి. కలియుగాంతమున మరల రాఁగల్గుదుము. వినఁగోరు విషయ మున్నఁ దెల్పుము. అనుటయు స్వామీ! యోగవిద్య భారతభూమి నెలకొనియుండెనని పెద్దలందురు. ఇపు డాయోగవిద్య యుపన్యాసములయం దూఁగులాడుచున్నది. అది నశింపకయుండుమార్గ మెయ్యది? దానివివరింపవే యని యభ్యర్థించితిని. ఈనాప్రశ్నమున కామునిచంద్రుఁడు కాంచినయా

నందమపారము. ధ్యానమూనియుండి యిట్లు పలికెను. భారతభూమి యోగవిద్య నశింపదు. కాశ్యుత్తరప్రదేశముల నది పాదుకొనియుండు. దాని నభ్యసించువా రుందురు. వారి ప్రఖ్యాతి యంతట నల్లుకొనదు. కాని వారు శిష్యుల కుపదేశించి బీజనాశము గాకయుండఁజేయుదురు. ఇది మది నిల్పుము. యోగవిద్య నభ్యసించువారు లోకులకుం దమప్రయత్నమును జాటరు. కీర్తింగోరువా రుపన్యసింతురు. వారి కది తెలియదని యెఱుంగుము. అభ్యాసమున లేనియోగవిద్య యేఫలము నీయఁజాలదు. కలికాలము గావునఁ గుక్షింభరులై కొందఱును, విఖ్యాతింగోరి కొందఱును పాతంజలయోగసూత్రాదులఁ బఠించి దాని నెల్లరకుం దెల్పుచుఁ బండితులమని విఱ్ఱవీఁగుచుందురు. శిష్యులకు నేర్పఁజాలరు. సూత్రముల కర్థము చెప్పుట కందఱు సమర్థులే యగుదురు. దాని నభ్యసించి యభ్యసింపఁజేసి దాని వెలయించువా రరుదు. అట్టివారుండినను వారి నితరులు గౌరవింపరు. అదియే మంచిదని వారు భావింతురు. కొన్ని విషయములఁ దెల్పెదము. ఆలకింపుము.

యోగమనునది మనశ్శక్తిని వృద్ధిచేయునది. మన స్సతి చంచలము. దానికన్న విద్యుల్లత స్థిరమని నమ్మవచ్చును. ఏ ప్రయత్నమున నది నిలుకడం గాంచదు. యోగసాధనముననే యది నిలుకడం గాంచవలయును. అదియు బహుజన్మముల నభ్యసించినఁగాని కలుగదు. సర్వభూతదయాపరుఁ డగువానికే దానియం దభిరుచికల్గును. వానిదృష్టి స్వార్థపరత నొందదు. తనమనశ్శక్తి యెల్లర కుపయోగించునదిగా నుండవలయునని యాతఁడు సంకల్పించును. తనకని కాని మఱికొందఱకని కాని



వానిభావ ముండదు. సర్వభూతక్షేమమును గోరుచు నాతఁడద్దాని నభ్యసించును. అప్పుడే యది వానికి ఫలించును. కామక్రోధాదులు తమంతన తొలఁగిపోవును. భగవత్సాన్నిధ్యమున నవి యుండఁజాలవుకదా. జనసంగము మాని యతఁడు తన పట్టుదల మానక యోగము నభ్యసించును. వానిదృష్టికిఁ ద్రిలోకములు స్పష్టములుగాఁ దోఁచును. అంతటి యభ్యాసము కలిగినఁగాని మనస్సు నివాతదీపమువలెఁ గనఁబడదు. కొందఱు యోగసిద్ధులంబొందుదురు. వారున్నతసోపానము నెక్కఁజాలరు. యోగసిద్ధులుగల్గుట ప్రథమసోపానము నెక్కినవానికే. అప్పుడు ఫలాపేక్ష లేదేని యతఁడు యోగి యనంబడును. ఎన్నియో యంతరాయములు పొసఁగును. ఎందఱో విఘ్నములఁ గల్పింతురు. అన్నింటిని గడచినఁగాని కృతకృత్యుఁడు కాఁజాలఁడు. కావున నీ కిష్టముకలదేని దానికిం బ్రయత్నింపుము. అనిపలికి కన్నులుమూసికొని క్షణమాత్రముండి కన్నులు తెఱచి వత్సా! ఈజన్మమున నీ కది ఫలింపదు. ప్రయత్నము చేయుచున్నాఁడవు కాని యింకొకజన్మము దానికి వలయును. ఇపు డుపాసించు దేవత నీయందు దయగలిగియున్నది. తదనుగ్రహముననే నీకు నుపాసించుపద్ధతులు సులభములుగ నున్నవి తోఁచినవి. మంత్రము పలుసారులు జపించుట చాలదని నీవు సిద్ధాంతము చేసికొని తొమ్మిదివత్సరము లైనదికదా. జపకాలమునఁ జిత్త మిష్టదేవతాపాదారవిందములయందే నిలుకడఁ గాంచవలయునను నీనిశ్చితమే న్యాయ్యము. అది యితరులు నీకుం దెల్పలేదు. నీయంతన దాని నెఱింగితివి. అదియే యిష్టదేవతాకరుణాఫలమని నమ్ముము. ఇఁక నియమములు పాటింపు

వలదు. అది ప్రథమసోపానమువంటిది. తొలుదొలుత నియమములఁ బాటింపవలయు. మనస్సు నిలుకడఁ గాంచ నది యొక యుపాయమగును. ఉపాసకుఁడు క్రమముగాఁ దొలుత ననుష్ఠింపఁదగునియమముల వదలుచు వానియం దేదిసారమో దానినే యభ్యసింపవలయును. అట్లుగాక మొదటినియమములనే సర్వదా పూని యాచరించునేని వాఁడు ప్రథమసోపానమందే యుండును. వత్సా! చంచలాత్ములకొఱకుఁ బ్రధానముగా యోగవిద్య చెప్పఁబడినది. తొలుదొలుతనే నిశ్చలమనస్కులుగాఁ గొందఱుందురు. వారు పూర్వజన్మమున యోగాభ్యాసముచేసినవారే యని నిశ్చయింపవలయును. కొందఱు యోగము బూటకమందురు. వారు నిక్కముగా నలసులు, మందబుద్ధులు, వంచకులు నగుదురు. వారి నమ్మి మోసపోవరాదు. యోగము నభ్యసించినఁగాని స్థిరత్వమును మనస్సు గాంచదు. అది కుదిరినఁగాని భగవత్కరుణకుఁ బాత్రుఁ డెవ్వఁడును గాఁడు. ఆమీఁదఁగాని తరణోపాయము లేదు. కావున జపమాలికను ద్రిప్పుచు నితరవిషయముల మనస్సును వ్యాపింపఁజేసిన నించుకంతయు లాభము లేదు. నీ వట్లుచేయక మానితివని యెఱుంగుదు. ఐన నిదియే చాలదు. ఇంకను బ్రయత్నింపుము. ఇష్టదేవతయే మంచిమార్గము తోఁచునట్లు చేయును. ఇపు డీవిషయమున నీకుం దెలుపఁదగిన దింతియే. యోగశాస్త్రపుస్తకములఁ జక్కఁగాఁ బరిశీలించుట లాభకారి కాదు. అంతకంటెఁ దా నెఱింగినదాని నభ్యసించిన లాభమని తలంపుము. ఇంక నేమి వినఁగోరెదవు?



అనునపుడు నాయొడలు నాయధీనమందు లేదు. పరవశముగ నుండెను. ఎట్లో ప్రయత్నించి యిట్లు ప్రశ్నించితిని. మహాత్మా! మీ రాచరింపనినియమములు, మీరు పడనికష్టములు, మీరుపొందనిలాభములు లేవని నే నెఱుంగుదును. మీయుపదేశము సకలవేదవేదాంతశాస్త్రసారము. ఈయుపదేశైకభాగలవము గ్రహించి దాని ననుసరించిన ముక్తి కరతలామలకము. మిమ్ము దర్శించితిని. ఒక్కసంశయము బాధించెడిని. పంచమజాతి మాంసాహారమును మానినంతన బ్రాహ్మణుఁ డగునని యిపుడు కొందఱనుచున్నవారు. సాధ్యమా? ఈప్రశ్నము నితరుల నడిగిన లాభము లేదు. క్షత్రియజాతిజన్మించి బ్రహ్మర్షిపట్టమందిన మహానుభావులరు. కాన మిమ్మే ప్రశ్నించెద. నాయీశంకం దీర్పుఁడీ యని వేడితి. నావేడికోలు నంగీకరించి విశ్వామిత్రుఁ డిట్లుపదేశించెను. బాలకా! లోక మిపుడు కలిమహత్త్వమున వ్యాకులమైనది. వర్ణాశ్రమధర్మములు మాఱును. నామమాత్రములుగ నుండును. స్మృతులను గల్పింతురు. ప్రాచీనస్మృతులు వ్యర్థములందురు. మమ్ముదాహరణముగఁ గైకొందురు. మేమెల్లల యుత్తమజాతికి రాఁగూడదందురు. ఈవిషయ మెఱింగియే వ్యాసమహర్షి కలిధర్మములను గలికాలప్రవృత్తులను బురాణములయందు వివరించెను. దివ్యదృష్టి నెఱింగియే పురాణములయందుఁ దెల్పిరి. వానినెల్ల నమ్మువారరుదుగ నుందురు. *అందుఁ గొన్నింటినిం దెల్పెద. ఆరీతి నిపుడున్నదో ప్రవృత్తి

---

కలివిచిత్రములు.

కూర్మపురాణము. ౨౭ అధ్యాయము.

శ్లో. అధార్మికా అనాచారా మహాకోపాల్పతేజసః, అనృతం బ్రువతే

వేఱువిధముగ నున్నదో నీవేయూహించుకొనుము. ఈపేర్కొనంబడు పురాణేతిహాసములయం దతీంద్రియజ్ఞులు తెల్పినమహా విషయములు గలవు. అవియెల్లఁగలియుగమున సాగకమానవు. క్రమక్రమముగా నివన్నియు ననుభవమునకు వచ్చును. ఇఁక విచారించినలాభము లేదు. జఘన్యయుగమునజఘన్యాచారములు సాగకుండమానునా. కావున వేదశాస్త్రములనమ్మువాఁ రరుదుగ నుండుకాల మిది యని యెఱుంగుము. ఇఁక నీచజాతిమానవుఁ డుత్తమజాతి కేలరాఁగూడదో యన్నప్రశ్నమునకునుత్తరమును వినుము. విప్రక్షత్రియజాతులకు రెండింటికి సమీపస్థితి కలదు. అనఁగా యజ్ఞాదులయందేమిస్మార్తాచారములయందేమి మిక్కిలి

---

లుబ్ధాస్తీక్ష్ణ్యైతామసజాః ప్రజాః. ౩. దురిష్టైర్దురధీతైశ్చ దురాచారైర్దురాగమైః, విప్రాణాం కర్మదోషైశ్చ ప్రజానాం జాయతే భయం. ౪. నాధీయంతే కలౌ వేదాన్న యజంతి ద్విజాతయః, యజన్త్యన్యాయతో దేవాన్వతంత్యేవాల్పబుద్ధయః. ౫. శూద్రాణామత్రయోనౌ తు సంబంధోబ్రాహ్మణైస్సహ, భవిష్యతి కలౌ తస్మింశ్చయనాసనభోజనైః. ౬. నప్రామాణ్యంశ్రుతేరస్తి నృణాం చాధర్మసేవనాత్, స్నానం దానం జపో హోమో దేవతానాం తథార్చనం. ౮. అన్యాని చైవ కర్మాణి న కుర్వంతి ద్విజాతయః, వినిందంతి మహాదేవం బ్రహ్మాణం పురుషోత్తమమ్. ౯. స్వధర్మే హి రుచిర్నైవ బ్రాహ్మణానాం కలౌ యుగే, కుశీలదర్పపాషండైర్వృథారూపైస్సమావృతః. ౧౧. బహుయాజనకో లోకోభవిష్యతి పరస్పరం, అట్టశూలా జనపదాశ్శిరశూలాశ్చతుష్పథాః. ౧౨. ప్రమదాః కేశశూలిన్యో భవిష్యంతి కలౌ యుగే, శుక్లదంతా మితాక్షాశ్చ ముండాః కాషాయవాసినః. ౧౩. శూద్రధర్మం చరిష్యంతి యుగాంతే సముపస్థితే, సత్సుబాధాః కరిష్యంతి బకవైడాలవృత్తినః. ౧౪.



సాహచర్యము కలదు. తపస్సే రెండుజాతులకు సామాన్యధర్మము. ఉపనయనాదికాలము లించుకభేదముగా సమానములుగనుండును. కావునఁ దపోబలమున క్షత్రియుఁడు విప్రుఁడు కానోపు. అట్లే క్షత్రియవైశ్యులకు సాహచర్యము కలదు. వైశ్యుఁడు తపోబలమున రాజర్షి కానోపు. శూద్రజాతికి వేదపఠనాదులుక్తములు గావు. ఏలన వారియందు మునులకు దేవతలకుఁ గృప లేక కాదు. వారు చేయఁదగినపని వేఱు. ఆపనియందే వారికిఁ బుణ్యము నార్జించుపద్ధతులు చెప్పఁబడినవి. పౌండరీకాదిమహాక్రతువులు చేయుబ్రాహ్మణున కేఫలమో ఖలయజ్ఞము (కళ్లమున ధాన్యదానము యాచకులకుఁ జేయుట) నొనర్చిన శూద్రజాతి కాఫలము గల్గును. వేదపఠన మక్కఱలేకయే సర్వకర్మములు చేయునధికారము దానివలన సంపూర్ణఫలము వారికిం గల్గుననియు విధింపఁబడినది. కావున నొక్కజాతి

---

* బ్రహ్మపురాణము. ౧౨౩ అధ్యాయము.

అక్షత్రియాశ్చ రాజానో విప్రాశ్శూద్రోపజీవినః, శూద్రాశ్చ బ్రాహ్మణాచారా భవిష్యంతి యుగక్షయే. ౫. శ్రోత్రియాః కాండపృష్ఠాశ్చ నిష్కర్మాణి హవీంషి చ, ఏకపంక్త్యామశిష్యంతి యుగాంతే మునిసత్తమాః. ౬. అశిష్టవంతో ఽర్థపరా నరా మద్యామిషప్రియాః, మిత్రభార్యాం భజిష్యంతి యుగాంతే పురుషాధమాః. ౭. రాజవృత్తిస్థితాశ్చౌరా రాజానశ్చౌరశీలినః, భృత్యా హ్యనిర్దిష్టభుజో భవిష్యంతి యుగక్షయే. ౮. ధనాని శ్లాఘనీయాని సతాం వృత్తమపూజితం, అకుత్సనా చ పతితే భవిష్యంతి యుగక్షయే. ౯. అట్టశూలా జనపదాశ్శివశూలాశ్చతుష్పథాః ప్రమదాః, కేశశూలాశ్చ భవిష్యంతి యుగక్షయే. ౧౧. సర్వే బ్రహ్మవదిష్యంతి ద్విజా వాజసనేయికాః, శూద్రాభావాదినశ్చైవ బ్రాహ్మణాశ్చాన్త్యవాసినః. ౧౨. శుక్ల

యింకొకజాతిగా మార్పునొందుట యశాస్త్రము. మే ముత్త మజాతివారమేల కాఁగూడదని వాదించు టుత్తమపద్ధతి కాదు. జాతికిమాత్రమే మర్యాద లేదు. మనుష్యుని ప్రవర్తనము ననుసరించి మర్యాద కలదు. కావున నితరజాతిని గోరుట తనజాతి న్యూనమని భావించియే కదా. అదిన్యాయము కాదు. తనజాతియందుండియే భగవత్కరుణకుఁ బాత్రుఁడు కావచ్చును. తనజాతియందు భగవంతునకు ద్వేషమని తలంచుట యుచితము

---

దంతా జితాక్షాశ్చ ముండాః కాషాయవాససః, శూద్రా ధర్మం వదిష్యంతి శాఠ్యబుధ్ధ్యోపజీవినః. ౧౩. శ్వాపదప్రచురత్వం చ గవాం చైవ పరిక్షయః, సాధూనాం పరివృత్తిశ్చ విద్యాదంతగతే యుగే. ౧౪. అంత్యామధ్యే నివత్స్యంతి మధ్యాశ్చాంతనివాసినః, నిర్హ్రీకాశ్చ ప్రజాస్సర్వా నష్టాస్తత్ర యుగక్షయే. ౧౫. తపోయజ్ఞఫలానాంచ విక్రేతారో ద్విజోత్తమాః, ఋతవో విపరీతాశ్చ భవిష్యంతి యుగక్షయే. ౧౬. తథా ద్విహాయనా దమ్యాః కలాలాంగలధారిణః, చిత్రవర్షీ చ పర్జన్యో యుగే క్షీణే భవిష్యతి. ౧౭. సౌకుమార్యే తథా రూపే రత్నే చోపక్షయం గతే, భవిష్యంతి యుగస్యాంతే నార్యః కేశైరలంకృతాః. ౨౨. కుశీలానార్యభూయిష్ఠా వృథారూపసమన్వితాః, పురుషాల్పం బహుస్త్రీకం తద్యుగాంతస్య లక్షణమ్. ౨౪. అఫలాని చ సస్యాని తరుణా వృద్ధశీలినః, అశీలాస్సుఖినో లోకే భవిష్యంతి యుగక్షయే. ౨౬. వర్షాసు పరుషా వాతా నీచాశ్శర్కరవర్షిణః సందిగ్ధః పరలోకశ్చ భవిష్యంతి యుగక్షయే. ౨౭. అశాస్త్రవిహితో యజ్ఞ ఏవమేవ భవిష్యతి, అప్రమాణం కరిష్యంతి నరాః పండితమానినః. ౩౧. శాస్త్రోక్తస్యాప్రవక్తారో భవిష్యంతి న సంశయః, సర్వస్సర్వం విజానాతి వృద్ధాననుపసేవ్య వై. ౩౨. నృకశ్చిదకవిర్నామ యుగాంతే సముపస్థితే, నక్షత్రాణి వియోగాని న కర్తస్థాద్విజాతయః. ౩౩. భిక్షాం బలిమదత్వా చ



కాదు. భగవంతునకు సర్వజాతులయందు సమానప్రేమము కలదు. దానిని ద్రోసిపుచ్చుటొకయపరాధము. ప్రతిజాతికి భగవత్కరుణను పడయఁగోరునధికారము కలదు. మనస్సు పరిశుద్ధముగా నుంచుకొనునధికార మెల్లజాతులకుం గలదు. అదియుత్తమజాతులకు మాత్రమేకలదని యేపురాణములుతెల్పవు. జా

---

భోక్ష్యంతి పురుషాస్స్వయం, వంచయిత్వా పతీన్ సుప్తాన్ గమిష్యంతి స్త్రియోఽన్యతః. ౯౦.

మహాభారతారణ్యపర్వము. ౧౮౮ అధ్యాయము.

బ్రాహ్మణాశ్శూద్రకర్మాణస్తథా శూద్రా ధనార్జకాః. ౩౧. క్షత్రధర్మేణ చాప్యత్ర వర్తయంతి గతే యుగే, నివృత్తయజ్ఞస్వాధ్యాయా పిండోదకవివర్జితాః. ౩౨. బ్రాహ్మణాస్సర్వభక్షాశ్చ భవిష్యంతి కలౌయుగే, అజపా బ్రాహ్మణాస్తాత శూద్రా జపపరాయణాః. ౩౩. విపరీతే తదా లోకే పూర్వరూపం క్షయస్య తత్, బహవో మ్లేచ్ఛరాజానః పృథివ్యాం మనుజాధిప. ౩౪. మృషానుశాసినః పాపా మృషావాదపరాయణాః, ఆంధ్రాశ్శకాః పుళిందాశ్చ యవనాశ్చ నరాధిపాః. ౩౫. కాంభోజా బాహ్లికాశ్శూరా స్తథాభీరా నరోత్తమ, న తదా బ్రాహ్మణః కశ్చిత్స్వధర్మముపజీవతి. ౩౬. క్షత్రియాశ్చాపి వైశ్యాశ్చ వికర్మస్థా నరాధిప, అల్పాయుషస్స్వల్పబలాస్స్వల్పవీర్యపరాక్రమాః. ౩౭. అల్పదేహా అల్పసారాస్తథా సత్యాః ప్రభాషిణః, బహుశూన్యా జనపదా మృగవ్యాళావృతా దిశః. ౩౮. యుగాంతే సమనుప్రాప్తే వృథా చ బ్రహ్మవాదినః,భోవాదినస్తథా శూద్రా బ్రాహ్మణాశ్చార్యవాదినః. ౩౯. మునిచ్ఛద్మాకృతిచ్ఛన్నా వాణిజ్యముపజీవినః, మిథ్యాచ నఖరోమాణి ధారయంతి తథా ద్విజాః. ౪౭. అర్థలోభాన్నరవ్యాఘ్ర తథాచ బ్రహ్మచారిణః, ఆశ్రమేషు వృథాచారాః పానపా గురుతల్పగాః. ౪౮. ఐహలౌకిక మీహంతే మాంసశోణితవర్ధనం బహుపాపం

తియందుత్తమమధ్యమాధమతారతమ్యము లేదు. దానికిం జేరిన వారి ప్రవర్తననుననుసరించి యది యుండును. ఒక్కొక్కజాతి కొక్కొక్కధర్మము ప్రధానమని భగవంతుఁడు లోకప్రవృత్తి నిమిత్తము శాసించెను. దానిని వదలుట భగవదాజ్ఞను శిరసా వహింపక త్రోసివేసినట్లగును. అదిమహాపాపకార్యము. ప్రతిక్షణమున జాతులను మార్చునధికారము సామాన్యమానవులకు లేదు. భగవంతునకే కలదు. ఆలోచించియే పరమేశ్వరుఁ డొనరించెను. వానిని మార్చిన సంకరమగుటయే కాని తత్ఫలము

దసంకీర్ణాః పరాన్నగుణవాదినః. ౧౫. ధర్మస్య బలహానిస్స్యాదధర్మశ్చ బలీతథా, అల్పాయుషో దరిద్రాశ్చ ధర్మిష్ఠా మానవాస్తథా. ౧౬. అధర్మిష్ఠైరుపాయైశ్చ ప్రజా వ్యవహరంత్యుత, సంచయేన తథాల్పేన భవంత్యాఢ్యామదాన్వితాః. ౧౭. ధనం విశ్వాసతోన్యస్తం మిథో భూయిష్ఠశో నరాః, హర్తుం వ్యవసితా రాజన్ పాపాచారసమన్వితాః. ౧౮. నైతదస్తీతి మనుజా వర్తంతే నిరపత్రపాః పురుషాదాని సత్వాని పక్షిణోఽథ మృగాస్తథా. ౧౯. నగరాణాం విహారేషు చైత్యేష్వపిచ శేరతే, సప్తవర్షాష్టవర్షాచస్త్రియో గర్భధరా నృప. ౨౦. దశద్వాదశవర్షాణాం పుంసాంపుత్రః ప్రజాయతే, భవంతి షోడశే వర్షే నరాః పలితినస్తథా. ౨౧. ఆయుఃక్షయో మనుష్యాణాం క్షిప్రమేవ ప్రపద్యతే, క్షీణాయుషో మహారాజ తరుణావృద్ధశీలినః. ౨౨. తరుణానాం చ యచ్ఛీలం తద్వృద్ధేషు ప్రజాయతే, విపరీతాస్తదా నార్యో వంచయిత్వార్హతః పతీన్. ౨౩. వ్యుచ్చరంత్యపి దుశ్శీలా దాసైః పశుభిరేవచ, వీరపత్న్యస్తథా నార్యస్సంశ్రయంతి నరాన్ నృప. ౨౪. భర్తారమపి జీవంత మన్యాన్ వ్యభిచరంత్యుత, తస్మిన్ యుగసహస్రాంతే సంప్రాప్తే చాయుషఃక్షయే. ౨౫. అనావృష్టిర్మహారాజజాయతే బహువార్షికీ, తతస్తాన్యల్పసారాణి సత్వాని క్షుభితాని వై. ౨౬.



నొందఁజాలరు. ఈవిషయము సామాన్యులకుఁ దెలియశక్యముగాకయుండును. మాకుం దెలియకేల పోవునని పట్టుపట్టిన నిహపరములకు వారు చెడుదురు.

కలియుగమున నట్టిడాంబికులే పెక్కండ్రుందురు. వారు భగవత్ప్రసాదపాత్రుల మనియే చెప్పుకొందురు. అవతార పురుషులమనియు నందురు. వేదశాస్త్రములు రానికారణమున వానితో లాభములేదందురు. అవి కల్పితము లందురు. ఆమాటలు తుచ్ఛములే యైనను గొందఱు పండితమ్మన్యులు వానికి సంతసింతురు. శిష్యులగుదురు. వారేమో తరణోపాయమును జూపుదురని నమ్ముదురు. అట్లునమ్ముట యంధుని నంధుఁడు నమ్మినట్లే. లోకమునఁ బ్రఖ్యాతి కల్గుటయే మోక్షమనుకొను వారే యట్లు ప్రవర్తించువారని యెఱుంగుము. ఇంక నా బ్రహ్మర్షిత్వమునకుఁ గారణములనేకముల గలవు. నాచరిత్రము రామాయణమునఁ జదివితినంటివికదా. దానివలన నెఱింగియే యుందువు. అట్టికారణము ఇట్టి ప్రయత్నముగల్గిన బ్రహ్మర్షిత్వము లభించును. నావిషయ మటుండ నిమ్ము. నీప్రశ్నమునకుఁ జెప్పఁదగినంత వచించితిని. ఇంకేమి వినఁగోరుదవని యాదృతిం బల్కెను. ఆయాదృతికిఁ బరమానందమంది చేతులు జోడించి మహానుభావా! బ్రాహ్మణులయాచారములు తాఱుమాఱగుచున్నవి. ఇట్లే మాఱుచు మాఱుచు శ్రౌతస్మార్తాచారములు నశించునా. నిలుచునా దయమెయి నానతీయవలయునని వేఁడితి. నాప్రశ్నమునకు నవ్వి వత్సా! సనాతనమతము కలియుగమునందుఁ గూడఁ దుదముట్ట నశింపదని నమ్ముము. బహుముఖముల నుండఁజాలదుగాని శిష్టులకడ నిలువఁజాలును. శిష్టులుగూడ నల్పసం

ఖ్యాకులే యుందురు. వారును బరులు తమ్ముంగాంచి పరిహాసింపఁ గృపణులై యుందురు. తక్కుంగలబ్రాహ్మణులు నామధారకులై సంధ్యావందనాదులుకూడ మాని శూద్రులుపదేశింపఁగా వారికి శిష్యు లై యుండఁగలరు. మాంసభక్షణము సాధారణంబగు. సురాపానము పాపహేతువుగానెన్నఁబడదు. పాపముల నొనరించి యితరులను బాపాత్ములని యాక్షేపించుటయాచారంబగును. విశ్వాసము శబ్దనిష్ఠమేయగు. ధనార్జనమునకై మంత్రముల నుపదేశించుచు వేదాంతమును బోధించుచు సకలదుష్కార్యముల నొనరించుచు లజ్జలేక తిరుగువారే గౌరవముగలవార లయి యుందురు. ఇతరులు వారిజోలికిం బోవక యూరకుందురు. కొందఱు యోగులవలెఁ దిరుగుచు నేదో యొకధర్మకార్యము చేయుదుమని ధనము నార్జించి కుటుంబపోషణము చేయుచుందురు. వారు పరమభక్తులని పామరులు నమ్మి వారికి సేవించుచుందురు. ప్రతిమానవుఁడునుమతస్థాపనము చేయఁబ్రయత్నించి భంగపడుచుండును. స్త్రీలు స్వేచ్ఛగాఁదిరుగుదురు. పురుషులు వారినేమనఁజాలక వారియుపదేశము వినుచుందురు. సదాచారములు నశించు. పితృక్రియలు వ్యర్థములని పలుకువారింగాంచి యితరులు వానిని జేయ మానుదురు. ఈరీతిగా విప్రులు తిరుగుచు జాతిగౌరవమును బోఁగొట్టుకొని యకార్యముల నెన్నియోఁ జేయ వెనుదీయక యుందురు. ద్రవ్యము తక్కువకాఁగా దానికై తినరానికూడు గుడిచి కలవలపాటొందుదురు. వేదశాస్త్రపాఠము నామమాత్రమగు. ఎవ్వరేఁ జదివినను వారు పరిహసింపఁబడుచుందురు. ఇట్లు చెప్పసాగిన నెన్నియో గలవు. వీని నుపలక్షణములుగా భావించుకొని



యూహించుకొనుము. పురాణములంబఠింపుము. సర్వము విదితంబగు. ఏకాలమునఁ గాని దాంభికులచెంతకుం బోవకుము. అని పలికి యూరకుండెను.

ఆమాటల విని యేమియుందోఁపక మహాత్మా! ఎప్పటికైన నీయనాచారములు మార్పునొందునా యని ప్రశ్నించితిని. కలియుగాంతమున నివి నశించును. సత్యయుగము రాఁగా యథాపూర్వముగా సదాచారములు వెలయుననియె. నేనంతట మునికులతిలకా! ఐదువేలయేండ్లకొక్కసారి కృతయుగలక్షణములు పొడసూపునని కొందఱందురు. అది నిశ్చయమా యని ప్రశ్నించితిని. వత్సా! అది కపటాత్ములమాటలు. సర్వవిధముల నట్లుకాఁ జాలవు. కలియుగమునఁ గ్రమముగా నశింపవలసినవే కాని యభివృద్ధి గాంచఁదగినవి సదాచారములలో లేవు. తెలియనివారియుపదేశములకు మోసపోవకుము. ఒక్కొక్కరును శిష్యులంగూర్చుకొనఁ బ్రయత్నింతురు. పామరులు వారినే యవతారపురుషులనుగా భావింతురు; సేవింతురు. ఫలము ధనవ్యయమేకాని వేఱుకాదు. అని బోధించి యిఁక నీతో మాటలాడ నవకాశము లేదు. నీసందేహము లింకనుండిన ముందు నీవుపోయి చూడఁదగిన యాశ్రమములయందు మహాత్ములు కలరు. వా రుపదేశింతురు. ఆమాటలనుగూడ శ్రద్ధమై విని శంకావిరహితుఁడ వై మరలి పొమ్మని యొక్కచిటికవేయఁగా నే నాశిఖరాగ్రమున శ్యామసుందరునిపార్శ్వమున నుంటిని. నాయప్పటియాశ్చర్యము వర్ణనాతీతము.

అంత నాశ్యామసుందరమూర్తి నన్నుంగని నవ్వుచు నాశ్రమముం గంటివికదా. అపాయము లేవియు లేవు

కదా అనియె. మహానుభావా! తమప్రాపున నున్న నా కేయపాయములు గలుగును? అని విన్నవించితి. ఇఁక వేఱొకస్థలము కనఁదగు ననఁగానే పరమేశ్వరా! ఈశిఖరాగ్రమును జూచు కోర్కి కలదంటిని. రమ్మని ముందు నడువసాగెను. ఇంచుకసేపటిలో నందుంటిమి. శ్వేతశిఖరమనునామము సార్థకముగ నుండెను. విశాలసమభాగమందుఁగన్పట్టెను. మేఘమండలము చేతి కింజిక్కునట్లే యుండెను. అందుండి క్రిందిభాగము చూడఁగా విచిత్రముగాఁ గనఁబడెను. పర్వతశిఖరములు కూడ నత్యల్పములుగాఁ గనుపట్టెను. అందలివృక్షము లత్యున్నతములు. వానిపైభాగ మదృశ్యము. హిమ మంతటఁ గప్పియుండుటం బట్టి వృక్షములకొసలు దృష్టికిం దోఁపకయుండెను. ఆవృక్షములపై నామంచులోఁ గలరవములు చేయుపక్షు లగపడెను. ఇదేమి విచిత్రము మహాత్మా యంటిని. అది స్వభావమే కాని విచిత్ర మిందేదియు లేదని పలికెను. ముహూర్తమాత్ర మట నుంటిమి. చూచితివా యనుప్రశ్నము వినఁబడియె. దీనిమహిమము నెఱుంగ నాకుఁ దరమా యంటిని. తనివి వాయలేదని తోఁచెడిని రమ్మని కొంతదూరము పోయినవెనుక నొకగండశిలను జూపి కుమారా! నమస్కరింపుము. అనునంతలో సాష్టాంగనమస్కార మొనరించితిని. లేచి చేతులుజోడించి నిలిచితి. వత్సా! ఈపాషాణము పరమపావనము. ఇందుఁ బార్వతీపరమేశ్వరులు కొన్నివేళల నుందురు. వారి పాదపద్మాంకిత మీపాషాణము. ఈ శ్వేతశిఖరము పార్వతికి మెచ్చువచ్చునది. ప్రమథులంగూడి పరమేశ్వరుఁడు సర్వమంగళాంబయు నిందు నివసింతురు. ఇందు వేంచేసియున్న భవానిని భగవంతుని మును



లు దేవతలు దర్శించి కృతకృత్యు లగుదురు. దీనిపై కెక్కఁగోరకుము. శిరస్సు సోఁక నమస్కరింపుము. ఇది కడువిశాలము. నిండు వేడుక దేవతలందఱు నాయాదిమదంపతుల సేవించు స్థలమిది. ఇదియే యీశిఖరాగ్రమున సేవింపఁ దగినది. మఱికొన్నిస్థలములు కలవుగాని యవి మనుష్యుల కగమ్యములు. కావున నింక వేఱొకచోటికిం బోవుద మనునంతలో నాశిఖరముగాని యాగండశిలగాని గోచరింపక క్రొత్తభాగము గోచరించెను.

ఆభాగము చూచుట కింపుగాక భయంకరముగా నుండెను. పర్వతసానుభాగమా యన్నఁ గాదు. శిఖరమా యని పరికించినఁ గాదు. సమభాగమా యన్న నదియుఁ గాదు. ఎంతయో విమర్శించితిని. ఇంచుకంతయు గోచరింపకయుండెను. ఎందుండియో చెప్పఁజాలనుగాని ఘోరమృగరావములు మాత్రము వినఁబడుచుండెను. మనస్సు భయసాగరమున మునిఁగి దిక్కుతోఁపక యుండెను. ఏక్షణమున నేజంతువు మీఁదఁ బడునో యనుతత్తఱపాటు మాత్రము నన్ను వదలకయుండెను. ప్రక్కన శ్యామసుందరమూర్తి యున్నను గూడ నిట్టిభయము కలుగుచున్నదే. ఇఁక నంతట భగవంతుఁ డున్నవాఁడని నమ్మిక యేమూల నుండెనో. ఇంతటిచంచలస్వభావుఁడనుగదా యని నన్ను నేనే నిందించుకొనుచు

"తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్."

అన్నమాటయందు విశ్వాసము కుదురలేదే. ఏటికో యని చింతించుచుంటిని. ఒకప్పు డులికిపడుచుంటిని. మఱొకప్పుడు నాలుగుప్రక్కలు కలయంజూచుచుంటిని. కాని భగవంతుఁ డున్నవాఁడు. అందును జెంతనే యున్నవాఁడు. ఇఁక

నా కేమిభయము? మిన్ను విఱిగి నెత్తినఁ బడినను భయము లేదను నమ్మకము తోఁపకయుండెను. అత్యున్నతభాగమునుండి మదగజతుల్యధారలు మహావేగమునఁ బడుచుండెను. మహాగర్తముదయించి పాతాళముదనుకఁ బోవలసియు నావేగము నోర్చి యాపతనస్థల మెట్లు నిలువఁ గల్గెనో చెప్పఁజాలను. అంతటిధారల నోర్చినశిల లెంతసారముగలవియో యూహింపను గూడసమర్థుఁడనుగాను. ఇన్ని భయంకర కారణములుకనంబడఁగా వినంబడఁగా నాశ్యామసుందరునిసాన్నిధ్యమే లేకయుండిననేమగుదునో. అంతలో నాజగన్మోహనాకారుఁడునామనోధైర్యమును దెలిసికొనెను గాఁబోలు. వత్సా! ఏల చింతనభినయించెదవు? భయంపడెదవే ఏల? అని నవ్వుచుఁ బ్రశ్నించెను. స్వామీ! యొకప్రాణము పోఁజాలక నన్నంటి యున్నదంటిని. చక్కఁగా నన్నుఁజూచి. పక్కననవ్వి యేమి యంతదురవస్థకుఁ గారణమని యడిగెను. ఇన్నిస్థలములుచూచితిఁగాని యిట్టిచోటీమహాపర్వతమున నీవఱకుఁ జూడలేదు. మనస్సు నిలుకడఁ గాంచునట్లు లేదు. నలుఁగడల భీతికృన్మృగధ్వనులు చెలరేఁగుచున్నవి. మిన్నువిఱిగినెత్తిపైఁ బడునట్లున్నది. ఐరావతమంతధార లనేకములు గలుగునట్లొకమహానది యెందుండియో క్రిందఁబడుచున్నది. దాని యురవడికి భూమి క్రుంగి పాతాళము నేల యంటకున్నదో యని యూహించుచున్నాను. మన మెందున్నవారము? ఇందుఁజూడఁదగినచోటు లెవ్వియో యెఱుంగనేరకున్నాఁడను. వేఱొండుచోటు కనఁబఱచి నాకుందు మాన్పుమీ యని వేఁడితి. నామొఱ యాశ్యామసుందరుం డెఱింగెను. చెంతకేతెంచి వీఁపు తట్టుచు నింతియేనా నీకు నాపైఁగలవిశ్వా



సము? మృగధ్వనుల కులికిపడియెదవా. మృగములు పైఁబడినను నీకపాయము లేదంటినే. ఆమాట మఱచితివా? ఈతావున కేల తోడితెచ్చితినో తెలిపెద వినుము.

"ప్రయోజనమనుద్దిశ్య న మందోఽపి ప్రవర్తతే."
(పనిలేక వెఱ్ఱివాఁడును దిరుగఁడు.)

అన్నమాట యెఱుంగుదువు కదా. చూచినతావులంగలవిశేషములకంటె నిందెక్కుడు మాహాత్మ్యములు గలవు. వానిం దెల్పుటకే పిలుచుకొని వచ్చితిని. భయంపడకుము. ధైర్యముమదిఁబొడసూపినదా. అని ప్రశ్నించె. దిటవుతెచ్చుకొని ఆఁ పొడచూపినది అనుచుండఁగనే యేనుఁగును మించినంతయెత్తుగల బెబ్బులి వడివడిఁ బైనుండి దిగుచుండెను. దానికంటె ముందు వ్యాఘ్రము వచ్చుచున్నదని తెల్పుటకుంగాఁబోలు గండశిలలు దొర్లుచు వచ్చుచుండెను. వానివెనుక నోరుతెఱచుకొని యావులించుజాడఁ గనంబడఁజేయుచు నేనున్నతావునకే సూటిగా వచ్చుచుండెను. నేను బాలరూపధరునిఁ జూచుచుంటిఁగాన దూరమునుండి వచ్చునపుడే చూడనైతిని. అది దిగి వచ్చునపుడు నభోమార్గమునుండి వచ్చుచున్నట్లు తోఁచెను. కాని దానిని వెనుకనిడుకొనివచ్చుగండశిలలు పర్వతశృంగమని తెలియఁజేసెను. ఇంచుక చూచితిని. ఇంకేమిగతియని తోఁచెను. స్వామీ! పులి యదె యని చెప్పఁబోయి మాటరాక ఆమీ యని నోరు తెఱచితిని. మాటరాదు సరికదా దేహమంతయు నల్లలనాడఁ జొచ్చెను. ఒడలంతయుఁ జెమ్మటచేఁ దడిసిపోయెను. ఆతరక్షువునాకడకే రాసాగెను. గట్టిగా నన్నుఁగాపాడుమా యని వేఁడుదమన్న మాటరాదు. పోనీ! దగ్గ

అనఁ బోయియాపురుషోత్తముని బిగ్గ గౌఁగిలించుకొందము. తరువాతిగతి చూచుకొందమనుకొనినను గాళ్లు రావు. నేనేమి చేయవలయునో నాకే తెలియలేదు. ఏమో చెప్పఁబోవునట్లు పెదవులాడించుటయే గాని యొక్కయక్షరమైనను జాఱిపడకపోయెను. వ్యాఘ్రము పదిబాహువులంతదూరమున కేతెంచెను. నాగతి మఱింత దుఃఖజనక మయ్యెను. ఆపదుద్ధారకుఁడు కదా పరమేశ్వరుఁడు. ఇఁక వీఁడు జీవింపఁడని తోఁచినదేమో. కొండయంతయు మాఱుమ్రోఁగునట్లొకహుంకార మొనరించెను. వచ్చుచున్నపులి యట్లే నిలిచిపోయెను. ఉన్నట్లుండి పడిపోయెను. తోఁక నాలుగైదుసారు లాడించెను. నోరు తెఱచెను. నాలుక సాఁచెను. మఱి కదలలేదు. క్షణకాలమునకు నించుకపొరలినట్లుండెను. ముహూర్తమాత్ర మట్లే యుండెను. శ్యామసుందరమూర్తి కరతలస్పర్శమున నెక్కడలేనిధైర్యము కలిగెను. ఇఁక దానింబొడుతునా యంటిని. ఏమోకాని పలుకఁడయ్యెను. దృష్టి దానిపైననే యుంచెను. నాధైర్యముగాని సాహసముగాని పరికింపఁ డయ్యెను. మహాశయులారా! నిక్కము వచించెద. నామాటల విశ్వసింపుఁడు. ఒక్కవెలుగు నేనెన్నఁడెఱుంగనిది యావ్యాఘ్రమునోటనుండి వెడలి బాలకుని చెంతకుఁ బరుగిడెను. నాకన్నులద్దానిఁ జూడఁజాలక మూఁతవడియె. ఆవల నేమిజరగెనో నేనెఱుంగను. నాకుఁ జక్కఁగా స్మృతి కలుగునప్పటికి శ్యామసుందరమూర్తి నన్నుఁ జూచుచుండెను. మహాపురుషా! ఇదేమి విచిత్రము? అంటిని. సుస్మితము నటింపఁగా నీకిది విచిత్రముగాఁ దోఁచినది కాఁబోలును. వినుము.



తొలిజన్మమున నీతఁడు విప్రకుమారుఁడు. మారీచవంశజుఁడు. సునీథుఁ డనువాఁడు. సదాచారసంపదగలిగి వేదము పఠించుచుండెను. సహపాఠులంగూడి వేడుకమెయి సంచరించుచుండెను. గురుశుశ్రూష చేయుచుండెను. బుద్ధిమంతుఁడని పెద్దలయందు భక్తిగలవాఁడని పేరుపొందెను. గురుపత్నియు నీతనిఁ బుత్త్రప్రీతితో నాదరించుచుండెను. కొంతకాల మీరీతిగాఁ గాలము చెల్లెను. వ్యాఘ్రపాదుఁ డనునొకవిప్రకుమారుఁ డీతనితోఁ జదువుచుండెడివాఁడు. అతఁడు క్రూరస్వభావము కలవాఁడు. కాని సూక్ష్మబుద్ధికలవాఁడు. ఈయిరువురకు నత్యధికమైత్రి కుదిరెను. ఒక్కనాఁడు గురువుపనుపున నడవికిం జని ఫలపుష్పకుశాదుల సంగ్రహించుచు నందుఁ దిరుగు హరిణశిశువునుగాంచిరి. అదియొకమునిరక్షించునది. ఆశ్రమముదాఁటి యివ్వల బాల్యచేష్టలఁ దిరుగుచుండెను. వ్యాఘ్రపాదుఁ డద్దానింజూచి యాశ్రమమృగశిశువని యెఱింగియు సునీథా ఇది యడవినుండునది. ఒక్కరిస్వత్వము కాదు. దీనిం జంపి వండితిందమా యని హెచ్చరించెను. ఈతఁ డామాటలు వినక యది చాలఁ జిన్నది, కావున దీనింజంపరాదనియె. కాని వ్యాఘ్రపాదుఁ డటవీమృగము లొకనిస్వత్వమనునియమము లేదనియు, నందఱకు వానియందు స్వత్వము కలదనియుఁ గాననములు పర్వతములు నదులు భగవన్నిర్మితములుగాన నెల్లరనుభవింపఁదగినదనియు నెన్నియోయుక్తులుదాహరణములునీతులు తెల్పి మనస్సును మరల్చెను. సునీథుఁడు నామాటలకు లొంగిపోయెను. ఇరువురు నొక్కమాటకువచ్చి దానింబట్టుకొనిరి.

అంతలో దానితల్లి యరుదెంచి దూరమునుండియే తనసంతతిని బట్టుకొనుటయుఁజంపనుంకించుటయుఁ గన్నులారఁ గాంచి బ్రహ్మాండమునందంతట నుపమానములగు విశాలసుందరనయనములతోఁ దనయార్తిని దెలుపుచుఁ జేయునదిలేక రోదనము గావించుచు నూరకుండెను. ఈయిరువురును దానింబట్టుకొని పడవైచి గొంతునలిపి పొలియించిరి. ఆతరుణమున నామృగము పరుగిడి యాశ్రమాంతరమున సమాధి నూనఁబోవు మునిమ్రోల నిలువఁబడి కన్నీరు వదలుచుండెను. ఆముని మృగమువంతఁ దిలకించి హేతువేమని దాని చెంతకురాఁగా నది తనసంతతియున్నయెడకు మోరసారించి నడువసాగెను. ఏమిది యచ్చెరువుగా నున్నదని మునియు దానివెంబడించెను. మృగశిశువును వధించి పక్వముచేయ నుంకించుతావునకు వచ్చి నిలిచెను. మునియు దానిం గన్నులారఁ గాంచి సంతప్తహృదయుఁడై వటువులారా! ఈమృగశాబకము మిమ్ము బాధింపదు. మీజోలికి రాదు. సాధుమృగములసంతతి. అందునుఁ గడుంజిన్నది. మీరు బ్రహ్మచారులు. వేదవేదాంగములఁ బఠించువారు. మీగురువులుత్తములు బ్రహ్మజ్ఞానవరిష్ఠులనివిఖ్యాతినొందినవారు. అట్టివారికి శిష్యులరయ్యు నిట్టిపరమఘాతుకకృత్యమును జేయఁబూనుట న్యాయమా? ఇది యాశ్రమమృగపోతమని దెలియఁదగుగుఱుతులు కలవు గదా. ఆవిషయమును జర్చించియు నెఱింగియు మాంసలుబ్ధులై యీఘోరకార్యమును జేసితిరి. కావున మిమ్మూరక వదలరాదు. మీయిద్దఱిలో సునీధుఁ డనుపేరఁ బరఁగు నీ వల్పపాపభాక్కువు. కాన వ్యాఘ్రజన్మ మెత్తుము. వ్యాఘ్రపాదుఁ డసునీతఁడు కొండచిలువ యై యుండుఁ గాక.



అని శపించి దానిం గని కరుణారసభరితాంతరంగుఁడు కావున బోరున విలపించెను. ఆమునితోడ నామృగజననియు బిట్టు రోదనము గావించెను. అత్తఱిఁ దమయపరాధము నెఱింగి యాయిరువు రామునిపతిపాదములపై వ్రాలి మాయపరాధమును క్షమింపుమా యని ప్రార్థించిరి. శాపముక్తి ననుగ్రహింపవే యని దీనవదనులై చేతులొగ్గిరి. మౌనిచంద్రుఁడు కరుణానీరధి. కావున వారినిజూచి నావచన మమోఘము. సునీధుఁడు కొలఁదికాలమే వ్యాఘ్రరూపముననుండి యొకమహాపురుషుని దర్శనమున శాపముక్తినొందఁగలఁడు. వ్యాఘ్రపాదుఁడు లక్ష్యలక్షణపురస్సరముగా నీవధము దోషముకాదని బోధించి రెండవవాని నొప్పుకొనఁజేసెను. కావున నజగరమై చిరకాలముండి శంకరుపాదస్పర్శనున శాపవిముక్తిం గాంచఁగలఁడు. ఇదియ శాపవిముక్తిపద్ధతి. అని పలికి మీకీశాపఫలము రేపుదయమునఁ గనంబడును. గురుకార్యముందీర్చి యడవికిం బొండు. అని యానతి యిడి క్రిందఁబడియున్న హరిణశాబకమును దిలకించి డగ్గుత్తికతో హవ్యవాహనా! నీవు త్రిమూర్తిమయుఁడవు. జగదాధారుఁడు—కరుణాస్వరూపుఁడవు. ఇట్టినిన్నే కొలుచు నాకీ యుపకార మొనరింపుము. ఈహరిణశాబకము సజీవమై జననికి నాకు నుల్లాసమును గల్గించుఁ గాక. నేను సత్యమునే యుపాసింతునేని, భగవంతుఁడు సత్యస్వరూపుఁ డగునేని సత్యమే సర్వదా విజయముగాంచునను మాట వేదవిహితమేని నాయీవాంఛను ద్రిమూర్తిమయుండగు హవ్యవాహనుఁడు ఫలింపఁజేయుగాక యని చేతులొగ్గి నిమీలితనేత్రుఁడై తేజస్స్వరూపుఁడగు పరాత్పరుం బ్రార్థించెను. తల్లియుల్లంబు పల్లవింప

మునితల్లఁజూచిత్తం బుల్లాసమొంద నాహరిణశాబకము నిద్రనుండి లేచునట్లు పొరలిపొరలి లేచి. మానినాయకునిచెంతకు వచ్చెను. దానింగాంచి దూరముగనున్నదానితల్లి త్వరపడి వచ్చి తనబిడ్డను నాకుచు నిలువంబడెను. వటువులు తమదుశ్చేష్టకుఁ గుందుచు నింటికింబోయి గురువున కావార్తం దెలిపి తెల్లవాఱకముందే యడవికింబోయిరి. ఆసునీధుఁడే యీవ్యాఘ్రము. దాని కీదినమున శాపవిముక్తి యయ్యెను. నీకుం దెలిసికొన శక్యముగాని యాకృతితో నొకవ్యక్తి దానికిం గనంబడెను. తద్దర్శనమున నది క్రూరవ్యాఘ్రరూపముం దొఱంగి యూర్ధ్వలోకంబునకుం జనియె. ఇందులకే నిను నిచటికిందోడ్కొనివచ్చితిని. అజగర మీపర్వతముననే నొకచోట నీకుం గనంబడియెఁగదా. దాని కింకను శాపవిముక్తికాలము రాలేదని నమ్ముము. ఇఁక నీస్థలమాహాత్మ్యమును వినుము.

## స్వర్ణమందాకిని. (కాంచనగంగ)

వత్సా! తూర్పున నత్యున్నతశిఖర మొక్కఁడు కనంబడియెడిని, చూడుము. అది యాకాశమువలెఁ గనంబడును. పరీక్షించి చూడుము. అత్యున్నతము, తుహినసాంద్రసమాక్రాంతము నగుట శైలశృంగమా యాకాశమా యనుసందియమొందవచ్చును. కాని యాకసమునుండి సెలయేఱు ప్రవహించుట కలదా. ఆగుఱుతునుబట్టియైన నిది మహత్తరపర్వతమున నొకశృంగమని గ్రహింపుము. ఆనది స్వర్ణగంగయను పేరంబరఁగును. ఆయున్నతశిఖరమునుండి నిర్గమించుచున్నది. నూటయెనిమిదిధారలుగా నది భూభాగమునకు దిగుచున్నది. ఆనదిని బట్టియే యాశిఖరమునకుస్వర్ణగంగయను పేరు ప్రసిద్ధమయ్యెను.



నీ కింకను శృంగమేది యనుసందియము తొలఁగినట్లు కానరాదు. ఆగంగధారలు నిర్గమించుచోటికి నిరుప్రక్కల దృష్టిని బఱపుము. వృక్షము లున్నజాడ లగపడియెడిని. మంచు దట్టముగాఁ బైఁగప్పుకొనినను నల్లగా నున్నట్లు కనఁబడుటలేదా. మహోన్నతవృక్షము లట్టులున్నవి. అని యెంత చెప్పినను మహాత్మా! ఆజాడ నాకగపడలేదంటిని. నవ్వి యొకలతావిశేషమును జూపి దానిపసరు కంటిపై స్పృశింపఁజేయుమనియె. ఆలతరక్తవర్ణముగా నుండెను. దానిపూవులుపచ్చగా నుండెను. పత్రములకుఁ బూవులకు భేద మగపడకుండెను. పరిమళమును బట్టి యిది పుష్పమని యిది పత్త్రమని గ్రహింపఁదగియుండెను. దాని నింతకుముందెన్నఁడు విన్నదియు లేదు. గ్రంథములను జదువునపుడు నట్టిదున్నట్టు లెఱుంగను. చాల వింతగా నుండెను. దాని పత్రసారమును గైకొని కనుల పైభాగమునఁ బూసితిని. ఏమని వర్ణింతును. బట్టబయలుగఁ దోఁచెను. దూరముగానున్న యాయత్యున్నతశిఖరము చెంతనున్న యట్లగపడియెను. మహాత్మా! చక్కఁగాఁ గనుఁగొనఁజాలితి నంటిని.

నవ్వి యామహాత్ముఁడు వత్సా! ఇందుండియే యీమందాకిని యవతరించి యదృశ్యమై యింతకుముందు నీకుఁ గనఁబఱచినచోట స్పష్టముగాఁ గనఁబడును. అంతదనుక భూస్పర్శము కాక పర్వతోర్ధ్వభాగముననే ప్రవహించుచుఁ బోయి యాచోటున దిగి భూమిమీఁదం బ్రవహించును. దీనిచరిత్రమత్యద్భుతము. శతధారలుగాఁ బడఁగారణమే మందువా యొకధారగా నిది యవతరించిన యీపర్వతమే నిలువఁ జాలదని నమ్ముము. ఆగంగావిర్భాగమునకుఁ బైనున్నదియే శిఖరాగ్రము.

ఇటనుండి సత్రిపాదక్రోశమున్నతిగలదని యెఱుంగుము. ఈశిఖరమునకు శంకరశిఖర మనునామాంతరము కలదు. ఉమామహేశ్వరు లీశిఖరాగ్రమున విహరింతురు. అత్తఱి దేవతాధీశులకే నిది యగమ్యము. ఈశృంగము దర్శనమాత్రమున సకలపాపముల నడంచును. ఈశిఖరాగ్రమున నొకశిలాఫలకము కలదు. అందు శంకరుఁడు పార్వతింగూడి ప్రమథులు సేవింపనుండఁగా జాంబవంతుఁడను భల్లూకరాజు వచ్చి సేవించెను. ఆయన వంశమునకు సంబంధించినభల్లూకము లిందు వేనవేలుగానున్నవి. మనచెంతఁ బాఱుచున్ననదిని బరీక్షింపుము. గుఱ్ఱము లెన్నికలవో అవి సలిలాశ్వము లనఁబడును. నీటి యేనుఁగులు గలవు. ఈభాగమున విశేషసంఖ్యలుగా మృగము లుండును. స్థలజంతువు లెన్నిగలవో జలజంతువు లన్నియు నిందుఁ గలవని తలంపుము. వనవృషభము లందందు అంకెలు వేయుచున్నవి. అవి మనుజులజోలికి రావు. మాంసభక్షకములు కావు. తృణపర్ణాశనములు. కాని మనుజులు తమ్ముఁ బట్టఁబూనుదురని తోఁచినఁ గొమ్ములం గ్రుమ్మి తప్పించుకొని పోవును. హరిణజాతులనేకములు గలవు. అవి తఱచు నాశ్రమములయందు శయనించును. సాధుతమజంతువులుగాన శాంతధనులగు మహర్షుల పొంతనే యుండును. విశేషించి వ్యాఘ్రాదిక్రూరజంతువులు తమ్ముం దఱిమి చంపునను భీతి వానికిం గలదు. అట్టియాశ్రమములయందు వ్యాఘ్రాదిక్రూరజంతువులవలని బాధ కలుగదనియు నివాసార్హము లాశ్రమములే యనియు వానికి విశ్వాసము. మునులు కూడ వాని నతిప్రీతిం బెంచుచుందురు. వారు సమాధియందుండుతఱిని వారియంకపీఠముల నవి శయనించి



నెమరు వేయుచుండును. తదంగస్పర్శము పవిత్రమని మౌనులు భావింతురు. ఆహరిణము లీచోటఁ బెక్కుజాతులు గలవు. అల్లదిగో యొకగుంపు పోవుచున్నది చూడుము. అవ్వియు హరిణజాతికిం జేరినవే. రురుజాతియని దానియవాంతరభేదము. వానియంగములనిండ మచ్చలు గలవు. కొమ్ములమూలముల నెఱ్ఱని మచ్చలుగలవు. తీఁగలనమలియు నాకులఁ జప్పరించియుఁ దృణమును మేసియు హిమజలములఁ ద్రావియవి జీవించును. హరిణములలోనివి యెత్తైనవి. కొమ్ములు వాడిగా నుండనేల యని సందేహింతువా. ఎవ్వరేఁ దమ్ముఁ బట్టుకొన వానిసాయమునఁ దప్పించుకొనఁ గలమని వానికి నమ్మకము గుదురుటకై యవి నిర్మింపఁబడినవనియు నవి యందులకుంబనికివచ్చుననియు నెఱుంగుము. ఇట్టిపావనభాగమును దర్శించితివి. ఇందొక్కమహర్షియాశ్రమము కలదు. దానింజూపుటకే నిన్నిటకుం దోడితెచ్చితిని. అనుచుండునంతలో నొకభయంకరాకారముగలపక్షి పోవుచుండెను. మహాపురుషా! యదేమి జంతువు? భయమగుచున్నదంటిని. శ్యామసుందరమూర్తి నవ్వి వత్సా! పురాణములఁ జదివితినంటివే. దీని నెఱుంగవా యని ప్రశ్నించెను. బదులిడఁజాలక యూరకుంటిని. నాశంక నెఱింగి యిట్లు పలికెను.

బాలకా! ఇదియే గండభేరుండ మనుపక్షి. పక్షిజాతులయందింత క్రూరస్వభావముగలది వేఱొకఁడు లేదు. ఇది సదా హింసాకర్మమున జీవింపఁగోరును. ఎట్టిమృగమునైన నిది కాళ్లసందున నిమిడించుకొని సులభముగాఁ బోవును. దానిపాదతాడనమున మృగదేహము రెండగును. ఇది వచ్చువేగమునకే వ్యాఘ్రాదిజంతువులు తూలి యొకయోజనదూరమునఁబడును.

మంచియేనుగులు దీనిగాలి సోఁకినంతన వృక్షమూలములం
బరుండును. వృక్షచ్ఛాయ నున్న నిది రాదని వానిభావము.
అనావరణస్థలముల నున్నచో నీగండభేరుండము గజమును
గాళ్లం దన్నికొనిపోవును. ఏనుగును దన్ని మోచికొనిపోవఁ
గలదా యని సంశయింపకుము. దీనియాకారము భద్రజాతి
గజరాజమునకన్న నాఱింత లుండును. పక్షము లిరువదిబాహు
వులవిశాలము గలిగి బలిష్ఠములై యుండును. ఆపక్షవాత
మునకుఁ జిక్కిన యేజంతువైనను నిలువఁజాలదు. దానిం బరిశీ
లింపుము. గున్నయేనుఁగును జంపికొని పోవుచున్నది. ఒక్క
దినము కడుపార భుజించిన నిది పదిదినములదనుక నాహార
మును గోరక సుఖముగాఁ దనయావాసమున నుండును.
మిక్కిలి భుజించినచో నిరువదిదినములు వెలుపలికి రాఁగోరదు.
ఇది వృక్షములనుండుపక్షి కాదు. గుహాంగణముల నివసించును.
ఇంతజంతువునకు సర్పమువలన భీతి మెండుగ నుండునట్లు విధి
కలదు. అజగరముల నిది లెక్కింపదు. సామాన్య సర్పములం
గాంచిన నిది వణఁకుచుఁ బాఱిపోవును. అవి గుహాంగణమున
నిది శయనించియుండుతఱి దీనికర్ణవివరమును జొచ్చి యందుఁ
గల మృదుపదార్థమును దినును. ఆబాధ కది తాళఁజాలక
మృతినొందును. కావుననే సర్పములం గాంచిన నిది భయంప
డును. ఇది యుండుతావునను దట్టముగా మంచు గప్పియుం
డును. ఆచోటికి సర్పములు పోఁజాలవని దీనివిశ్వాసము. గం
డభేరుండము పేరువిన్న సింహములు శరభములు గడగడ
వడఁకును. కాని సాళువము దీని నవలీలం జంపును. అది యింత
పెద్దపక్షి కాదు. కాని వజ్రతుండమున దీనిం బొడుచును.



ఆజాతి యీభాగమున లేదు. ముందు చూడఁగలవు. అని పలికి
మఱియు నిట్లు పల్కెను.

## సిద్ధాశ్రమము.

ఇఁకఁ జూడఁ దగినయాశ్రమమునకుం బోవుదము. అని
కొంతదూరము నడచి నన్నుం జూచి వత్సా! ఈసానుమూల
మున నల్లదిగో, గండశిల కనఁబడుచున్నదికదా అచ్చటికిం బో
యినచోఁ జిన్నిద్వారమొకఁడు కనఁబడును. దానిం జొరుము.
ఆవల నాశ్రమము తోఁచు. నిశ్చయముగా నరుగుమని వీఁపు
తట్టఁగా భయమనునది నామది నుండి పరుగిడెను. ఇఁక నేజంకు
లేక యరిగెదనని సెలవంది వెడలుచుండఁగా నాపరమపురు
షుఁడు నీవెప్పుడు స్మరింతువో యప్పుడే కనఁబడుదునని యభ
యప్రదానమున నన్నలరింప నేనాచోటికిం బోయితి. అందు
గండశిల ఛత్రాకారముగ నుండెను. దానిక్రింద వేయిమంది
నిలువవచ్చును. దానియందుత్తరభాగమున నొకవివరము గనఁ
బడెను. చీఁకటిగా నుండెనుగాని మనుష్యుఁడు వంగిపోఁదగినం
తమాత్ర మంతర మందుఁగలదు. శ్యామసుందరుని మదినుంచు
కొని నిశ్చయముగ నే ప్రవేశింపఁజాలితి కాని ప్రవేశించునపు
డు సర్పములు మృగము లున్న నాపని యేమగునో యను శంక
మాత్రము కలుగకపోలేదు. ఏమో మొండిధైర్యముచేసి
ప్రవేశించితిని. నాలుగుమూరలుపోవునప్పటి కందు వెలుతురు
కనఁబడియెను. బాలమూర్తిధరుఁడు చెప్పినట్లే కొలఁదియడు
గులు పెట్టుదుగదా యాశ్రమమే గోచరించెను. ఆశ్రమ
మనఁగా నంతకుముందుఁ జూచినట్లుగాక సమీపముననే శిలాధః
ప్రదేశము. అదియే యాశ్రమమని నాకుం దోఁచెను. ఆభాగ

మున కించుకసమీపమునకుంబోవ నందుఁగొందఱు కూరుచుండి పరస్పరము మాటలాడుచుండుట కనఁబడియెను. మఱింత సమీపించితిని. వారు నన్నుంగని యేమో చెప్పుకొన్నయట్లుండెను. సాష్టాంగనమస్కారమందుండియే యాచరించితి. నాగోత్రసూత్రముల వినిపించితిని. రావచ్చునన్నమాట కనఁబడియెను. చెంతకుంబోయితి. వారాఱుగురుమునులు. ఇరువురువృద్ధులు. ముప్వురు విగళితవయస్కులుగాఁ దోఁచిరిగాని యంత ముదుసలు లనవలనుపడదు. ఒక్కరుమాత్రముతరుణవయస్ఫురితులు. ఇట్లాయాఱుగురు నాకు నేత్రపర్వ మొనరించిరి. వారిని దర్శించినంతనే నాకెంతో యానందము భక్తియుఁ దోఁచెను. మరల నమస్కరించితి. వారియనుమతిచేఁ గూరుచుంటిని. ఆసన మొకటి యుండెను. దానిమీఁదనే కూరుచుంటిని. ఆయాసనము నేనెఱుంగనియాకులతోడనో యొకవిధమగునారతోనో యల్లినట్లగపడియెను. దర్భాసనముమాత్రముకాదు. దానిపైఁగూరుచుండఁగా నాగమనకారణం బేమని యొకముని ప్రశ్నించెను. దర్శనమునఁ బావనమతి నగుటకు మహాత్మప్రేరితుఁడనై వచ్చితి నంటిని. ముదుసలిముని వత్సా! ఎఱుంగుదు నీయాగమనకారణము. మహాపురుషప్రేరితుఁడ వనియు నెఱుంగుదు. చాల సంతోషము. వినఁగోరినవిషయమును దెల్పుము. అనఁగా నేను ప్రాంజలినై మహామునులనామధేయములను వినఁగోరెదను. ఈయాశ్రమనామమును వినఁ గుతూహలము గలదు. ఇవేల యనిభావింపక నాపైఁగలపుత్త్రవాత్సల్యమునఁ దెలుపవేఁడుచున్నాఁడను. అనుటయు నావృద్ధతపస్వి యించుక యోజించెను. ఆకసమువంక దృష్టి నిగిడించెను. మరల నన్నుం



జూచెను. మరలఁ దక్కినమునులంగాంచెను. మరల నాకసమును గనుఁగొనియెను. వారును వృద్ధమునిని గనుఁగొనిరి. ఏమో మాటలాడుకొనిరి. ఆభాష గీర్వాణభాష మాత్రము కాదు. ప్రాకృతము కాదు. సంస్కృతభాషను బోలియుండెను. కొలఁదిక్షణములకు వృద్ధమహర్షి ననుఁగాంచెను. ప్రసన్నముఖుఁడైనట్లు నాకుఁదోఁచెను. అది యాలోచనమునకుఫలము కాఁబోలు.

వత్సా! చక్కనిప్రశ్నము చేసితివి? కాని మానామధేయశ్రవణమునఁ గలుగుఫల మేమియో తెలియకున్నది. నీవు చేయఁబోవుప్రశ్నముల కదిముఖ్యమనియుఁ దోఁచెను. కాన వచించెద. ఇది సిద్ధాశ్రమము. పూర్వ మిందే శంకరుఁడు తపస్సొనరించెను. కామదహన మిందే సాగెను. నాటంగోలె నిది సిద్ధాశ్రమనామమునఁ బ్రసిద్ధమయ్యెను. మహాత్ము లెందఱో తపంబొనరించి సిద్ధిపొందిరనువిశ్వాసమున మేమందఱ మిటఁ జేరితిమి. భగవంతు నారాధించుచున్నవారము. శంకరాజ్ఞచేతఁ గాఁబోలు కందమూలాదు లిందు సమృద్ధిగా నుండును. ద్వంద్వబాధ లిందుఁ బొడసూపవు. తుహినబాధయు లేదనియే నమ్ముము. నాత్యుష్ణముగను, నాతిశీతముగ నీయాశ్రమభాగ ముండును. దేవతార్చనము నిమిత్తము పరిమళవంతములు పరమపావనములు నగుసుమము లిందెల్లకాల ముండును. చెంతనే మందాకినీశాఖ ప్రవహించుచుండును. ఆశ్రమము దాఁటి యేకార్యమునకును మేమావలఁ బోవనక్కఱయుండదు. పుణ్యాశ్రమాంతరదర్శనాపేక్ష గలిగెనేని పోవుదుము. అంతియగాని మాకుఁ గావలసినవస్తువులకొఱకుఁ బోవనక్కఱ

లేదు. ఇది యీయాశ్రమచరిత్రము. ఇందుండుమాపేరులు
మునులని తెలిసికొనుట చాలదా. మాపేరులు విన్నఁ గలుగు
లాభ మేదియో గోచరింపకయున్నది? మహాపురుషానుమతుఁ
డవు. కావునఁ జెప్పెదను. నన్నెల్లవారు మైత్రేయుఁ డందురు.
ఈతఁ డుద్ధవుఁడు. ఆముని గార్గి. ఆవలిముని శమీకుఁడు.
తరువాతితపస్వి జాబాలి. వారికవ్వలఁగూరుచున్నయావటువు
శృంగి. ఇవియే నామధేయములు. ఇంక నేమి వినఁగోరెదవు?
అన నానందాశ్రువులు వెల్లిగొన నిట్టులు విన్నవించితిని. మహా
త్ములారా! మీనామధేయశ్రవణమున నాశ్రవణములే కాక
యితరేంద్రియములును ధన్యము లయ్యెను. నాజన్మము కృత
కృత్య మయ్యెను. నాపుణ్యములు ఫలించినవి. సకలవ్రతదానము
లొనరించితినని స్పష్టమయ్యెను.

శ్లో. "న హ్యమ్మయాని తీర్థాని న దేవా మృచ్ఛిలామయాః,
తే పునంత్యురుకాలేన దర్శనాదేవ సాధవః."

అన్నయభియుక్తోక్తి నమ్మియున్నాఁడ. కావున మహాత్ములరగు
మిము దర్శింపనోచితి. నాయొనరించినపాపములు భస్మములయ్యె
నని నమ్ముచున్నాఁడను. భక్తి నామది నీకఁ బాదుకొనునని
తలంచెదను. మునీంద్రులారా! భాగవతాదిపురాణరత్నము
లందుఁ దమనామధేయములఁ జదివితిని. పూర్వపుణ్యవశమున
నిపుడు సందర్శించితిని. నామనస్సందేహములు తొలఁగు
కాలము వచ్చినది. శిష్యుఁడింక నొక్కమాఱు ప్రశ్నింపవేడుక
పడియెడు. సెలవైనఁ బ్రశ్నించు నంటిని. ప్రసన్నవదను లై
యట్లే యడుగవచ్చు ననిరి. ప్రాంజలి నై ధన్యమతులారా!
తమరెల్లరిచ్చటి కరుదెంచి యెంతకాలమయ్యె. అంతకుముం



దెందు నివసించి యేభూభాగము కృతపుణ్యముగాఁ జేయు
చుంటిరి? ఆఱుగురొక్కపర్యాయమే వచ్చితిరా? అపుడపుడు
వచ్చితిరా? అను నీవాక్యములు ముగియకముందే మైత్రేయ
ముని వత్సా! విన వేడుకపడుచున్నాఁడవు. దీని నెఱుంగుటచేఁ
గల్గులాభము తెలియఁబడదు. ఐన నుత్తర మిచ్చెదను. అవ
ధానమున వినుము. ద్వాపరాంతమున శ్రీకృష్ణనిర్యాణ
మున కించుకముందే నేను హిమాలయమున కేతెంచితిని.
నీవింతకుముందే చూచియున్న యాశ్రమమునఁ గొన్నిదినము
లుంటిని. ఉద్ధవుఁడు మఱి కొలఁదివత్సరముల కరుదెంచెను.
గార్గియు జాబాలియు నాకంటె ముందే యిందుఁ జేరి తపస్సు
చేయుచుండిరి. కృష్ణనిర్యాణానంతరమునఁ గొలఁదివత్సరము
లకు శమీకముని తనయుఁడగు శృంగిని గూడి వచ్చెను.
ఇయ్యాశ్రమమున నింకను గొందఱు మునులు గలరు. వారం
దందు వృక్షమూలముల వసియించి యున్నవారు. ఈయాశ్ర
మము వర్తులముగాగణించిన నొకయోజనము గలదు. ఎందఱో
మునివర్యు లీసిద్ధాశ్రమమున నున్నవారు. వారిపేరులు నాకును
దెలియవు. ఇదియ మాయందఱియుదంతము. నీమది తృప్తి
నొందినదా. వత్సా! ఏల యింతయాసక్తితో నడిగితివో మా
యుదంతము నాలకించునపుడు బాష్పముల వదలుచున్నవాఁ
డవో వచింపుము. అని పరమాదరమున నడిగెను.

ఆమహామునియాదరంబునకు సంతసించుచు నిట్లు విన్న
వించితిని. పరమపావనము మీవృత్తాంతము. ఇది వినుటకంటెఁ
బుణ్యకార్యము వేఱొండు లేదని నావిశ్వాసము. కృతార్థుఁడ
నగుట కిదియే నాకుంజాలును. ఒక్కవిన్నపముగలదు. దానికి

నుత్తర మనుగ్రహించి యీదీను నుద్ధరింపుఁడు. సెలవే యని విన్నవించితిని. నాయనా! అడుగుము. తెలిసినవిషయమును దాఁపక చెప్పెదను. అని యాదరము మీఱఁబలికెను. మహాత్మా! ఈప్రశ్నమునకు ఫలమేమని యాలోచింపకుఁడు. పామరుఁడను గాన నడుగుచున్నాఁడను. పరీక్షిత్తును శపించినదిశృంగిమహర్షియే కదా. శమీకముని నాఁడు పరీక్షిత్తువైచినసర్పశవమును మోయుచు నారాజేంద్రునిపై నీసుపూనని మహాత్ముఁ డీయనయే కదా అని వేఁడితి. నవ్వుచు నౌనని బదులు చెప్పెను.

ప్రశ్నము—బాలుఁడగుశృంగి రాజును శపించినట్లు.

శ్లో. "తస్య పుత్రోఽతితేజస్వీ విహరన్ బాలకార్భకైః,
రాజ్ఞాఘం ప్రాపితం తాతం శ్రుత్వా తత్రేదమబ్రవీత్.
అహో అధర్మః పాపానాం పీవ్నాం బలిభుజామివ,
స్వామిన్యఘం యద్దాసానాం ద్వారపానాం శునామివ. ౩౩
బ్రాహ్మణైః క్షత్రబంధుర్హి గృహపాలో నిరూపితః,
స కథం తద్గృహో ద్వాస్థస్సభాండం భోక్తుమర్హతి. ౩౪.
కృష్ణే గతే భగవతి శాస్తర్యుత్పథగామినామ్,
తద్భిన్నసేతూనద్యాహం శాస్మి పశ్యత మే బలమ్. ౩౫.
ఇత్యుక్త్వా రోషతామ్రాక్షో వయస్యానృషిబాలకః,
కౌశిక్యాప ఉపస్పృశ్య వాగ్వజ్రం విససర్జ హ. ౩౬.
తతో లంఘితమర్యాదం తక్షకస్సప్తమేఽహని,
ధక్ష్యతి స్మ కులాంగారం చోదితో మే తతద్రుహమ్. ౩౭.
తతోఽభ్యేత్యాశ్రమం బాలో గళే సర్పకళేబరమ్,
పితరం వీక్ష్య దుఃఖార్తో ముక్తకంఠో రురోద హ. ౩౮."



అనునీ శ్లోకములు మూలమునఁ గనఁబడియెడిని. 'గ్రహణధారణపటుర్బాలః" అనునియమము ననుసరించినను బండ్రెండువత్సరములకంటె మించియుండవనుట విరసోక్తి కాదు. ఇపుడు ముప్పదివత్సరములవయస్సుగలవాఁడుగాఁ గనఁబడియెడిని. ఐదువేలవత్సరములు దాఁటినవి. ఇది యెట్లు పొసఁగునా యను శంక యజ్ఞానమునఁ గలిగి బాధించెడిని. దీనిందీర్చి నన్ను ననుగ్రహింపుఁడని ప్రార్థించెదను.

ఉత్తరము—మునిముచినవ్వులు గనంబడుచుండఁగా వత్సా! తంత్రములంజదివితివి కదా. ఘుటికాసిద్ధి, పాదుకాసిద్ధి, అంజనసిద్ధి యనునీమొదలగుసిద్ధు లున్నట్లు తెలియదా. జరావ్యాధులు బాధింపకయుండ మూలికాప్రభావమున మును లుందురు. యోగాభ్యాసప్రభావమున నందును. లంబికాదియోగాభ్యాసమున దీర్ఘకాలము జీవింపఁగలుగుదురు. ఈశృంగి బ్రహ్మచారి. విశేషించి యోగాభ్యాసనిరతుఁడు. జితేంద్రియుఁడు. కావున నిర్జరులవలె నుండుట గొప్పది కాదు. అదియు నొకవాంఛయే కావున నేవాంఛలు లేనిమాబోంట్లకు వ్యాధిభయము కల్గదు. గాన జర ప్రవేశించెను. అదియుఁ దొలఁగవలెనన్న నోషధిప్రభావమునఁ దొలఁగును.

ప్ర—స్వామీ! దానిని దొలఁగించుకొనిన యోగాభ్యాసమున కనువగుమార్గ ముండునుగదా. ఇదియు సద్వాంఛయే కదా. అంటిని.

ఉత్త—సద్వాంఛయేగాని జరవలన నేబాధలు మాకుం గన్పడ లేదు. యోగమునకది యంతరాయమును గల్పింపఁజాలదు.

చిరంతనాభ్యాసవశమున నింద్రియములు స్వాధీనమున నున్నవి.

ప్ర—మహాత్మా! భారతభూమిని వీడి యిట నుండఁ గారణ మెఱుంగఁజాలను. ఆశ్రమప్రభావమున మీకుఁ గల్గఁదగిన ఫల మేదియో యెఱుంగను. సిద్ధసంకల్పులు కదా మీరు. తమసన్నిధానప్రభావమునఁ బామరులు జ్ఞానులు కా నవకాశము గల్గును. అధర్మము జంకుచుఁ బావనస్థలములఁ బ్రవేశింపకుండును. ధర్మరక్షణ మందఱకుం గర్తవ్యము కదా. ఆపనిమాని యిందుండుటకుఁ గతమేమో?

ఉత్త—వత్సా! ఇంచుక వచించెదను. ఇపుడు భారతభూభాగమున భగవత్సన్నిధానము స్వల్పము. యుగము కలినామకము. దానిమహిమ కొన్నిదినములు సాగవలయును. దానికడ్డుపడరాదు. అధర్మము ముదురుచుండ నడ్డుట కొకభగవంతునకు సామర్థ్యము కలదు. కాని యితరులకు లేదు. పాపలోకముల నుండఁదగుజీవులు పెక్కుమంది పుట్టిరి. పుట్టుచున్నారు, పుట్టఁగలరు. వారికర్మానుభవముల మార్పఁజాలువాఁడు లేఁడు. కర్మానుభవము తప్పదనునది భగవదాజ్ఞ. దానిని దలఁదాల్పవలయును. మావంటివారితపశ్శక్తి యధర్మము నెల్లయెడల నడంపఁజాలదు. సహస్రసంఖ్యాకులు మునులుచేరినను గలిధర్మములఁ దొలఁగింప సమర్థులు కారు. మును లాకార్యము నేల చేయరాదను శంక నొందకుము. సాగవలసినవి సాగకపోవునా యని తలంచి యుద్వేగమును మానుము.



ప్ర—కలియుగమున నైదువేలయేండ్లకు మరలఁ గృతయుగధర్మములు నడచుననియు నది యైదువేలేండ్లుండి త్రేతాయుగధర్మములు సాగ నవకాశ మొసఁగుననియు నవియు నైదువేలయేండ్లుండి ద్వాపరయుగధర్మములు నడవ నవకాశ మొసంగుననియు నిట్లే రథచక్రమువలెఁ గాలము తద్ధర్మములు మాఱుచుండుననియుఁ గలిధర్మములే సర్వకాలమునిలువవనియు నాహేతువునుబట్టి యైదువేలేండ్లు మీఱినవి కావున నికఁ గృతయుగధర్మము లారంభించుననియుఁ గొందఱు పల్కుదురు. ఇదియంతయు సత్యమా? కొంతమాత్రము సత్యమా? అంతయు నసత్యమా?

ఉత్త—నవ్వుచు బాలకా! నీప్రశ్నమునకు నుత్తరముచెప్పుటకు ముందే యొకప్రశ్నము చేసెద. బదులిడుము. అనఁగాఁ జిత్తమంటిని. అయిదువేలయేండ్లు దాఁటి కొలఁదివత్సరములయ్యెఁగదా. తపస్సెట్లున్నది? వాక్కులయందును బుస్తకములయందు నాట్యమాడుచున్నది. అడవులనుండి యాశ్రమములు గల్పించుకొని యందు నివసించువా రెందఱున్నారు? అటవీపాలకోద్యోగులు తద్భటులు నున్నవారు. నాల్గుజాతులవారును గ్రామములలో నగరములలో హాయిగా నున్నవారు. ఆయుద్యోగులలోమాత్రము కొందఱు బ్రాహ్మణు లున్నవారు. నిత్యకృత్యములనంబడు ప్రాతస్స్నానాదికము లెట్లున్నవి? ప్రాతస్స్నానము చేయువారందందు యోగదృష్టిం గాంచినఁ గనంబడుదురు. వారిలో ఫలాహారార్థము కొందఱు స్నానముచేయుదురు. మిగిలినవారిలోఁ గొందఱు సంధ్యావందనము చేయుదురు.

అందును గొందఱు మాత్రమే గాయత్రీజపము చేయుదురు. వారిలోను గొందఱికుమాత్రమే గాయత్రి చక్కఁగా నుచ్చరింప ననువైయుండు. భస్మధారణము చేయువారు వారిలోఁ గొలఁదిసంఖ్యగలవారే యంటిని.

అందుల కాముని యచ్చెరువంది నిట్టూర్పులు పుచ్చి ధ్యాననిష్ఠనుండి మరల నన్నుం జూచి ఇఁక బ్రహ్మయజ్ఞాదుల మాట యడుగవలసిన యవసరమే కనఁబడదే. అనునంతలో మహాత్మా! బ్రహ్మయజ్ఞము పర్వములయందుఁ జేయువారు కూడఁ గలరు. శ్రాద్ధదినమునందును మానువారు కలరు. అదేదో గొడవయని దాని నెఱుంగనివారు పెక్కుమంది గలరు. తక్కినజ్యోతిష్టోమాదియజ్ఞములు కుండలధారణార్థము చేయువారు కొందఱును, వివాహాదిశుభకార్యములయందు ద్విగుణతాంబూలాద్యర్థము చేయువారు కొందఱును, భగవత్ప్రీతిగా జేయువారు మిగులసంఖ్యాకులును గలరు. మఱియుఁ గాలము గడువను గడువను యజ్ఞములు క్షీణించుచున్నవి. పంచమహాయజ్ఞములవలన విఖ్యాతిరాఁజాలదుగాన నవి వదలఁబడుచున్నవి. అనునామాటలు కర్ణశూలములుగా నుండుటం బట్టి కాఁబోలు వానిని విన్నంతనే మోము వెలవెలఁబాఱఁగాఁ దోడిమౌనులంగాంచి వింటిరిగదా కలిప్రభావమును. మనమనుకొనినటు లయ్యెను. ముందేమి జరగనున్నదో చూచుచుందము. అనిపలికి నన్నుంగాంచి యట్లు పలికెను.

ఉత్త—వత్సా! వినుము. పంచసహస్రవర్షములకొక్కపర్యాయము యుగధర్మములు మాఱుననునవి కపటోక్తులు. అందుసత్యమిసుమంతయు లేదు. కలియుగమునఁ గృతయుగధర్మములు



నడచుట కల్ల. క్రమముగా నధర్మము ధర్మమనఁబడుచు నది యలవాటుపడి మానవుల కిది యధర్మమని తోఁపక యుండఁ జేయుచుఁ గాలము మార్పునొందినట్లు కనఁబఱచును. ధర్మము దాంభికమనియుఁ దోఁచునట్లు చేయును. భోజననియమము కూడదనియు, నుపవాసములు నిరర్థకము లనియు వ్రతాదులు భోజనాతిశయమునకే యనియు, స్నానము దేహమలిననిర్మాలమునకే యనియు నెల్లరకుఁ దోఁచునట్లు చేయును. అనియతభోజనమున, నపరిశుద్ధఫలాదిభక్షణమున, నాచారవర్జనమున నారోగ్యముచెడియాయుస్సు నశించును. కలియుగమునఁ గొంతకాలము జరగఁగా నాయువు తగ్గుచు వచ్చి వచ్చి పదాఱు వత్సరములగును. ఆపదాఱువత్సరములును జీవించువారు కొందఱే యుందురు. సర్వకష్టసుఖముల నాయత్యల్పకాలమునందే యనుభవించి వేసరువారు కొందరు. ఒక్కయుగమున నితరయుగధర్మము నారంభవిరామసంధికాలములయం దించుక గానంబడును గాని విశేషించి కనఁబడవు. కృతయుగధర్మములు నడచినచో నాల్గువందలవత్సరము లాయుస్సుండవలయుఁ గదా. అట్టిమాటలు నమ్మరాదు. కలియుగమున వర్ణాశ్రమధర్మములు శూన్యప్రాయము లగుననిపురాణము లెన్నివత్సరములకుముందో చెప్పలేదా. వానిని నాదరమునఁ జూడనికతమున నిట్టిశంకలు గల్గును. అల్పమతులు గురువులై సర్వజ్ఞత్వమును వహింతురని పురాణములయం దుండలేదా. అదేరీతిగా నిపుడు సాగుచుండ నేల వానిని నమ్మరాదు? అట్లు నమ్మక యుండఁ జేయునది. కలికాలమున విజృంభించునధర్మమే గాని వేఱొండు గాదు.

వంచకులు త్రికాలవేత్తలగుదురు! వారినె యెల్లవారు గురువులని పూజింతురు. తెలియనివిషయములఁ దెలిసినచందమున నుపన్యసింతురు. వానిని విని యెల్లవారు నమ్ముదురు. పెక్కండ్రు మతస్థాపకు లగుదురు. వారికి శిష్యులు పెక్కండ్రుందురు. అనధికారులు శ్రుతులం బఠింతురు. కాని తత్ఫలము దుష్ఫలముగాఁ బరిణమించును. శాపానుగ్రహసామర్థ్య మడుగంటును. వంచనసేయు సామర్థ్యము వెల్లివిరియును. ధర్మకార్యసమాచరణము నశించును. ధర్మకార్యనిరతి యుపన్యాసములయందు మాత్రము నటించును. సత్యము మర్యాద లేక యుండును. అసత్యము గౌరవమును గాంచి యిల వెలయును. స్త్రీలమర్యాద లోకవిధముగా మాఱియుండును వారి ప్రాచీనమర్యాద గౌరవమునకు దూరమగును. స్త్రీపురుషుల కన్యోన్యసంగతి హెచ్చును. అదిలోకమునకు మహోపకారమనియుఁ దోఁచును. పరస్పరవంచనాదికార్యములు స్వభావము లగును. కపటస్నేహము పెచ్చుపెరుగును. నిష్కపటమైత్రి యొకానొకచోఁ గనఁబడుచు నదృశ్యమగుచు విద్యుల్లతికవలె నుండును. ఆత్మస్తుతిపరాయణత్వ మధికమగును. పరస్తుతి కార్యానుసారముగ నుండును. పరనింద యెల్లర కలవాటగును. ముఖస్తవముసర్వసామాన్య మగును. పరోక్షస్తుతి యరుదగును. వర్ణాశ్రమధర్మాభిమానము నామమాత్రముగ నుండును. వర్ణాశ్రమ ధర్మదూషణము వృద్ధినొందును. లోకవంచకులు మెండుగ నుందురు. లోకోపకారతత్పరులు మిగుల నరుదుగ నుందురు. ఇట్లు వివరింపఁబూనిన నింక నెన్నియో



విషయములు గలవు. వానినన్నింటిని జేర్కొనఁ నిపు డవకాశము చాలదు. అని మౌనివర్యుఁ డూరకుండెను. ఆవాక్కులకెంతయు నచ్చెరువందుచు మరల నిట్లు ప్రశ్నించితి.

ప్ర—మహాత్మా! సంశయింపక యడుగునంత చనవిచ్చితిరి. కానఁ బ్రశ్నించుచున్నాఁడను. మతధర్మములు పాటింపఁదగవనియు, నవి తెలివితక్కువచేఁ గల్పింపఁబడినవనియు, వానినడంగఁ ద్రొక్కినఁగాని వాస్తవమగుజ్ఞాన ముదయింపదనియు, మతధర్మములనునవి మానవునియభివృద్ధికి భంగకరములనియు, నెంతవేగమున వాని నశింపఁజేసిన నంత వేగముగా విజ్ఞానము పొడసూపుననియు, నామహాకార్యమున కెల్లరుఁ బ్రయత్నింపవలయుననియుఁ గొందఱు పలుకుదురు. ఇది సత్యమా! లేక తెలివితక్కువ ప్రసంగమా? మఱియు,

శ్లో. "చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః,
తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్."

అనుమహాభారతాంతర్గతభగవద్గీతావాక్యము నుదహరించుచు నీచాతుర్వర్ణ్యము గుణకర్మవిభాగమునుబట్టి వచ్చుచుండునుగాన శూద్రుఁ డైనను వేదాభ్యాస మొనరించిన సద్బ్రాహ్మణుఁ డగుననియు, బ్రాహ్మణుఁడు నీచకార్యరతుఁడైన శూద్రునికంటె హీనుఁ డగుననియుఁ గావునఁ బూర్వకల్పితవర్ణములు మార్పునొందఁదగుననియు భగవత్కరుణ కెల్లవారును బాత్రులే యనియుఁ బలుకుదురు. ఇందలియాథార్థ్యమును సెలవీయఁ బ్రార్థించెదను. పై సిద్ధాంతముక్రొత్తదిగానదానిననుసరించినచోఁ దండ్రి శూద్రుఁడుగను కుమారుఁడు బ్రాహ్మణుఁడుగను గావచ్చును. కొంతకాలమున కాతనిగుణములను గర్మములను

బట్టి వేఱొకకులమునకుఁ జేరవచ్చును. ఒక్కమనుష్యునిజీవితమునం దొక్కఁడే బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులనునాలుగుజాతులయందును జేరి యెన్నియో పర్యాయములు మార్పునొందుచుండవచ్చును. కావునజాతిమతములు నీటిబుగ్గలవలెఁ బ్రతిక్షణమున నడంగవచ్చును. ఈవిషయమున మీభావము నెఱుంగఁ గోరుచున్నాఁడను. మిమ్మే ప్రశ్నించి యీవిషయమును దెలిసికొనుటకుం గలకారణమును బిదప విన్నవించెదను. శిష్యరక్షణబద్ధదీక్షులు గావున మీరీవిషయమును దెలిపి నన్నుం గృతకృత్యుని జేయుదురని జమ్మియున్నాఁడను.

అనుసీనాప్రశ్నము ముగియఁగనే యామైత్రేయమహాముని జొటజొటఁ గన్నీరు ప్రవహించుచుండఁగాఁ గొంతసేపూరకుండి ధ్యానస్తిమితలోచనుఁడై కన్నులువిప్పి నిట్టూర్పులు పలుసారులు పుచ్చి దీర్ఘముగ యోజించెను. అత్తఱి నాకించుక భయము తోఁచెను. విషాదకరమగు నీప్రశ్నము నేల చేసితినని యే యాభయము. దాన నొడలు వడంకెను. మాటవెడలనంతగా నాకంపము మాఱెను. అద్దానిని గ్రహించి యామునివరుఁడు వత్సా! భయంపడకుము. నీప్రశ్నము నాకు విచారము గల్గించెనని యూహించి భయంపడ నవసరము లేదు. నీప్రశ్నము సమంజసమే. నాచింత దానఁగాదు. కాలవిపరిణామమునుగూర్చియే యని నిశ్చయింపుము. ప్రతిక్షణము వంశములు వృత్తులు మాఱుచుండుననుటకన్న దుష్కాలపరిణామ మింకేమిగలదు? భగవంతుఁడిట్లుచెప్పెనను వారుండుకాలమునకంటెఁ గలికాలము వేఱొండుగలదా? కలికాలమెంత విచ్చలవిడిఁ బరుగిడుచున్నది! ధర్మభీతి నెంతవేగముగ నెడఁబాసెను! అనియుంచుకనే పూరకుండి నన్నుం దిలకించి వత్సా! కాలత్రయమును బరిశీలించి యాయాయిప్రాణికోటి కాయాకులములు వృత్తులు కర్మానుసారము విభజించితినని భగవంతునియాశయమని గీతావాక్యము తెల్పును. ఆయాకాలానుసారము మార్చుకొనుఁడని శ్రీకృష్ణుఁడు వచింపలేదు. "తస్య కర్తారమపి మామ్" అనియెడునుత్తరవాక్యము తెల్పున దిదియే. సంసారమునకు లోఁబడితివని యర్జునుఁడు ప్రశ్నించునేమోయని "విధ్యకర్తార మవ్యయమ్" సగుణబ్రహ్మత్వమునను నిర్గుణబ్రహ్మత్వము నంగీకరించువాఁడను నేనే యని యాశ్లోకచతుర్థపాదము బోధించును. ఏయేజాతుల నెట్టియెట్టి వారు జనించి యాయాజాతిధర్మముల నభివృద్ధి చేయుదురో నశింపఁజేయుదురో వారెల్ల నాజాతి గౌరవాగౌరవములకుఁ బాత్రు లగుదురు. పతితులైనచో నరకప్రాప్తు లగుదురు. వజ్రమనుమణియందు నించుకగనో గొప్పగనో మచ్చగలిగిన నందది యల్పమని తెల్పునేకాని జాతిని మార్పఁజాలనట్లు బ్రాహ్మణుఁడు మఱియొకజాతిధర్మముల నాచరించి తనధర్మముల వదలినపుడు తత్పాపవశమునఁ దిర్యగ్యోనులయందు సంభవము గాంచును. అంతియగాని తావన్మాత్రమున వర్ణాంతరుఁ డనఁబడఁడు. అట్లుచెప్పుట న్యాయము కాదు. ఆజాతిబ్రువుఁ డనఁబడునని యెఱుంగుము. వత్సా! భగవద్గీతలు ప్రమాణములని యంగీకరించువా రింకను గలరని నీప్రశ్నమూలమున నెఱింగితిని. అటులైనచో

శ్లో. "తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవినిర్ణయే,
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి"

అను నీయది భగవద్గీతావాక్యమే కదా. దీనికేమి సమాధానము చెప్పుదురు ? స్మృతిశాస్త్రమునుసరించి కర్మముల నాచరింపవలయునని భగవంతుఁడు విధించెను. వానిని దృణీకరించినవారు గీతావాక్యములను దృణీకరింతురనుట కేమిసంశయము? దీనింబట్టి భగవద్గీతలఁ గాలక్షేపమున కుపయోగింతురనియుఁ దదుక్తధర్మాచరణము లేదనియు నిశ్చయింపకతీఱదు. అట్టివారికి గులము లేల? ఆచారము లేల? భగవంతుఁ డేల? కలికాలమునే యాశ్రయింతురుగాక. త్రికాలవేత్తలగుమహర్షులు మతధర్మముల నేర్పఱచిరి. అది తెలివితక్కువచేఁ గల్పింపఁబడిన దను వారుగలరే? వానినడంగం ద్రొక్కినఁ గాని జ్ఞాన ముదయింపదా? అదియా వాస్తవజ్ఞానము? మతధర్మములు మానవునియభివృద్ధికి భంగకరములా? కటకటా! ఎట్టిదుష్టవాక్యము వినవలసి వచ్చినది. అట్టివాక్కుల నాదరించువారు పెక్కండ్రుందురుగాక. కలికాలమున నిచ్ఛానుసార మధర్మము వ్యాపించుఁగాక. ఈశ్వరేచ్ఛ యదియే యగు. నిర్మలబీజముల భావిప్రజార్థము భగవంతుఁడు పరికించుఁగాక. వేదశాస్త్రప్రమాణబుద్ధులు కొంద ఱుండినను జాలును. ఇంతియు నీకిపుడు చెప్పందగు సమాధానము. అని యామహర్షి యేమో యోజించుచుండెను. నేనును జాలక్షణము లూరకుండి వారి కీప్రశ్నములవలన నసూయ కలుగలేదని నిశ్చయించి మరల నిట్లు పలికితిని.

మహాత్మా! మఱొక్కవిషయమును గూర్చి ప్రశ్నింప వేడుకపడుచున్నాఁడను. సెలవే విన్నవింతు. తమయమూల్యభగవదారాధనకాలమును వ్యర్థముచేయుచున్నాఁడని విసుగు



నొందరని నమ్మెదను. మీవంటినిర్మలస్వాంతులు నావంటియల్పమతికి దొరకు టెట్లు?

అనునాప్రార్థనము విని యించుక నవ్వి వత్సా! ఏల జంకుపడియెదవు? అడుగుము. కలియుగవార్తాశ్రవణమున నించుక యచ్చెరువు కలుగుచున్నది. నీ మదింగల శంకాలేశములఁ దీర్పఁబూనియే కాచియుంటిని. భగవదాజ్ఞ మెయి నీవరుదెంచితివి. కడుంగడు సంతోషించుచున్నాఁడను. అని, యామైత్రేయముని పలుకఁగా నిర్భయమున నిట్లు ప్రశ్నించితిని.

ప్ర—ఈప్రస్తావ మేలయని మాఱుపలుకక యీపాదసేవకుని ప్రార్థనమును జెల్లింపుఁడు. కొందఱు వృద్ధులు తమరు మా దేశము నుద్ధరింప దయచేయుదురనియుఁ గ్రొత్తయాచారములు నెలకొల్పి యెల్లరఁ బరిశుద్ధాత్ములనుగా నొనరింతురనియుఁ బలుకుదురు. వీరభోజవసంతరాయలని తమకుఁ బేరు గల్గునని కొందఱందురు. మఱికొందరు తమ రవతరించితి రందురు. ఇంకనుంగొందఱు తమరొక్కమహాత్ముని యం దావేశింతు రందురు. అపుడు వర్ణాశ్రమధర్మములు బూటకములని మీరుపదేశింతురనియు మఱికొంద ఱందురు. పెక్కండ్రు పెక్కురీతులఁ బలుకుచున్నారు. ఇం దెంతమాత్రము సత్యము గలదు? తమ రింతదనుక వర్ణాశ్రమధర్మములు తాఱుమాఱయ్యెనని నేఁ జెప్ప విని చింతించితిరి కదా. అట్టిమీరె ట్లుపన్యసించి యవి నిరర్థకములని నిరూపింతురు? ఈ సంశయముఁ దీర్చి నన్నను గ్రహింపుఁడు. అని మఱియేమియుఁ బలుకక యూరకుంటిని. నాప్రశ్నము ముగియుట కించుకముందే మోమునఁ

క్రోధావిర్భావలక్షణములు తోఁచెను. బొమ్మ లించుక ముడివడియెను. అధరము కంపించెను. దేహమంతయు నించుక చలించినట్లే నామదికిఁ దట్టెను. అత్తఱి నాకు స్వామీ! యీక్రోధము నన్నేమి చేయునో కదా యనుశంక జనించెను. దాన బుద్ధితక్కువయగుటఁ బ్రశ్నించితినే. ఇఁకఁ జేయు నుపాయమేది? నాగతి యేమగును? మహాశాంతాత్ముని మోమునఁ గోపలక్షణము లగపడుచున్నవే! నన్ను రక్షించు వా రెవ్వరు? అనునూహ కలుగఁగనే యెవ్వరో వీఁపును దట్టి భయంపడకుము. అని హెచ్చరించిన ట్లయ్యెను. వెనుకకు దృష్టిని బఱపితిని. కాని యందెవ్వరు కనఁబడ లేదు. శ్యామసుందరమూర్తియే యైయుండునోపునని నిశ్చయించి యాకస్మికముగా భీతితొలఁగి ధైర్యోత్సాహములు కలుగుట కానందించి యుత్తరమునకై యెదురుచూచుచుంటిని. ముహూర్తమాత్రము వారిమోమును జూడక క్రిందుచూచుచుంటిని. తలయెత్తి మైత్రేయుమోమును జూచితిని. అత్తఱి నే ననుకొనినరీతి మహత్తరకోపమాకృతిందాల్చినయట్లు కనంబడియెను. కాని యంతటి కోప మామోమునఁ దాండవమాడుచుండినను, నాకించుకంతయు భీతి కలుగక పోవుట భగవదనుగ్రహ మనియే తలంచితిని. అంతలో నామైత్రేయునిమోము వింతగ మారెను, సుముఖముగఁ దోఁచెను. ఇంక నాప్రశ్నమునకు బదులు వచ్చునన్నయాశ జనించెను. ఇంచుకసేపు సమాహితచిత్తుఁడనై యుంటిని. అంత నామహర్షి నాపై దృష్టినిలిపి



ఉత్త—వత్సా! నీ ప్రశ్నము నాకత్యంతవిషాదమును గల్గించినది. దాన నీపై నాకాగ్రహము లేదు. కాని లోకమున నెందఱు ధూర్తులు కలరు? వారి యసందర్భప్రలాపముల కర్థము గలదా? వారిమాటల నమ్మువారును బెక్కండ్రు కలరనుటయే విషాదమును గల్గించెను. కానిమ్ము. కలికాలమున నింకనిట్టి వెన్నియో జరగఁగలవు. ఎందఱెందఱవతరింతురో వచింపఁదరముకాదు. కలికాలప్రారంభమునందే యిట్టులుండఁగా నింక నాకాలము నంతరమున నంతమున నెట్టివిచిత్రములు కలుగునో! ఇఁక నుత్తరమును వినుము. భగవంతుఁ డేయేకారణముననేనవతరించును. లేక తనయంశమునో, తదేకదేశమునో, యొకరియందుఁ జేర్చును. పరశురామవ్యాసాదులట్టియవతారపురుషులే యని యెఱుంగుము. మేమన్ననో భగవత్పాదసేవకులము. తత్సేవచే నొకయానందముగలుగునని నమ్మియున్నవారము. ఒకప్పు డద్దానిననుభవించుచుండుటయుఁ గలదు. ఎప్పుడేనొక్కక్షణకాలమాయానందను ననుభవించునదృష్టముకలదా యని యహోరాత్రములు పరాత్పరపాదారవిందముల ధ్యానించుచునుండు మే మవతరించుట యనఁగా నసంగతము కాక వేఱేమగును? సర్వదా యిది యనృతము. ఎవ్వరో ధూర్తులు కల్పించి గౌరవము నొందవలయునని ప్రవర్తింతురని తోఁచెడిని. ఇట్టి కల్పనల నమ్మకుము. నాయవతారకల్పనమున నేమేని సనాతనవర్ణాశ్రమధర్మములకు హాని కలిగినదా? తెలుపుము. విని విషాద మనుభవింతును. అని యూరకుండెను.

నేను నామాటల కద్భుతంబందుచుఁ దెలిసినవిషయమును దాఁచిన శపించునేమోయన్న భీతిచే నిట్లు పలికితిని. మహాత్మా! పరిశుద్ధచిత్తమున్నంజాలుననియుఁ, బ్రాఁతయాచారములు, యజ్ఞాదికర్మములు వదలవలయుననియు, దానిచే జగద్గురుదర్శనమగుననియు ముక్తి గలుగుననియుఁ గొందఱుపదేశించుచుండఁగా విన్నాఁడను. అనఁగనే మైత్రేయమహర్షి చెవులు మూసికొని హరిహరీ! నాకేమి దుష్టగ్రహచారము పట్టినదో తెలియదనుచుఁగన్నీరువదలెను. నేనేలయీమాటలుచెప్పితినని నేనును విచారించితిని. కొలఁదినిమేషముల కాముని వాక్కులిట్లు వెడలెను. వత్సా! ఒకమాట చెప్పెద. చక్కఁగా నాలకింపుము. చిత్తము పరిశుద్ధముగా నుండవలయునన్న ననేకసత్కర్మముల నాచరించుచు, యోగానుష్ఠానము చేయుచుఁ గర్మఫలము నించుకంతయుఁ గోరక భగవత్పాదారవిందములకే సమర్పించుచు ననేకజన్మముల నీరీతిగా నాచరించినఁ గాని కలుగదు. స్వేచ్ఛగాఁ జరించుచు నిష్ఠాహారముల నియమము లేక భుజించుచు నెల్లరతో సర్వదా మాటలాడుచు నుండువారికా చిత్తశుద్ధి కలుగుననుమాట గగనకుసుమమే యని నమ్ముము. శిష్యుల నభివృద్ధిచేసి దానఁ గీర్తి సంపాదింపఁ గోరి తెలియనివిషయములఁ దెలిసినట్లుపన్యసించుచు నుండువారు దాంభికు లనఁబడుదురు. వారికేవిషయము తెలియదు. జగద్వంచకులు. రామకృష్ణాద్యవతారలక్షణము లెట్టివో పురాణములనుండి గ్రహించితివి కదా. వీరియం దాలక్షణము లున్నవా? వేదములు ప్రమాణములు కావనువారు నాస్తికప్రాయులుగాక మఱేమగుదురు? వారిమాటలనమ్మువారు



మఱింతయజ్ఞానులు. ఒకప్పుడు వారిమాటలునమ్మినను ఆవిశ్వాసము చిరకాలముండదు. క్షణభంగురమన్న నీతి కుదాహరణముగనుండును. ఆయుపన్యాసములకుఁగాని వారియుపదేశములకుఁగాని మూల్యముశూన్యమే. కావున నట్టివారిమాటలను సాధువులు నమ్మరు. నమ్మువారే యధికసంఖ్యాకులందు వేని వారజ్ఞానప్రధానులు. మతతత్త్వము వారెఱుంగరు. అట్టివారిసంఖ్య యెంతవృద్ధిగాంచిననేమి? వారెల్లఁ గలిపురుషాంశము గలవారే. కావున సనాతనధర్మము నశించునని భయంపడకుము. అది కాలానుసారము క్షీణించినట్లు కనఁబడినను మరల వృద్ధి నొందఁ గలదు. దాంభికులమాటలకుఁ జెవియొగ్గకుము. స్వేచ్ఛాప్రవర్తకులకు వేదమార్గములు గిట్టవు. అవి వారిస్వేచ్ఛనడ్డగింపఁ జూచును. కావున వారు బౌద్ధతుల్యులు. నాయవతారమని పల్కువారు వంచకులని తలంపుము. నే నెవ్వరియందు నావహింపఁజాలను. భగవత్పాదపద్మములయం దావహింప నాతలంపూహించుచున్నది. అది యెప్పుడగునో అపుడే కృతార్థుఁడ నగుదును. మహర్షులు లోకవ్యవహారములయందుఁ బాల్గొనరు. వారు నిస్సంగులుగా నుండఁగోరుదురు. నీప్రశ్నమునకు బదులుచెప్పితిని. మఱేమి వినఁగోరుదువు?

అని మైత్రేయుఁడు పలుక నాకచ్చెరువు చింతయుఁ గలిగెను. లోకమున నెందఱెన్ని వేషములఁ దాల్చుచున్నారన్న యూహ కలిగెను. అయిన నికఁ బ్రశ్నింపకయుండుట మంచిది గాదనియుఁ దోఁచెను. వారికి నాయందుఁ గలవాత్సల్యము మఱింత నన్నుఁ బ్రోత్సహించెను. ఇట్లు మరలఁ బ్రశ్నించితిని.

ప్ర—మైత్రేయమునీంద్రా! శ్రీమద్భాగవతమున విదురునకుఁ దమరు వర్ణాశ్రమధర్మములంగూర్చి యేమి యుపదేశించితిరి? ఆయుపదేశమునకు విరుద్ధముగాఁ గాలము మాఱినందున మీరు కాలానుసారము మాఱి వర్ణాశ్రమధర్మముల వదలవలయునని బోధించితిరని తెలుపుచున్నారు. ఇందలి యాథార్థ్యము నెఱుంగఁ గోరుచున్నాఁడను.

అనునామాటలు ముగియఁగనే యామైత్రేయముని నన్నుం గాంచి బాలకా! శ్రీమద్భాగవతమున విదురునకు నాకు సంవాదము గలదంటివే. దానింజదివితివి. నే నేమని విదురునకుం దెల్పితినో యెఱింగితివికదా. వర్ణాశ్రమధర్మముల వదలవలయుననుటకంటెఁ బాపము వేఱొక్కటి కలదా? అదినాస్తికులు పలుకుమాట. బదులుచెప్పెద వినుము.

ఉ—కర్మము లనేకప్రకారములు. అందఱకన్ని రూపముల నవి ప్రతిఫలించుచుండును. సుఫలదుష్ఫలము లందఱకు సమానములు కావు. ఏయేధర్మముల నెవ్వరెవ్వ రాచరింప నర్హులో వారొనరించిననే యవి ఫలమునిచ్చును. రాజసింహాసనమున నితరులు కూరుచుండ రాజ్యలక్ష్మి వారికిం జేకూరునా? అట్లే వర్ణోచితకర్మములునని యెఱుంగుము. స్వస్వవర్ణోచితకృత్యములను భక్తిమై నొనరించినచో ఫలము సమానముగాఁ గల్గును. పౌండరీకము చేసినవిప్రునకు, ఖలయజ్ఞము భక్తిభావమునఁ జేసినశూద్రునకు ఫలము సమానముగా స్వర్గమున లభించును. శూద్రుఁడు పౌండరీక మొనరించినను విప్రుఁడు ఖలయజ్ఞము సులభము కదా యని యాచరించినను ఫలము శూన్యముమాత్రమేగాక విపరీత



ముగాఁ బరిణమించును. మంత్రసహితముగాఁ గర్మములు చేసినవిప్రునకు, మంత్రరహితముగాఁ గర్మములఁ జేసినశూద్రునకు దేవతలు పితరులు సమానముగా దయచూపుదురు. కావునఁ బక్షపాతము దేవపితృమునులకు లేదని యెఱుంగుము. తారతమ్యము లేకలోకప్రవృత్తి సాగదు. ఎల్లరురాజులైనను, ఎల్లవారుసేవకులైనను రాజ్యపాలనము సాగదు. రాజు సేవకుఁడు ననుభేద మేల యుండవలయునని ప్రశ్నింపరాదు. ఆప్రశ్నము తెలివితక్కువనే తెల్పును. రాజసేవకులకు భేదము కల్పించినందున దేవతలు పక్షపాతము గలవారనరాదు. కర్మానుసారము మర్యాద కలుగుచుండును. కొందఱు చిరకాలము జీవించుటయు మఱికొంద ఱల్పకాలమునమరణించుట యేల యని ప్రశ్నించు టెట్టిదో యీప్రశ్నము నట్టిదియే యగు. ఏకాలమునఁ గాని మానవులందఱొక్కరీతిగా నుండరని నమ్ముము. దేవతలట్టివారే. సింహమున కేల యంతబల ముండవలయు? నక్కకేల యుండ లేదు? అనిప్రశ్నించిన లాభ మేమి? కర్మములు బహువిధములని, తము చేసికొన్నకర్మముల ననుసరించి జన్మము కలుగునని, ఆజన్మమునకుఁ దగినకర్మముల నాచరించినను త్తమజన్మము కలుగునని యెఱుంగవలయును. ఏజాతియందైన నుత్తమజ్ఞానముకలవారు ముక్తు లగుదురు. బ్రాహ్మణుఁడై పుట్టినఁ గాని ముక్తిలేదని వాదించువా రల్పమతులు. అట్టినిర్మలజ్ఞానము కలుగుటకే వర్ణాశ్రమధర్మములు నియమింపఁబడినవి. మహాపురుషదర్శనాదులవలన నేజాతికిఁగాని నిర్మలజ్ఞానమల వడవచ్చును. దాన వాఁడు ముక్తినొందును. కావున నట్టి

ముక్తివిశేషవిధి కుదాహరణ మగును. ఎల్లవారికి నది లభింపదు. వత్సా! వర్ణాశ్రమధర్మములు నిరర్థకము లనువారి కంటె మూర్ఖులు గలరా? భక్తికెల్లవారు సమానులే యనవచ్చుఁ గాని యది యెల్లవారి కొక్కరీతిగా ఫలము నీఁజాలదనిమాత్ర మెఱుంగుము. ఏల? ప్రహ్లాదునివలె నెల్ల భక్తులు భగవత్కరుణ కేలపాత్రులు కాఁగూడదు? భగవంతునకుఁ బక్షపాతము లేదే? అన్న లాభ మేమి? ఈనియమముచేతనే యెల్లవారు నొక్కవిధమగుకర్మములను జేసినవారు కారనియుఁ దమకర్మముల ననుసరించి ఫలములు గలుగుననియు నెఱుంగవలయు. వేదములు శాస్త్రములు పనికిరావనియు, నెవరికిఁ దోఁచినట్లు వారు ప్రవర్తింపవలయుననియు, నిర్బంధములు వృద్ధికిఁ బ్రతిబంధకము లనియు వాదించువా రల్పమతులు. తొలుత నిర్బంధము లుండవలసినవే. అవి లేకున్న మానవుఁడు బుద్ధిమంతుఁడు కాఁజాలఁడు. బాలుని స్వేచ్ఛగా వదలినచో వాఁడు చెడిపోవును. ప్రేమముననే వాని నిష్టానుసారము పోవకుండ నిర్బంధించి వానివృద్ధి కనువగుత్రోవలను దెల్పుచుండవలయుననియే శాస్త్రము లుపదేశించును. అంతియగాని వానిపై నలుకపూనుమని యేశాస్త్రము తెలుపలేదు. వేదములు సనాతనములనియు, నవి యాజ్ఞాపించినట్లు నడువకయున్న మానవుఁడు భగవత్కరుణకుఁ బాత్రుఁడు కాఁజాలఁడనియు దుష్కర్మముల నొనరించినవారు తెలిసికొనఁజాలరు. అట్టివారికి నమ్మకముపుట్టింపఁ బూనుట యంతమంచిపని కాదు. అది ఫలింపని పని. కాన వ్యర్థాయాస మగు. కర్మాసక్తులు కానియలసులే



యితరుల కట్లు బోధింతురు. వారి ననుసరించువా రట్టివారే. వారినిగుఱించి చింతించిన లాభ మేమి? కలియుగమునఁ గర్మముల నాచరించువా రత్యల్పసంఖ్యాకులు. ఆస్తికప్రాయులు పెక్కండ్రుందురు. కలియుగస్వభావ మదియే కాన దానిం గూర్చి చింతించి లాభము లేదు. విదురుఁడు నన్నుం బ్రశ్నింపఁగా నే నిట్లు పల్కితిని.

శ్లో. "ముఖతోఽవర్తత బ్రహ్మ పురుషస్య కురూద్వహ,
యస్తూన్ముఖత్వాద్వర్ణానాంముఖ్యోఽభూద్బ్రాహ్మణో గురుః.
బాహుభ్యోఽవర్తత క్షత్త్రం క్షత్త్రియస్తదనువ్రతః,
యో జాతస్త్రాయతే వర్ణాన్ పౌరుషాన్ కంటకక్షతాన్. ౩౧
విశో వర్తంత తస్యోర్వోర్లోకవృత్తికరీర్విభోః,
వైశ్యస్తదుద్భవో వార్తాం నృణాం యస్సమవర్తయత్. ౩౨
పద్భ్యాం భగవతో జజ్ఞే శుశ్రూషా కర్మసిద్ధయే,
తస్యాం జాతః పురా శూద్రో యద్వృత్త్యా తుష్యతే హరిః.
ఏతే వర్ణాస్స్వధర్మేణ యజంతి స్వగురుం హరిమ్,
శ్రద్ధయాత్మవిశుద్ధ్యర్థం యజ్జాతాస్సహ వృత్తిభిః." ౩౪
శ్రీమద్భాగవతము. ౩స్కం. ౬ అధ్యాయము.

ఇదియే నాయభిప్రాయము. అపు డిట్లు పలికి యిపుడు మతమును మార్చుకొని తుచ్ఛవాక్కు లేల పల్కుదును? అట్లు నేను బల్కితినని వంచకులు పలికినను లోకులు బుద్ధిమంతులే యైన నమ్మరు. దుర్బుద్ధులు నమ్మిన నేనేమి చేయఁగలను? అని పలికి యామైత్రేయముని యూరకుండెను.

వారి యాశయము చక్కఁగా నెఱింగి నేనేమియు మాటలాడక కొంతదనిమేషము లుండి మహాత్మా! సర్వసంశయ

ములు తీఱినవి. తమపాదదర్శనమునఁ గృతార్థుఁడ నైతిని. ఇఁక నాకుపదేశింపఁదగు విషయములను దెల్పి ధన్యుం జేయుఁడు. నాకేమి కావలయునో నేనే యెఱుంగఁజాల కున్నాఁడను. అని పలికి యూరకుంటిని.

మైత్రేయమహాముని వత్సా! గురూపదేశమునొందినవిషయమునే చక్కఁగా నభ్యసింపుము. దేవతాద్వేషము నీకు లేకుండుట నీపూర్వకర్మవిశేషము. నీవభ్యసించుయోగమే చాలును. ఉపాసించునపుడు జపమాలికపై దృష్టి నునిచినను వదలినను దేవతాపాదారవిందములయం దునుచుట ముఖ్యము కదా యని నీవూహించినయది సత్యమే. సంఖ్యలేక చేసిన జపము ఫలించదనుట పామరులకొఱకు. నీవు నమ్మియున్న దేవత సత్త్వరూపిణి. కావున సర్వదా నీకు మనోమోదము నొసంగఁజాలును. విగ్రహార్చనము మానితివి కాన నాయుపదేశమావిషయమున నీకక్కఱలేదు. అహంకర్తృత్వమును మాని యాపరమేశ్వరినే నమ్మియున్నాఁడవని యెఱుంగుదును. ఆదేవతయే కదా నిన్నిక్కడకుం దెచ్చెను. ఆపరమేశ్వరికరుణకుం బాత్రుఁడవు కాన నిన్నాశీర్వదించుచున్నాఁడను. ఇఁకఁ బొమ్ము. మేమును యోగనిష్ఠ నుందుము. కన్నులు మూసికొనుమని యామహాత్ముఁ డాజ్ఞాపించెను. నే నట్లే చేసితిని. కన్నులు తెఱచునంతలో శ్యామసుందరచక్రవర్తి నన్నెచ్చటనుండి పొమ్మనెనో యాచోట నుంటిని. నాపార్శ్వమున నామహాపురుషుఁడు తోఁచెను. వారి దర్శనమున నాకుంగల్గినయానందపారవశ్యమునకుఁ బరిమితియే లేకుండెను. ఆమహాత్మునింగాంచుచు నానందబాష్పములు ధారగాఁ బ్రవహింప నూరకుంటిని. శ్యామసుందరమూర్తియు బాల



కా! వేఱొకచోటు కనఁబఱచెద. రమ్ము. అని ముందు నడువ సాగెను. నేనును బోవసాగితి. వేగమున నడచుచుండ నొకశిఖరము దృగ్గోచరమయ్యెను. ఇంతకుముందుగాఁ జూచినతావునకుఁ బడమటిభాగమున నది యున్నట్లు పొడకట్టెను.

### అద్భుతశిఖరము.

ఆశిఖరమును జూడఁగనే నాచిత్తమున నొకవింత దోఁచెను. అదియొకరమ్యహర్మ్య మైనట్లును, దానియందుఁ బెక్కండ్రుదేవత లుండినట్లును దెల్లముగ నా కగపడియెను. ఏమియుందోఁపక నిలుచుంటిని. వెనుకకుఁ దిరిగి చూచి కుమారా! ఏమట్లు నిలుచున్నాఁడవు! దీనిసొబగు చూచియా? నాచెంతకు రమ్ము. అని పిలువ నేను శ్యామసుందరమూర్తిదరి కరిగితి. వ్రేలు చూపుచు దానింజూడుము. ఇదియే యద్భుతశిఖరము. ఇది యున్నయట్లు మానవు లిటీవలఁ గనుఁగొనిరి. మన మింతకుముందు చూచినశిఖరమున కిది పశ్చిమభాగమని యెఱుంగుము. ఈశిఖరము దూరముననుండి పరికించిన యంబరమున మేఘమాలికరీతిఁ గనఁబడును. దీనియున్నతము సార్ధక్రోశద్వయము. (28278 అడుగులు. అనఁగా నైదుమైళ్లు 2 ఫర్లంగులు. 186 గజములు) అద్భుతాకృతిగలది. చూచువారల కిది యొకహర్మ్యముగాఁ గనంబడును. దీనియందు సిద్ధులు నివసింతురు. వేనవేలుగాఁ గనఁబడుదురు. వారెల్ల భగవదారాధనతత్పరులు. మర్త్యలోకమునకు మేలుగోరువారు. ఆసిద్ధులు రెండుతెగలుగా నున్నవారు. పితృదేవతలకు సంబంధించినవారు కొందఱు దేవతలకు సంబంధించినవారు కొందఱు. అందుఁ బితృసంబంధము గలవారు తమతమగోత్రాభివృద్ధినే

కోరుచుందురు. దేవతాసంబంధముగలవారు సకలప్రజాభివృద్ధిని గోరుదురు. ఇదియే వారికిం గల భేదము. నాప్రేలుమూలముగాఁ జూడుము. అల్లదో యొకవృక్షషండము గనంబడును. దానినడుమ నొక యాశ్రమమున్నది. చూడుము. కనఁబడుచున్నదియా? పరికింపుము. కనఁబడకున్నను మోమోటమిఁ గనఁబడినదనకుము. అనఁగా జక్కఁగాఁ గానంబడినది. తమయనుగ్రహమున్నఁ గానరాని దెద్ది? అని పలికితిని. నవ్వి యాశ్యామసుందరమూర్తి వత్సా! ఆయాశ్రమమున సిద్ధులు పెక్కండ్రుగలరు. నరనారాయణులను నాదిమమునులు కొంతకాల మిందు నివసించి తపము చేసిరి. ఆయాశ్రమమునకుఁ గొంతదక్షిణభాగమున నొకసానువు కనంబడును. దానినుండి యొకనది ప్రవహించుచున్నది. చూచితివా. ఆజలము వెంటఁ బెద్దకొండలవలెఁ గొన్ని పడుచున్నవి. ఏమని నీయూహ? అనఁగా నవి పర్వతశిఖరములంటిని. పక్కన నవ్వి బాలకా! కాదు కాదు. అవి తుహినము గట్టిపడఁగా గండోపలములవలెఁ గానంబడును. మంచుగడ్డలు సుమా! అవి కరఁగఁజాలవు. జలమున నుష్ణగుణము లేనికతన నాజలమున మునుఁగుచుఁ దేలుచునవి పడుచుండును. అవి సర్వదా జలవేగమున నాకృష్టములై పడుచునే యుండును. ఆచెంత నెవ్వరుగాని నివసింపఁజాలరు. ఆజలపతనస్థానమున నొకగండోపలము గలదు. అదియే లేకయున్న నీపాటికి భూమిని వివరముపడియుండదా? ఈనదీవేగమును భరించుట కలవియగునా? ఈనదియే గంగానది కుపనదియై స్వకీయజలప్రవాహమున దానిని వృద్ధిచేయుచుండును. ఇందు మునివరులు త్రికాలములయందు స్నానము చేయుచుందురు. కొం



తకాలమీ జలము గడ్డకట్టినట్లుండును. కాని యట్టిమాసములయందు దుర్భరశీతజలమున మహాఋషులు స్నానము చేయుచునే యుందురు.

ఈశిఖరమున నొక్కవిశేషము కలదు. ఈశిఖరోపరిభాగము స్పష్టముగాఁ బరికింప శక్యముకాదు. సూక్ష్మదృష్టి నొసంగెద. పరికింపుము. శ్యామలవనావళి కనఁబడుచున్నది కదా. అందు దృష్టి నిలిపి చూడుము. ఒక్కచెట్టునుండి వేఱొక్కవృక్షమున కెగురుచున్నపక్షులను జూడుము. అవియే ఋషిపక్షులు. వానినే గబ్బిలము లందురు. వానివర్ణము లనేకములు. ఎంతపెద్దవిగా నున్నవో చూడుము. ఈశిఖరమునఁదప్ప నింకెక్కడ నిట్టివి లేవు. వృక్షశాఖలఁ గదలక మెదలక యున్న జంతువులఁ గాంచితివా? అవి వానరములు. నా తర్జనిమార్గమున లక్ష్యమును భేదించునట్టి దృష్టిని బఱపుము. ఆతెల్లనివృక్షము చెంత నున్నదేదో తెలిసికొంటివా? అదియొక చిఱుతపులి. అది పరుండియున్నది. ఇప్పుడే మదపుటేనుఁగంత యున్నది. లేచినప్పు డెంత యుండునో యూహింపుము. ఇట్టిచిఱుతపులు లింకెందును గానరావు. ఈజాతిలో ననేకవిధములు గలవు. వానినెల్ల నిపుడు తెలుపవలనుపడదు. ఈశిఖరాగ్రమున శ్రీభవానీపరమేశ్వరులు కొలఁదిదినములు నివసింతురు. ఆచోటు పరమపావనమని మహర్షులు దేవతలు దర్శించి పోవుచుందురు. ఒక్కముహూర్తమాత్ర మోర్చుకొనుము. సంతసముప్పొంగ నొక్కవిశేషము చూడఁగలవు. అనిపలుకుచుండఁగనే యత్యంతదూరోర్ధ్వభాగమున మేఘమాలికవలె నొక్కవస్తువు నా నేత్రములకుఁ బండువు గావించెను.

దానిం గాంచినంతనే నాకు నచ్చెరువుగల్గ శ్యామసుందర మూర్తీ! ఇదేమని ప్రశ్నించితిని. నవ్వుచు నామహాత్ముఁడు వత్సా! అది యొకవిమానము. నీవు దానిని మున్ను చూచిన గండభేరుండపక్షియని భావించి కదా ప్రశ్నించితివి. అందున్నవారు దేవతలు. విమానారూఢులై తమయన్నులమిన్నలం గూడి విహరింప నరుదెంచినవారు. ఈశిఖరమునఁ గల పార్వతీపరమేశ్వరావాసముం జూడ వచ్చియిందుఁ గొలఁదిముహూర్తము లుందురు. అందున్నవారు స్పష్టముగాఁ గనఁబడుచున్నవారా? అన లేదంటిని. ఇంకొక్కసారి చూడుమనియె. అంతలో నాకన్నుల కొక్కక్రొత్తచూపు కలిగెను. అందున్నవారెల్లఁ జెంతనున్నయట్లే కనఁబడిరి. వారిదివ్యతేజస్సు నాదృష్టి చూడఁజాలెను. ఔరా! వారియాభరణములు విచిత్రతమములు. అనుపమానములు. అసాధారణములు. వారిచెంతనున్న కాంతలు పదాఱువర్షముల ప్రాయములు కలవారు. వారింగాంచి నమస్కరించి మహాత్మా! వీరెవ్వరని మరల ప్రశ్నించితిని. కరుణచే నాశ్యామసుందరమూర్తి బాలకా! దేవతలని చెప్పితిని గదా. వారిపేరు లిపుడు చెప్పరాదని మానితిని. ప్రశ్నింపకుము. అన విని యిందఱు కాంతామణులు కలరు. కాని యొక్కరిచెంతను శిశువులు లేరే. ఏల యని ప్రార్థించితిని. దానికి బదులు చెప్పఁబూని తొల్లి దేవతలను బార్వతీదేవి సంతానహీనులగుదురని శపించెను. శాపమునకు ముందుగాఁ బుట్టినవారు తప్ప మరల సంతతి లేదు. అందు దివ్యసింహాసనమునఁ గూరుచున్నవాఁడు జయంతుఁడు ఇంద్రపుత్త్రుఁ డనియెను. నేనామాట విని



మహానుభావా! చిన్ననాట నేను జంపూరామాయణమును బఠించితిని. అందు

“అనపత్యానథామర్త్యాః బహుభార్యాంచ మేదినీం,
అకరోదంబికాశాపః పుత్త్రాభావసముద్భవః.”

అనుశ్లోకము గలదు. షణ్ముఖజననఘట్టమున దీనిం జదువునపుడు కల్లయని భావించితిని. ఇపు డట్లుభావించుట తప్పని తెలిసెను. అనఁగానే శ్రీశ్యామసుందరుఁడు వత్సా! తెలియని వన్నియుఁ దప్పులని భావించుమూర్ఖులయాశయము నంగీకరింపకుము. దేవరహస్యములు మానవుల కగమ్యములు. అల్పమతులు దురూహములగువిషయము లసత్యములందురు. ఆమాటల విశ్వసింపకుము. మహర్షి వాక్యము లనృతములు కావని నిశ్చయింపుము. అని మందమందమృదూక్తులం బలుక విని మరల నిట్లు ప్రశ్నించితిని.

విమానము లిపుడు మానవలోకమునఁగలవు. వానియాకృతికిని దీనియాకృతికిని బోలికయైనను సరిపడదు ఏల? నాకుం దెల్పుమా యనగానే పక్కున నవ్వి యేల యిట్లు ప్రశ్నించెదవు. ఇవి మంత్రసిద్ధములు. కామగమనములు. ఏనాటికిఁ జెడునవి కావు: తపఃఫలసంజాతములు. ఇవొక్కక్షణము స్వర్గమునకుం బోవఁగలవు. మానవకల్పితములు సాపాయములు కృత్రిమములు వానికి వీనికిని సాటి యెట్లు? ఈ శిఖరమును బరిశీలింపఁగోరిన మానవులు భగ్నాశులై పోయిరి. ఈ హిమాలయమునఁగల విచిత్రము లేకాలమునను మానవులకు గోచరింపవని నమ్ముము. బుద్ధిమంతులు తపస్సొనరించి దైవబలమున వీనిం జూడఁగలరు. మానవబుద్ధిబలమే కార్యక్షమమని భావించువారి కీపర్వతవిశే

షయములు దుర్జ్ఞేయములని నిశ్చయింపుము. ఇంక నీశిఖరమునఁ గలవిశేషములఁ గనఁబడఁజేసెదనని పలుకునంతలో మేమిరువురమా శిఖరాగ్రమున నుంటిమి. నాయొడలు కంపింపసాగెను. భయంపడకుమా. హిమానీబాధ నిన్నలేముకొనఁ జాలదని యాపరమేశ్వరుఁడు హెచ్చరించెను. దాన ధైర్యము యథాపూర్వముగా నాకుం గల్గెను. అత్తఱి నామహాపురుషుఁ డిట్లనియె.

పరమేశ్వరస్థానము.

వత్సా! ఇదె మున్ను తెల్పినపావనస్థానము. ఈవటమహీరుహముక్రింద నీశ్వేతపాషాణముమీఁదఁ బార్వతినిగూడి పరమేశ్వరుఁ డుండును. ఆతరుణమున బ్రహ్మాదు లాయాదివ్యదంపతులఁ గొలువ నరుదెంతురు. అటు చూడుము. ఆచోట మునులు కూరుచుండువారు. పరమేశ్వరుఁడు వారికిఁదత్త్వము నుపదేశించును. ఈపాషాణమునకుఁ దలసోఁక నమస్కరింపుము. అని పలుక నట్లే నమస్కరించితి. ఆచోటునకు దక్షిణభాగమున నున్నసరోవరమును జూపి యాసరోవరజలముల శిరస్సునఁ జల్లుకొనుము. ఆసరస్సు పార్వతీసరస్సనుపేరం బరఁగు. ఆదేవి యందు నప్సరఃకాంతలంగూడి జలకమాడును. అందెవ్వరుగాని మునింగిన స్త్రీలగుదురని యాశర్వాణి మున్ను నియమము చేసెను. కావునఁ బ్రమాదమున స్నానము చేయుదువేమో యనఁగా మహాపురుషా! ప్రమాదంపడి మునిఁగి స్త్రీనైన నన్నుఁ బురుషునిగా మార్ప నీవుండలేదా యంటిని. నవ్వి శ్యామసుందరమూర్తి తెలియక యిట్లు పల్కితివి. ఆమహాదేవియానతి మీఱ నెవ్వరికేఁ దరమా? త్రిమూర్తులా జగజ్జనని మ్రోల నేపని చేయశక్తులు గారని నమ్ముము. నీవు భక్తిభరితస్వాంతుఁడవై యుపస్పర్శన మాచరించి రమ్ము. వంశమునకొక్కఁడవేకదా పురుషుఁడవు. స్త్రీత్వమందిన నెట్లు? అని పరిహసింప నామహాత్మునానతి మాలింబాల్చి యట్లే యొనరించితిని. ఆసరోవరమునకు నలుఁగడల మహీరుహాము లంబరమును ముద్దుపెట్టుకొనుచుండెను. వానిపై ననేకపక్షులు కూరుచుండి యానందమునఁ గిలకిలాలాపములు సలుపుచుండెను. అవి యెట్టివారికైన నానందమును గూర్పకమానవు. ఒక్కవిధమగురంగుగలపక్షు లొక్కచోఁ గూరుచుండఁ జూడఁ జూడ వేడుకగా నుండెను. ఆపతత్త్రులచెంత వింతవింతరంగులుగలవానరము లుల్లాసమునఁ గిచకిచలాడుచు నుండెను. వానిం గాంచినంతనే భీతిజనించెను గాని వానినించుకతడవు చూచినంతనే యుల్లాసము గలిగెను. అవి పరమసాధుజంతువులనియే తోఁచెను. క్రోఁతిచేష్టలనుమాట యటఁ గల్లయాయెను. అందుఁ గొన్ని నీలవక్త్రములఁ గన్పట్టెను. అవిమాత్రము నన్నుఁ జూచి వింతపడి చెంతకరుదెంచెను. కాని యవిచెంతకు రాఁగా నాయొడలువడఁకసాగెను. శ్యామసుందరమూర్తి వత్సా! భయంపడకుము. ఇంచుక వానిమనస్థితిని బరిశీలింపుము. ఆవల నీకే యానంద ముదయించుననియె. ఎట్లో యామాన్యునిమాటఁ బట్టియుంటిని. అవి చెంతకరుగుదెంచి నిక్కిచూచి నాలుగు ప్రక్కలు తిరిగి మరల నన్నుంగాంచి యేమో మాటలాడెను. ఆమాటలయర్థము నేనెఱుంగఁజాలనైతిని. మహాపురుషుఁడబ్బాయీ! యీస్థలమునకు మానవులు రాఁజాలరే. నీ వెట్లు వచ్చితివని యడుగుచున్నవనఁగా నీమహాపురుషుని సాయమున నని బదులిడితిని. ఆమాటలయర్థము నెట్లు తెలిసికొనెనో

యెఱుంగఁజాలను గాని వెంటనే యథాస్థానమున కరిగి వాని జాతివానరములతో నేమేమో చెప్పుచు నవ్వుకొనుచుండుటఁ గన్నులారఁగాంచితిని. ఆవిచిత్రచర్య యావజ్జీవము మఱపునకు రాదని గట్టిగాఁ జెప్పఁగలను. ఆసరస్సును గాంచుచుఁ గొన్ని నిమేషము లుండఁగా నామహాపురుషుఁడు వేఱొకతావునకు నడువసాగెను. వెంటనే నేనును బోవసాగితిని. ఒక్కశిలాఫలకము గనంబడెను. అందు వాడనిపుష్పములు కుప్పగాఁ గనఁబడియెను. ఇవేమంటిని. ఇది శివపాదచిహ్నితపావనస్థలము. నిత్యము మహామునులు స్నానానంతరము మంచిపూవులంగోసి యీశిలాఫలకముపై నిడి నమస్కరించి యాశ్రమములకుం బోవుదురు. ఇంక నొకక్షణమునకు మరలఁ గొందఱరుదెంతురు. అని పలుకుచుండఁగనే పదునొకండ్రు మునులబాలకులు తడివస్త్రములతో నరుదెంచి పూవులనవలంద్రోచి తమరు సేకరించి తెచ్చినవాని నందిడి తలసోఁక మ్రొక్కి యొక్కఁడొక్కఁడుగా నడువసాగిరి. మేమున్నజాడ వారికిఁ గనఁబడినజాడ నాకుఁ దోఁపదయ్యె. వారరుగ మహాపురుషా! వీరియం దెవ్వరుగాని మనలఁ బలుకరించలేదే? ఏల? అని యడిగితిని. నవ్వి కుమారా! మనము వారికిం గనఁబడినఁ గదా ప్రశ్నింతురని బదులు చెప్పి యేదో యొకశబ్దము నుచ్చరించెను. ఆచోటువాసి యెక్కడికో పోయితిమి.

## కైలాసము. (ఎవరెస్టు).

ఆచోటు మేము చేరితిమిగాని నాకేమో దిక్కు తెలియదయ్యెను. ఇంతకుముందు నే నెన్నితావులో చూచితిని గదా. దీనిలో శతాంశమున కవి సరిపోలవని తోఁచెను.



మేమున్నచోటు సమప్రదేశమే. దానికిఁదూర్పుగానొకయున్నతప్రదేశము కనఁబడియెను. అది పర్వతభాగమని యూహింప శక్యమే గాదు. ఆకాశమున శ్వేతాభ్రము లావరించి యున్నట్లే తోఁచెను. మహాపురుషా! పర్వతము సమాప్తి నొందినదా? ఈసమప్రదేశమునుండి యెచ్చటికిఁ బోవలయును? అని ప్రశ్నించితిని. పకపక నవ్వుచు నాభాగము నంగుళింజూఁపి కనఁబఱచుచు నదేదో తెలిసికొనఁ గలవా యనెను. అది తెలిసికొంటిని. తెల్లనిమేఘము లావరించినయాకాశము. వర్షధారలు విడిచి యీవర్ణమును మేఘములు దాల్చును.

శ్లో. "త్వదన్యతస్తావదనన్యకార్యో
గుర్వర్థమాహర్తుమహం యతిష్యే,
స్వస్త్యస్తు తే నిర్గలితాంబుగర్భం
శరద్ఘనం నార్దతి చాతకోపి."

అని రఘువంశమునఁ జదివితి నంటిని. పరిహాసము చేయుచు మంచిపరిశీలకుఁడవుగా నున్నావే? చాలుఁ జాలు. చక్కఁగాఁ బరీక్షింపు మనియెను. లక్షించి చూచి యార్యా! శరత్కాలమేఘమాలికలచే నావృతమగునంబరమే. సంశయ మేల? అని నిర్భయముగా బదులిడితిని. ఇంకనైనఁ దెలివి కలుగలేదే యని పరిహాసించి, శరద్ఘనను లావరించినవియా? కావ్యశ్లోకములు చదివితివి గాని లోకజ్ఞానము శూన్యముగాఁ దోఁచెడిని. ఇంకొక్కమాఱు పరీక్షింపుమనియె. ఒక్కముహూర్తమాత్రము తదేకదృష్టిం బరికించి మహానుభావా! ఏలనన్నుఁ బ్రతారించెదరు. చక్కఁగా మేఘమాలిక లగపడుచున్నవి. అవి యాకసమునే కదా యావరించును? సంశయమేల? అని దిట్టతనమున బదు

లిచ్చితిని. నాపైఁ జూపోలయఁగా బుద్ధిహీనుఁడవుగా నున్నాఁడవు. మేఘమాలికలనుండి నదులు ప్రవహించునా? ఆసెలయేఱు కనఁబడలేదా? అని యొకచోటు చూపెను. అందు ననర్గళవేగముతో జలప్రవాహము గనఁబడియెను. ఇదేమి వర్షము? కుంభవృష్టియనివింటిని కాని యిది పర్వతమంతధారగాఁ బరుగిడుచున్నదే. ఏమి వింత! ఏమి వింత! దీనిపేరేమో తెలియఁగోరెదను. నన్నూటాడింపక తెల్పుఁడు. అని వేఁడితిని. నాయజ్ఞానమునకు నచ్చెరువంది యిఁక నీవు కనుఁగొనఁజాలవని తెలిసినది. తెల్పెద. ఆలకింపుము.

ఇది హిమాలయశిఖరము. మర్త్యలోకమున దీనినిమించినది లేదు. దీనినే కైలాసశిఖర మందురు. మనమున్నతావు నుండి సార్థపంచక్రోశములయెత్తుగలదీశిఖరము. (5మై. 3 ఫ207 గజములు) వీనిని మానవులు పరిశీలింపఁజాలరు. ప్రయత్నించినవారు భగ్నాశులు గాక తప్పరు. దీనిమహత్త్వము నాలకింపుము సంశ్రవణమాత్రమునఁ బాపములు తొలంగును. దీనియగ్రముననే భవానియు భవుఁడును బ్రమథగణములంగూడి యుందురు. దర్శనార్థులై పర్వములయందు బ్రహ్మయు విష్ణువు సురేశ్వరుఁడు లోనగువారు వచ్చుచుందురు. మహామునులచ్చోటికిం బోయి పరశివపాదారవిందములకుం బ్రణమిల్లి తదుక్తుల వినుచునుందురు. నందీశ్వరునానతిం గైకొనక యెవ్వరే నరుగ వలంతులు కారు. అంగుళిదర్శనమాత్రమున సురాసురుల నడలింపఁజేయునందికేశ్వరుఁడు ద్వారమున నుండును. ఈశిఖరాంతరమున నొక్కకొందఱు మానవు లుందురు. వారు నిరీహులు నిర్ద్వంద్వులు. మృగసహాయులు. తపోధనులునై



యుందురు. వారిం గాంచి మృగములు బెదరవు. అవి యొక్కజాతిమృగములనియే యవి తలంచును. వారిమనస్సులు కరుణారసపరిపూర్ణములు. కావున నాఁకొన్నమృగములు వారిం జేరంజని వారియొడళ్లను రాపాడును. వారు వానియంగద నెఱింగి యాహార మిచ్చి పంపుదురు. భూతదయ యన నిట్లుండవలయును. వత్సా! ఈమాటలఁ జక్కఁగా మనోవీథిని బదిలపఱుపుము. "భూతదయ గలవారమని చెప్పుకొనువారు వంచకులు ఎవ్వారింగాంచినఁ గ్రూరమృగములు సైతము చెంత కరిగి ప్రేమించునో తమబాధలఁ జిహ్వాములచేఁ దెలుపునో వారే భూతదయావిశిష్టులు" అని నమ్ముము. అట్టివారీశిఖరాంతర్భాగములఁ గలరు. మంచుగడ్డలిందలిభాగములనుండి దొరలునపుడు గజఘటలు వానిక్రిందఁ బడి మృతినొందును. మఱియు వానిశరీరశకలములు హిమాకృతిందాల్చి యెంతకాలమునకునట్లే యుండును. ఇందలివాయువులు సోఁకినంతన మానవులు రోగపీడితులగుదురు. ఇది యడుగుభాగమునఁ గలవార్త. పైభాగమున మానవశరీరములు నివసింప సమర్థములు కావు. అది పుణ్యభూభాగము. పాషాణములుహిమావృతములగుట వెండికొండయనిపేరు దీనికే గలిగెను. ఇందు మందాకినీనామమున గంగానది ప్రవహించును. అందలికమలములు స్వర్ణవర్ణములు గానుండును. సౌగంధికము లనునొక జాతిపుష్పము లిందలిసరోవరముల నుండును. వానిసౌరభ మనుపమానము. సహస్రపత్త్రములుగల కమలములే యిందుండునవి. వానిం గోసి దెచ్చి పరశివుని మహర్షులు పూజింతురు. ఇది కేవలపుణ్యతమ ప్రదేశము. ఈశిఖరమునకు నమస్కరింపుము. పరశంకరునిగా దీనినే ధ్యా

నింపుము. అని పలుక నానందాశ్రువులు కనులనిండ "ఓం నమశ్శంకరావాసాయ పర్వతేంద్రాయ సుధీశసేవితాయ మహోత్తుంగరూపాయ" అని సాష్టాంగనమస్కార మాచరించితిని. లేచి ప్రాంజలి నై నిలువంబడితిని. కాని నాకేమియుం దోఁపదయ్యెను. శరీరము మ్రాన్పడినట్లుండెను. భయమునకవకాశమే లేదు. ఏల యిట్లున్నదని నాలో నేనే ప్రశ్నించుకొనుచుంటిని నాయీవ్యాకులత నెఱింగి శ్రీశ్యామసుందరమూర్తి యిట్లు పలికెను.

వత్సా! ఎట్టివారింగాని యీమహోన్నతోత్తమతమశిఖరము మ్రాన్పడఁజేయకపోదు. ఇందు దేవతలు మహర్షులుందురు. సాక్షాత్పరమేశ్వరుఁడు నివసించుతా విది. దీనిని స్మరించినంతనే పాపములడంగును. ఇఁకఁ బ్రత్యక్షముగాఁ గాంచినఁ జెప్పవలసిన దేమి? వేఱుగా భావింపకుము. కృతార్థుఁడ వైతివి. సకలపాపములు నశించెను. నీకులపూర్వులు తరించిరి. ఈపంక్తిలో నున్న శిఖరములే పెద్దవి. అందు నిది సర్వోన్నతము నుత్తమము నగు. ఎన్నిజన్మములఁ జూడఁగోరి తపమొనరించినఁ గాని యిది సందర్శించుభాగ్యము లభింపదు. అందును గృతకృత్యతంగోరి దర్శించువారికే ఫలము గల్గును. దీనివినోదముగాఁ జూచువారి కొకవిధముగఁ దోఁచుఁగాని యందలిదేవతలు కనఁబడరు. మహర్షులు కనఁబడరు. దివ్యవృక్షములు కనఁబడవు. మంచుకరుడులు మాత్రము కనఁబడును. గండశిలలు సామాన్యవృక్షములు మృగములు సామాన్యపక్షిజాతులు చూడఁబడును. అంతియగాని కల్పవృక్షములు పావనమృగములు పరమపతత్త్రులు చక్షుర్గోచరములగుట కల్లయని నమ్ముము. ఈశిఖరమున నీవొంటి నరుగఁదగుస్థల మొక్కఁడైన లేదు. కాని యిత



రులక దృశ్యుఁడనై నీకుంగనంబడుచు మహర్షులంగూడ మ్మాయచే నాచ్ఛాదించి నేనుందును. మహామునుల యాశ్రమముల కరుగుదము. నిమీలితనయనుండవై శంకరుపదపంకజముల ధ్యానించుచుండుము. అని పలుక నట్లే చేయుచుంటిని గాని నామనస్సున నెటకోయెగిరిపోవుచున్నజాడ పొడకట్టెను. ఏమియు నిర్ణయింపఁజాలని యల్పమతినిగాన నూరకయుంటిని. కన్ను లున్మీలనములు కావచ్చునను మాట వినఁబడియె. అట్లే చేసితిని. ఒకదివ్యాశ్రమమున నుంటిని. నాకుఁ గుడిపార్శ్వమున శ్యామసుందరమూర్తి కనఁబడుచునే యుండెను. నాకు నామహాపురుషునకు నంతర మొకబాహువుమాత్ర ముండునని నాయూహ.

## మహామునులు.

ఇంతలో నొక్కమునికుమారుఁడు వచ్చి నన్నుంజూచి విచిత్రముగాఁ దోఁచినదికాఁబోలు. మాటాడక నిలుచుండెను. ఆకుమారునిముఖమున బ్రహ్మతేజస్సు తాండవమాడుచుండెను. దానింగాంచినంత నెట్టిపాపాత్ముఁడైనఁ బరమభక్తుఁడు కాకపోఁడని నానమ్మకము. ముహూర్తమాత్రమట్లే యుండెను. నేనును బలుకరించిన నేమిచెడఁదయో యని యూరకుంటిని. మఱొకమునివరుఁ డరుదెంచెను. గీర్వాణభాషతో నాకుమారునింగాంచి యేమట్లున్నావని ప్రశ్నించెను. మఱియు నీతఁడు మానవుఁడు. ఏటికో యెట్లో యరుదెంచినవాఁడు. పూర్వజన్మమునఁ జేసికొన్నపుణ్యవశమున నిచ్చోటి కేతెంచెను. సంభాషింపుము. అని పలికిపోయెను. ఆకుమారుఁడు నన్నుఁగని నీ వెవఁడవు? నీగోత్రమేమి? ఏల వచ్చితివి? పేరేమి? అని ప్రశ్నించెను. నేను

నునించుక తెలిసినసంస్కృతభాషతో నేబ్రాహ్మణుఁడను. కాశ్యపసగోత్రుఁడను. పుణ్యస్థలదర్శనార్థినై యరుదెంచితిని. సంధ్యావందనమునఁ దాండవకృష్ణశర్మననియు వ్యవహారమున శేషాద్రిశర్మననియుఁ జెప్పుకొందును. దీక్షానామము కలదు. అవి దానింగూడఁ జెప్పితిని. నాదీక్షానామమును గోత్రమును విన్నయంతనే పరమానందభరితుఁడై చెంతకు వచ్చి కౌఁగిలించుకొనియెను. ఒక్కసంప్రదాయమునకుఁ జేరినవారమే మనమిరువురమని గ్రహింపుము. మనమిరువురము సోదరులము. ఏకగోత్రజనితులము. అని యామునికుమారుఁడు పలుకఁగా నాకత్తఱిఁగల్గినయానందాశ్చర్యములకు మేరయే లేకుండెను. క్షణకాలము మాటరామి నూరకుంటిని. పదంపడి ప్రయత్నపూర్వకముగా నిట్లంటిని. మహాత్మా! మీమాటలు నాకర్థము కాలేదు. ఏకగోత్రజులము కావచ్చును. కాని యొకసంప్రదాయమునకుఁ జేరినవారమంటిరి. విశదముగాఁ దెలిపి నాశంకఁ దీర్పుఁడు. నేను కేవలము పామరుండను. అని విన్నవింపఁగా నవ్వి చేయిపట్టుకొని నాలుగుబాహువులదూరము తోడుకొనిపోయి వృక్షమూలమున శిలాఫలకముపైఁ గూరుచుండఁ జేసి యిట్లు పలికెను.

సోదరా! గౌతమీతీరమున శ్యామశాస్త్రినాఁ బ్రఖ్యాతిని వహించి దీక్షానామమున (చెవిలోఁ జెప్పెను.) నిట్లు యశస్సునార్జించినమహాత్ముఁడు కలఁడని నీగురువు చెప్పఁగా విన్నాఁడవుకదా. వా రిందున్నారు. వారికి నేను శిష్యుఁడను. కావున మనము సోదరులము కామా? అన నేనించుక మాటలాడఁజాలితిఁగాన నిట్లంటిని. మహాత్మా! శ్యామశాస్త్రిగారు మృతినందిరని వారు యోగాగ్నిదగ్ధకల్మషులని కావున వారిని భూమియందు యతీంద్రునివలె స్థాపించిరని విన్నాఁడను. నాగురువులా సంప్రదాయమునకుఁ జేరినవారలే. ఆశ్యామశాస్త్రిగా రెట్లువచ్చి యిందున్నారో యెఱుంగఁజాలక యడుగుచున్నాఁడ. వినిపింపుమన్నంతనే నవ్వి సోదరా! మానవతనువును వదలి దేవతాశరీరమును దాల్చి యిందున్నవారు. ఈకలికాలమునఁ గూడఁ దమసంప్రదాయము నశింపకుండుఁగాక యని సర్వదా కోరుచున్నవారు. వారిని దర్శించి కృతకృత్యుఁడ వగునట్లు చేసెద. అని పలికి కుశలవార్తల నొకముహూర్తకాలము గడపి నన్నుందోడ్కొని లోపలికరిగెను. శ్యామసుందరమూర్తి కనఁబడకుండెను. స్వామీ! నన్ను ఘోరాటవి వదలితివే యని చింతించితిని. అంతలోఁ గనఁబడి భయములేదు. సోదరదర్శనమున నన్ను మఱచితివని యూహించితిని. సంతోషము. కనఁబడుచుండెదను. భయంపడనేల? వాగ్దానము మఱతునా?

శ్లో. అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్.

అన్నశపథమును మఱతునా ? అనియె. ఆమహనీయమూర్తి వెంటరా లోపలి కరిగితిని. అం దొకవిశాలస్థలము కనఁబడెను. అందుఁ గుశాసనములు కనఁబడెను. వానియందుఁ గూరుచుండి మహానియతిందపమాచరించు మహాత్ములు కనఁబడిరి. ఆమునికుమారుఁడు వారినడుమనుండి నన్నుఁ దోడ్కొని మఱొక్కతావున కరిగెను. అందొక్క మహాతేజస్వి వ్యాఘ్రాసనముపైఁ గూరుచుండియుండెను. నమస్కరింపుమని యావటువు సంజ్ఞచేయఁగా గ్రహించి సాష్టాంగనమస్కార మాచరించితిని.

ప్రాంజలినై నిలువంబడితిని. కన్నులు విప్పిచూచి కూరుచుండ నియోగించి యామహాత్ముఁ డిట్లు పలికెను. ప్రశిష్యా! నీగురువునకుం గుశలంబె? యని ప్రశ్నించి మా గురుపరంపరలోనే నెమానవనామమున శ్యామశర్మనని యీవటువుచెప్పెఁ గదా. కడు సంతసమయ్యెను. నీరాక మున్నే యెఱుంగుదును. అని యెన్నియో వార్తల నడిగి యీయాశ్రమము మనుష్యాగమ్యము. పూర్వపుణ్యమున నీకుం గన్పడినది. గురుపరంపర నభివృద్ధి గావింపుము. కలికాలమైన నొకానొకఁ డుండకపోఁడు. మంత్రమూలముననే కలియుగమునఁ బుణ్యము రావలయు గాని వేఱొకనిర్మలమార్గము కానరాదు. యాగాదుల నొనరింపఁగలసాధుమతులు విరివిగాఁ గానరారు. నిరపాయమైన మార్గ ముపాసనమే. కావుననే శ్రీకృష్ణభగవానులు గీతాశాస్త్రమునందు "యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి" యని వివరించిరి. ప్రాయశ్చిత్తములు లేక యెంతచేసినను ఫలము నొసంగుచుమనశ్శాంతిని గల్గించుచు భక్తిని దృఢపఱుచుచు జ్ఞానమును గల్గించి వృద్ధిచేయుచు నుండునది జపయజ్ఞమే యని తలంపుము. గురుపరంపరాప్రాప్తమగు నామార్గమును విడువకయుండుట మేలని నీకుఁ దెలిసినదియే కదా. మనపరంపరను బెంపొందింపుము. అందును దేవీసమర్చనము సామాన్యపుణ్యమున లభించునది కాదు. కావున నెవ్వఁడే నద్దానింగోరిన నాలసింపక యొసంగుము. దైవీపూజ పరమపురుషార్థము నొసంగునన్న నమ్మకము గలవారికే యద్దానిం దెల్పుము. దేవీమంత్రముల నుపదేశింప నెవ్వఁడు ప్రయోగరూపమున నితరుల బాధించునో వానికిం



దెల్పకుము. వత్సా! నిన్నుంగంటిని. చాల సంతోషించితిని. నావార్త నీశిష్యుఁడు తెల్పెఁ గదా. ఎక్కువగా నేనేమియుఁ జెప్పఁ దలంచుకొనలేదు. ఇఁక నేమేని వినఁగోరిన నడుగును. అన విని నేనెంతో మోదమున నిట్లు ప్రశ్నించితిని.

మహామతీ! సద్గురువర్యా! లలితాసహస్రనామపీఠికయందు "స్వజన్మత్రితయేఽపి చ" అని యుండెడు. దానిభావ మేమో వినఁగోరెదను. ఎందఱో వేఱువేఱుమార్గముల నర్థముం దెల్పెదరు. ఆవిషయమున నాకు సంశయము వీడకున్నది. అనుటయు మోమున నానందముప్పొంగ నిట్లు బదులుపల్కెను. శిష్యా! జననము, ఉపనయనము నను రెండును గాక మూఁడవది దీక్షాకాలమని యెఱుంగుము. శాంభవీపద్ధతి ననుసరించి మంత్రదీక్షగైకొనుటయే మూఁడవజన్మము. కొందఱు సన్న్యాసము మూఁడవజన్మమందురు. మహావాక్యములు కూడ శాక్తదీక్షయందు లభించును. కావున నదియే మూఁడవజన్మము. దానినుండి తరించుట సులభము. యోగశాస్త్రము తదంతర్భూతమని యెఱుంగుము. ఎప్పుడుగాని శాక్తమతవిషయమై దుర్వాదము లొనరించుమూర్ఖులతో బదులు వాదింపకుము. అది మనశ్శాంతికి భంగ మొదవించునని నమ్ముము. ఎన్ని జన్మములకైన నుపాసకుఁ డయియే తరించును. రిక్తశాస్త్రార్థములు చేయువారు దురభిమానులు. తరణోపాయము వారికి దొరకదని నమ్ముము. జపకాలమున బుద్ధినభీష్టదేవతాపాదారవిందములయందు సంలగ్నము గావింపుము. అదియే యోగశాస్త్రఫలము. మోక్షసాధనమగును. ఊరక గ్రంథములఁ జదువుచుఁ బ్రొద్దుపుచ్చకుము. తెలిసినదాని నుపాసింపుము. అదియే చాలును. పుస్తకపాండిత్యము

వ్యర్థమగును. విశేషించి పరప్రతారణమును జేయఁదగునను బుద్ధిని బుట్టించును.

శ్లో. "నాపృష్టః కస్యచిద్బ్రూయాన్న చాన్యాయేన పృచ్ఛతః,
జానన్నపి హి మేధావీ జడవల్లోక ఆచరేత్."

అను మనుస్మృతి ద్వితీయాధ్యాయప్రమాణమును స్మరింపుము. పంక్తిపావనులంగూడి భుజింపుము. అట్టిభోజనముదొరకినపుడు జపమునకు విఘ్నము కలిగినను సంశయింపకుము.

శ్లో. "అగ్ర్యాస్సర్వేషు వేదేషు సర్వప్రవచనేషు చ,
శ్రోత్రియాన్వయజాశ్చైవ విజ్ఞేయాః పంక్తిపావనాః.
త్రిణాచికేతః పంచాగ్నిస్త్రిసుపర్ణష్షడంగవిత్,
బ్రహ్మదేయాత్మసంతానో జ్యేష్ఠసామగ ఏవచ.
వేదార్థవిత్ప్రవక్తా చ బ్రహ్మచారీ సహస్రదః,
శతాయుశ్చైవ విజ్ఞేయా బ్రాహ్మణాః పంక్తిపావనాః."

అన్న మనుస్మృతి తృతీయాధ్యాయప్రమాణమును మఱువకుము. సభలలోఁ గూరుచుండి ఖ్యాతినిగోరి మంత్రరహస్యములఁ దెలుపకుము. అది చేయరానిపని. మఱియుఁ దెలియని విషయమును దెలిసినట్లు నటింపకుము. తెలిసినవిషయము నభ్యసింపక యింకను దెలిసికొనవలయునని ప్రయత్నింపకుము.

శ్లో. "అజ్ఞేభ్యో గ్రంథినశ్శ్రేష్ఠా గ్రంథిభ్యో ధారిణో వరాః,
ధారిభ్యో జ్ఞానినశ్శ్రేష్ఠా జ్ఞానిభ్యో వ్యవసాయినః."

అనుమనుస్మృతి పండ్రెండవ యధ్యాయప్రమాణము నెఱుంగుము. దానిని మీఱి ప్రవర్తింపకుము. విశేషించి దుస్సహవాసమును వదలుము. దేవతాదూషకులు దుష్టులని మొదట



నెఱుంగుము. వారికంటె దుష్టులు లేరనియు నమ్ముము. అని యనేకభంగుల నుపదేశించి వత్సా! చాలసంతసము గల్గెను. ఇంకేమేని వినగోరిన నడుగుమనియె.

ఆమహాత్మునియాదరంబున కలరి స్వామీ! యిందున్నవారెవ్వరని ప్రశ్నించితిని. నాప్రశ్నమును విన్నయంతనే కుమారా! వీరెల్లఁదపఃప్రభావముననీరోగులై జితేంద్రియులై యాకల్పము జీవింపఁజాలి మానవులకు మేలుగోరుచుఁ గలికాలమున నశించు విద్యలనెల్లఁ గృతయుగమానవుల కుపదేశింపఁ గోరి యిందున్న వారని యెఱుంగుము. వీరినామముల వచింప వలనుపడదు. వీరెల్లఁ దాపసులు. శాంతధనులు. పరమార్థతత్పరులు. సకలవిద్యావిదులు. అని మాత్రమే నీకెఱింగింపందగు. వీరికెల్లర కొక్కసారి భక్తి నమస్కరింపుము. అని పలుక వారి నందుండియే కాంచుచు సాష్టాంగవందనముల నాచరించునంతలో వేఱొకచోటున నుంటిని. శ్యామసుందరమూర్తి నాప్రక్కన నవ్వుచుండెను. నాలుగుదిక్కులు చూచుచు విభ్రాంతుఁడనై యుంటిని. ఏమి చూచెదవని ప్రశ్నించెను. మహాపురుషా! నేను మాటలాడుచున్న వారేరీ యని యడుగ నింక నాప్రస్తావము వదలిపెట్టుము. నీకెంత కావలయునో యంతయు జరగును. ఈశిఖరమునఁ జూడఁదగినవిశేషములు గలవు. వానిం జూపనెంచితినని నాకన్నులుకానరాకయుండఁ గరకంజములఁ గప్పెను. అంతలో నొకప్పుడేఁదలంపనట్టిచోటున నుంటిని. కన్నులమూయుటమాని యిట్లనియెను.

## పరమేశ్వరస్థానము.

వత్సా! ఇది పరమేశ్వరస్థానము. ఇందే సనకాదియోగీంద్రులు శంకరు నారాధింతురు. విగ్రహారాధనము పామరులకు ఫలము నొసంగును. ఇది మానసికపూజకు సాధనము. లింగరూపమున శంకరు నారాధించుట యత్యుత్తమము. అది నిర్గుణమును బోధించును. నిరాకారుఁడు కదా భగవంతుఁడు. అట్టి భగవంతుని గిరీటాదిభూషణముల నలంకరించి ధ్యానించుటుత్తమము గాదు. అది పామరులకు మేలు కూర్చును. కొంతకాలమున కానియతి మాని నిరాకారునిగా నాదిదేవు నారాధింపవలయును. ఆవల వ్యక్తిపూజయే మాని మానసమునఁ దేజోరూపునిగా నుపాసింపవలయు. తరువాత సర్వభూతాంతర్యామిగాఁ దలంచుటయే యుపాసన మనంబడును. దానికి మించినది లేదని నమ్ముము.

శ్లో. "సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః.
యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి,
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి.
సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః,
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే."

అనుగీతోపనిషత్షష్ఠాధ్యాయమునఁ గలప్రమాణవాక్యములఁ దలంపుము. సంశయములు తొలంగును. మఱియు నిందుఁగల విశేషముల నెఱుంగుము.

ఇందుఁ గలజంతువులన్నియు నైజవిరోధమును మాని సాధుసోదరులవలె నుండును. ఏలయని ప్రశ్నింపఁ దలంచితివి



కదా! వినుము. భగవంతుని తేజస్సు విశేషముగ నేచోట వ్యాపించునో, ఆచోట దానిశక్తినిమీఱి యేవిగాని తిరుగఁ జాలవు. దుర్ధర్షమా తేజస్సే కదా. ఇందుఁ జొచ్చినజంతుకోటి పరమశివభక్తిం గ్రాలుచునుండు. ఇట్టిపరమపావనస్థానము వేఱొకటి లేదని తలంపుము. సకలదేవతలు మునులు బ్రహ్మాదులీచోటును దర్శించి యీలింగవర్యమును బూజించి కృతార్థులనుగాఁ దమ్ము నెంచుచుఁ బోవుచుందురు. నాయొసంగు దివ్యదృష్టివలన నిందుఁ గలతేజోలింగమును దర్శింపుము. ఆతేజస్సు సామాన్యదృష్టికిం జూడఁ దరముకాదు. అని పలుకునంతలో నాయెదుట నిరుపమానతేజోరాశి యగులింగ మొండు గనంబడియె. ఆతేజస్సు

శ్లో. "పశ్యామి త్వాం దుర్నిరీక్షం సమంతాత్
దీప్తానలార్కద్యుతిమప్రమేయం."

అని గీతాశాస్త్రమునఁ జెప్పఁబడిన ట్లుండెను. అబ్బబ్బా! దాని వర్ణింప నాకుఁ దరంబగునా? బ్రహ్మాదులకేఁ దరంబా యని నాయూహ. ఆతేజస్సును జూచుచుండఁగా నాకన్నులకుఁ జల్లఁగా నుండె. గాని భీతికరముగా లేదు. మహానంద ముదయించెను. ఒక్కక్షణమున కాతేజస్సు నాపైఁ గ్రమ్ముచున్నట్లు తోఁచఁగా వెనుకంజవేయ సాగితిని. వీఁపుతట్టి శ్యామసుందరమూర్తి సాష్టాంగ నమస్కార మొనరింపుమని యుపదేశించెను. "త్రాహి మాం పరశంకర" యని సర్వాంగాలింగితభూతలుండ నైతదేకాగ్రమనస్కుఁడ నైతిని. అదేమిమాయమో కాని యింక లెమ్మా యనునంతలో వేఱొకచోటున నుంటిని. నాకుఁ గుడిప్రక్కన మహాపురుషుఁ డుండి వత్సా! యందుండఁదగినకాల మంతియే

పరమశివుని జూచితివి. చాలును. అని యీచోటునకుం జేర్చితి. ఇది కైలాసశిఖరమధ్యమభాగము. ఇందు మానవులు నిలువఁ జాలరు. హిమశీకరములు ప్రాణములఁ దీయక మానవు. ఇందు గలవ్యాఘ్రములు పరమసాధువులే యైనను జూచినంతనే భీతి నిర్ప్రాణభీతినిగూడఁ గల్గింపక వదలవు. వత్సా! ఇందున్న మానవులం జూడుము. అల్లవారె స్నానముచేసి దిగంబరులై కొందఱును, కృష్ణాజినముల ధరించి కొందఱును బోవుచున్నారు. వారెల్లఁ జిరకాలముగ నిందే యుండి సంతతింగని తపోధనులనఁ బరఁగువారు. వారివెనుకనే పోవుచున్న హరిణములం జూడుము. వారియడుగులజాడనే పోవుచున్నవి. వీనికాహారము వారు ప్రసాదింతురు. వారు నియమానుష్ఠానతత్పరులై యుండ నీహరిణములు వారిచెంతనే శయనించి నెమరు వేయుచుండును. వారివలన నే బాధలు కలుగువని వాని నమ్మకము. ఇంతకంటెఁ బుణ్యదేశము కలదా?

శ్లో. "కృష్ణసార స్తు చరతి మృగో యత్ర స్వభావతః,
స జ్ఞేయో యజ్ఞియో దేశో మ్లేచ్ఛదేశ స్త్వతః పరః."

అనుమనుస్మృతి ద్వితీయాధ్యాయశ్లోకము నెఱుంగుదువే కదా. అది యిందే చెల్లునని నమ్ముము. ఈభాగమునఁ జూడఁదగినవిశేషము లివ్వియే. అనిపలికి చిటికె వేసెను.

### కైలాసోర్ధ్వభాగము.

మఱుక్షణమునకు శిఖరమునూర్ధ్వభాగమున నుంటిమి. ఆభాగమును జూడఁగనే నాకుఁగల్గినయానందమునకుఁ బరిమితి లేదు. ఏమియాప్రదేశమహాత్త్వము! ఏమియా దివ్యక్షేత్రప్రభావము! చూడ రెండుకన్నులు చాలవు. వర్ణింపఁబూనిన



సహస్రముఖములు కావలయును. ఆవదనములకుఁ దగినట్లు బుద్ధిచమత్కృతి యుండవలయును. అప్పుడేమైనఁ బ్రయత్నము చేసి చూడవచ్చును. కాకులు తెల్లగాఁ గొన్నియు నల్లగాఁ గొన్నియు నుండెను. అవి ధ్వనిచేయుచుండ శ్రుతులకు నానందము గలుగుచుండెను. అవి కాకములా యని యడుగ నామహాపురుషుం డౌననెను. ఇంతశ్రావ్యనాదమా యన నిది కైలాసశిఖరము కాదా యనుబదులు వచ్చెను.

తే. "ప్రమదమునఁ దేఁటు లెలుగెత్తి పాడుచోట
శారిక లనంగశాస్త్రముల్ చదువుచోటఁ
గీరకలకంఠములు క్రొవ్వి కేరుచోటఁ
బావురము లారజంబులు పల్కుచోట."

అనుమనుచరిత్రపద్యము స్మృతికిరాఁగా నంతకుమున్నది కేవలవర్ణనమే యనుకొన్న నేను మహాకవిపెద్దనగారివాక్కు సత్యపూతమనియే తలంచితిని. కాకులట్లు శ్రావ్యముగాఁ గూయుచుండఁగా నితరపక్షులగళనాదమేమని చెప్పవలయును! పిచ్చుకలు పసుపువర్ణము కలవి కొన్ని యగపడెను. అవిమాటలాడుకొనుచుఁ గిచకిచలాడునట్లు వినఁబడుట లోకస్వభావము. ఆచోట నట్లుగాక శుకములవలె మాటలాడుకొనుచుండెను. ఆపచ్చనియాపిచ్చుకలకుఁ గంఠముచుట్టు నల్లనిరేఖ యుండెను కొన్నింటి కెఱ్ఱనిరేఖ యుండెను. ఆభేదమేమని ప్రశ్నింప స్త్రీపురుషభేదమును దెలుపునని యాశ్యామసుందరమూర్తి బదులిడెను. మఱికొన్ని పావుల నెఱ్ఱనిదేహము పచ్చనిపక్షములు నల్లనిమెడయు నాకుపచ్చరంగుగలతోఁకయుఁ గలపక్షులు కొన్ని కనంబడఁగా నవేమని ప్రార్థించితిని. అవి వనచాతకము

లనంబడునని చెప్పెను. చాతకము లంబరవాసములని కాళి దాసమహాకవి చెప్పెనే యన నవ్వి వనచాతకములంటినే యని బదులాడెను. చాతకములు రెండువిధములని. ఆకాశచాతకములు, వనచాతకములు అనుభేదములని తెలిసికొనినాఁడను గదా యని యబ్బురంపడితిని. వాని గళనాద మాలకింప నాలకింప విపంచీనాదము తుచ్ఛతమమని నాకుం దోఁచెను.

క. "వీనులవిందై యమృతపు
సోనలపొందై యమందసుమచలదళినీ
గానముక్రందై యాస్వన
మానందబ్రహ్మమైన నధిపతి వల్కెన్."

అనువసుచరిత్రమునఁ గలపద్యము మదికిం దోఁచెను. ఆమహాకవి యింతలోకజ్ఞానము గలమహానుభావుఁడా యనితలంచితిని. అంతలో నాశ్యామసుందరచక్రవర్తి కరసంజ్ఞచే మాటలాడవలదని తెల్ప నేమియుఁ బ్రశ్నింపక మ్రాన్పడినట్లు నిలిచితిని. ఇంచుకదూరమునుండి యొకనాదము వినఁబడియెను. అవి వినఁబడుచున్నదా యని చేసన్న నడుగఁగా శిరఃకంపమున నౌనని తెలిపితిని. చెవియొగ్గి వినుమనఁగా నొకముహూర్తకాలము తదేకాగ్రచిత్తుండనై యాలకించితిని. ఏమనితోఁచుచున్నదని యాపరమపురుషుఁడు ప్రశ్నించెను.

శ్లో. "ఆలాపకాలసముపల్లవితాంకవీణా
సౌరభ్యపాతి మధుపారవసంకులస్య
తంత్రీస్వరస్య సమితా తరుణీస్వనస్య
జానాతి యత్ర చతురోఽపి న తారతమ్యమ్."

అనుచంపూభారతమునఁ గలయనంతకవికుంజరువాక్కు స్ఫురించెను.



దాని మదినూహించి కంఠస్వరమన వలనుపడదు. క్షణమునకు మార్పునొందుచున్నది. చక్కఁగా నాలోచింప తంత్రీస్వననితంబినీకంఠస్వనముల కూడికయని తోఁచెడి నంటిని. వత్సా! యెట్లు పల్కితివని మరలఁ బ్రశ్నింపఁగా మహాపురుషా!

శా. "నాదంబొక్కటి పిక్కటిల్లె దిశలన్ నవ్యామృతావ్యా
హతా, స్వాదంబై వినవయ్యెడిం బ్రియవయస్యా వింటివే
షట్పదీ,నాదంబో కలకంఠనాదమొ మరున్నారీమణీవల్లకీ
నాదంబో వివరింపరాదు పరమానందానుసంధానమై."

అని యట్లున్నదంటిని. పక్కున నవ్వి. వత్సా! కిన్నరీగానము వీణతోడ్పాటునసాగుచున్నదని తెలిసికొంటివి. సత్యము. అచ్చరమిన్న శంకరునిధ్యానించుచుఁ బాడుచున్నది.వినుమా యాగేయమును. ఉపనిషద వేద్యా యని యందు వినఁబడ లేదా? భక్తిభావమున నాకాంతామణి పాడుచున్నది. ఆచోటునకుం బోవఁదలంతువేమో. అది మానవాగమ్యము. శ్రవణపుటపేయమగు దాని నాలకింపుము. కృతార్థుఁడవగుదువు. అనఁగానే నేనీ మహారణ్యమున నామెయొంటిగా నుండఁజాలునా యనిప్రశ్నించితిని. దేవతాకాంతలు కామగమనంబున నిటకువచ్చుచుఁబోవుచునుందురు. వారికిఁ గాననభూమిభయము కలుగదు. జంతువులకుఁ గానరాకయుండఁగలరు. అదియుంగాక శంకరభక్తుల నేసత్త్వములు చేరవెఱచును. ఈశిఖరమున నేజంతువుగాని హింసచేయదని తలంపుము. ఇదిశంకరావాసము కాదా. పూర్వపుణ్యంబునఁ జూడఁగంటివి. మున్నర్జునునకు శ్రీకృష్ణుఁడు పాశుపతాస్త్ర మిప్పింప స్వప్నమున నిటకుం దోడితెచ్చెనని భారతమునఁ జదివియుందువని తలంతును. శంకరు దర్శింప నిపుడు

శక్యముకాదు. ఇంకేమేని జూడఁగోరుదువా? అన విని కృతాంజలినై యిట్లు ప్రార్థించితిని.

శ్లో. "అగ్రే దీర్ఘతరోఽయమర్జునతరుస్తస్యాగ్రతో వర్తనీ
సాఘోషం సముపైతి తత్పరిసరే దేశే కళిందాత్మజా,
తస్యాస్తీరతమాలకాననతలే చక్రం గవాం చారయన్
గోపః క్రీడతి దర్శయిష్యతి సఖే పంథానమవ్యాహతమ్."

అనుకర్ణామృతశ్లోకమును బఠింతును. అందుఁ బ్రతిపాదితమగు వ్యక్తియే చక్కనిమార్గమును జూపించునని పెద్దలుపలికిరి. మహాత్మా! శ్యామసుందరమూర్తీ! ఆకాలమున మిత్రుఁడు చుట్టమునగు నర్జునున కా శ్రీకృష్ణపరమాత్మ భగవంతుని గనఁబఱచినట్లు నిన్నే నమ్మినయీబీదసేవకున కాపరశివుని దర్శనంబగునట్లు కటాక్షింపుమా. అని వేఁడుచుఁ దత్పాదారవిందములపయిఁబడి లేవక గట్టిగా వానిం బట్టుకొంటిని.

ఆశ్యామసుందరమూర్తి కరకమలమున నావీఁపు నిమిరి వత్సా! ఇంత ప్రార్థింప నేల? లెమ్ము. నీయిష్టంబు ఫలింపఁజేసెద. అని లేవనెత్తి నావగపు మాన్పి కన్నులు మూసికొని శంకరుని ధ్యానింపుమా యనియెను. అట్లే చేసి నాహృదయమునందు

శ్లో "శాంతం పద్మాసనస్థం శశధరమకుటం
పంచవక్త్రం త్రినేత్రం
శూలం వజ్రంచ ఘంటాం పరశుమభయదం
దక్షభాగే వహంతం
నాగం పాశం చ ఘంటాం ప్రళయహుతవహం
సాంకుశం వామభాగే



నానాలంకారయుక్తం స్ఫటికమణినిభం
పార్వతీశం నమామి."

అని ధ్యానించితిని. అంతలో వత్సా! భగవంతుఁడగు చంద్రశేఖరుఁ డిందు వేంచేసి యున్నవాఁడు. నమస్కరింపుమా యనుమాట వినఁబడెను. కన్నులు విప్పితిని. కన్నులకు మిఱుమిట్లుగొలుపుతేజోరాశి కనఁబడియెను. కన్నులు మూసికొని శ్రీహరీ! నాదృష్టికిందగినట్లు పాటవమును బ్రసాదింపుమా యని వేఁడితిని. క్షణమాత్రమున దివ్యదర్శనము లభించెను. మునులు పరివేష్టించియుండిరి. వామభాగమునఁ బార్వతీదేవి కూరుచుండియుండెను. సకలపరివారము గొలుచుచుండెను. శాంతమగుమోమునఁ జిఱునవ్వొలయ నాపరమశివుఁ డొప్పెను. చేతులు మోడ్చి తత్పాదారవిందములఁ దలంచుచు సాష్టాంగనమస్కారము లాచరించితిని. ఏమో ప్రార్థింపఁదలంచి యట్లే శ్రీపాదముల మదిఁగుదురుపఱచుకొనుచుంటిని. ముహూర్తకాలమునకుఁ గన్నులు విప్పుదుగదా నేనొక కోనలో నుంటిని. శ్యామసుందరుంగాంచి యేమి యీకర్మము స్వామీ యని పెన్నిధిం గోలుపోయిన పేదవలె నడిగితిని. నవ్వి వత్సా! అంతకంటె నెక్కువ కాల మాపరశంకరు దర్శించుభాగ్యము నీకు లేదు. చింతింపకుము. ఇంకఁ గొంతకాలమునకు మరల దర్శనమిప్పించెదనని యాహరి పలికెను. నిక్కమా యని ధైర్యమున నడిగితిని. అది నీకృషియందున్నది. పరశివుని ధ్యానించుచుండ మనస్సు పరిపక్వము కావలయును. అట్లగుచో నీప్రార్థన మక్కఱలేకయే చేయించెదనని యూరకుండెను. దానికిఁ దగినమార్గ మాదేశింపుమా యని మరలఁ బ్రశ్నింపఁ దెలిసినమార్గము లే

చాలును. క్రొత్తమార్గము లేల? సర్వదా క్రొత్తమార్గము లేవని వెదకువా రిహపరములను దూర మగుదురు. ఆచరింపక మార్గముల నడుగుచుండిన లాభము లేదు. కావున నీవెఱింగినమార్గములే మిక్కిలిగా నున్నవి. నీయాచరణమందు వేయవపాలుగూడఁ గానరాదు. కావున నీకుఁ గ్రొత్తమార్గము లేవియా యని యాలోచించి కాలము వ్యర్థపుచ్చక తెలిసికొన్న మార్గములం బరిశ్రమము చేయుము. వత్సా! ఇఁక నిందుఁ దిరుగుట చాలును. చూడఁదగినతావు లెన్నియో యున్నవి. వినఁదగిన ప్రభావము లెన్నియో యున్నవి. నీమదిం గల శంకలు చాలభాగము తొలఁగియుండునని నాభావము. మహర్షు లెన్నియో విషయములఁ దెల్పిరి. వానిమూలమునఁ గలికాలవార్త లెన్నికల్పితములో ఎందఱు జగద్వంచకులు గలరో తేటపడియెను గదా. ఎన్నియో కృత్రిమమార్గములఁ గల్పించి జగమును వంచించి మర్యాదను గాంచువారు గలరు. వారిమాటలను నమ్మి వారిం బూజించుపామరు లెందఱో గలరు. ద్రవ్యార్జనమునకై కొందఱు మంత్రములఁ బామరుల కుపదేశించుచుందురు. వారు సిద్ధపురుషులని భ్రాంతిపడుచు వారిం బూజించుచుఁ బామరులు తుదకు లాభము లేకపోఁగా వారినే దూఱుదురు. మఱికొందఱు కాముకులై వేదాంతులవలె నటించుచుఁ బరవనితల శిష్యురాండ్రగా నొనరించుకొని సుఖింపఁ బ్రయత్నించి కొంతకాలమున కామాతురులై దుర్మరణమునకుఁ బాలగుదురు. మఱికొందఱు మతములఁ స్థాపింపఁ బూనుదురు. కొందఱు మతస్థాపకు లగుదురు. తన్మూలమున శిష్యులం జేర్చుకొనుచు మర్యాదలనందఁ జూచుచు ద్రవ్యము నార్జిం



చుచుఁ దుదకు నపకీర్తిం బొంది కుందుదురు. ఇంకను గొందఱు స్త్రీమూలమున జగత్తు బాగుపడవలయునని వారికి ధర్మోపదేశము చేయువారివలె నటించుచు వ్యభిచారవృత్తికిం దిగి తుదకు మృతి తన్మూలమున నొందుదురు. కొందఱు శాక్తులమని పేరుపెట్టుకొని మద్యపానము చేయుచు మాంసముం దినుచు భ్రష్టులగుదురు. మఱియును గొందఱేదానియందు ద్రవ్యము దొరకక నీచసేవలం జేయుచు జాతిభ్రష్టు లగుదురు. ఇట్లు కలికాలమున నెందఱో మహానుభావులు మహర్షుల మనుకొనువారు గలరని మహర్షులవాక్కులనుండియే తెలిసికొంటివి కదా. ఈవిషయముల మదిఁ బదిలపఱుపుము. నీకు శక్తియుండునంతదనుక భగవత్సేవ చేయుము. మతములయందు లోపములు గలవని దూషింపకుము. తెలియని విషయములఁ దెలిసినట్లు నటించుచు నితరుల కుపదేశింపకుము. దానఁ బాపమార్జించుకొనుటయే గాని వేఱులాభమును గాంచలేవు. కావునఁ బదుగుండ్రకు శిష్యుఁడవై యుండుము. అంతియగాని యొక్కనికైన గురువుగా నుండఁదలంపకుము. గురుపరంపరను ధ్వంసము చేయక సాగింపుము. చెప్పఁదగిన విషయములు చెప్పితిని. మహర్షులు కొన్ని చెప్పిరి. కనఁబరుపఁదగినస్థలములు కనఁబఱచితిని. భగవద్దర్శనము చేయించితిని. గంగాదిపావననదులను దర్శించితివి. పావనమహీరుహములను సేవించితివి. పర్వతసానువులను, కందరములను జూచితివి. ఇంక నీకోనను గూర్చి వినఁగోరునట్లున్నది.

### దక్షిణామూర్తిస్థానము.

ఇది పర్వతమధ్యభాగము. అంతియగాక యొకపావనాశ్రమము. దక్షప్రజాపతితనయ సతీదేవి శంకరుపత్ని యని యెఱుంగుదు కాదే. ఆమె దక్షుఁడు చేయుయాగంబున శరీరంబు యోగాగ్నిచే భస్మముగ నొనరించి రెండవజని హిమాలయపుత్త్రికగాఁ గాంచెను. ఆమెయే పార్వతి. ఇంతకుముందే దర్శించితివి కదా. ఆపార్వతివివాహమునకుముం దీశ్వరుఁ డీసిద్ధాశ్రమమున దక్షిణామూర్తి యనునామమున మహర్షులు తన్ను స్మరింప నుండెను. కావుననిది దక్షిణామూర్తిస్థానమనఁ బ్రసిద్ధిగాంచెను. ఇది మానవుల కగమ్యము. ఈయాశ్రమమున మహర్షులున్నవారు. కాని యిది వారియోగాభ్యాససమయము. కావునఁ బ్రవేశింపవలనుపడదు. అనఁగా నిందున్నవారందఱు శంకరభక్తులాయని ప్రశ్నించితిని. శంకరభక్తులు విష్ణుభక్తులును గలరు. శివవిష్ణువులకు భేదము స్వల్పబుద్ధులకే గాని మహర్షులకు లేదని యెఱుంగుము. ఇంక మరలుదము అని పలుకఁగా నమస్కరించి మహాపురుషా! తమయపారకరుణచే నన్నియుఁ గాంచితి. ఒక్కవాంఛ గలదు. మానససరోవరమును గాంచి స్నానముచేయవలయునని. ఈవాంఛను దీర్చి కృతకృత్యుం జేయుమాయని ప్రార్థించితిని. నాప్రార్థన మాలకించి మంచిది పోదమురమ్మని పలుకుచు నొకయట్టహాసము గావించెను. ఏమిదియని యామహాపురుషుని మోము చూచుచుంటిని. అంతలో వేఱొకతావున కేగుచున్న చిహ్నము లగపడెను. నలుప్రక్కలు కలయం బరికించితిని సిద్ధాశ్రమముః కాక మున్నెన్నఁడుచూడని స్థలము కనంబడియె. ఇది యేదియైయుండునా యని యూహించు



చుండునంతలో నాశ్యామసుందరమూర్తి! బాలకా! ఈపావనమనోహరస్థలమును జూడుము. నీవాంఛితము లన్నియు ఫలించుననఁగా నొకవిశాలసమభాగము చక్షుఃపాత్ర మయ్యెను. అంత నాజగజ్జనకుఁ డిట్లు పల్కెను.

### మానససరోవరము.

అబ్బాయీ! ఇదియే మానససరోవరము. ఇది మానవులకు గోచరింపదు. లోకమున నింకొకదానికి మానససరోవరమను పేరు గలదు. అదిమానససరోవరము. ఇది మానససరోవరము. సృష్టికర్తయగు బ్రహ్మమానసమున మునిజనసేవ్యమగుసరోవరమున్న బాగుండునని తలంచెను. వెంటనే యీచోటు మదికిఁ గోచరించెను. కావున మానససరోవరమని మునులు పేరిడిరి. ఇందు స్నానముచేసిన మానసము శాంతముగ నుండుననియు నాధివ్యాధులు తొలఁగుననియు బ్రహ్మ శాసించెను. కావుననే యాతనివాహన మగుహంస మిందు విహరింపఁ జనుదెంచు. తజ్జాతిపక్షులన్నియు నిందు విహరించును. ఇందు హంసలకును బరమహంసలకును గావలసినపదార్థము లున్నవి. సహస్రదళములుగల కమలము లిందుఁగలవు. వానితూఁడుల నమలిన హంసలకు క్షుత్తు తొలఁగును. ఇందు స్నానముచేసి బ్రహ్మశాసనముం దలంచినఁ బరమహంసలు శాంతధనులై యవ్యయానందము నొందుదురు. ఈపర్వతపంక్తులం జూడుము. ఇవి మేఘమాలికలని భావించుచున్నావా యేమి? కావు కావు. పర్వతములు. నలుప్రక్కల నావరించియున్నవి. ఈజలము పర్వతపంక్తులనుండి హిమమయపాషాణము లొసంగినదియే. మిక్కిలి దైనఁ బొంగి ప్రవహించును. ఆతెల్లనిప్రవాహ మదియే. అగాధజల

గుగల యానదిని దర్శింపుము. ఈమానససరస్సు విశాలభాగము నాక్రమించియున్నది. చతురశ్రముగాక త్రినాభిచక్రాకృ నిదియున్నది. పొడవు పదునైదు యోజనములు. వెడల్పుపదునొకండు యోజనములు. దీనినాశ్రయించి యెన్నియో యాశ్రమములున్నవి. అందుఁ దాపత్రయరహితులై ధ్యానతత్పరులయి యలరారుమును లున్నవారు. వారు జితేంద్రియులు. శీతోష్ణాది ద్వంద్వములు వారిని బాధింపవు. నీ కిప్పు డిందలి శీతవాతము బాధించుచున్నదా. లేదు కదా. ఏలయని యూహించితివా? అన్నంతనే మాటనందుకొని మహాపురుషా! తమదయాతిశయమున నంటిని. నవ్వి నాయనా! మహానుభావులగు మునులకుఁ బరమేశ్వరానుగ్రహమున ననియె. నీకంటెఁ బరమేశ్వరుండెవ్వండని యడిగితిని. బదులు లేదు. ఆమాట మఱచునట్లు మునిసమాశ్రయంబగు నీకాసారవరమునకు నమస్కరింపుము. చెంతకుంబోయి సంకల్పపూర్వకముగా జలముల స్పృశించి శిరమునఁ జల్లుకొమ్ము. స్నానముచేయవలయునని నీకోరికకదా. అర్ధరాత్రమున స్నానము పనికిరా దనెను. అర్ధరాత్రమా యంటిని. అది మఱికొంచెమునఁ దెలియఁ గలదని పలికెను. నే నట్లే చేసితిని. ఆచమనము చేసితిని. ఔరా! యా జలముల మహిమ మేమో కాని నా కందే నివసింపఁదగునను మోహ కలిగెను. త్వరగ రమ్మని యాజ్ఞావచనము వినఁబడెను. ఆమహాపురుషునాజ్ఞ మీఱరానిదని మరలి వచ్చితిని. ఆచమించితివే యేల? అని యడుగ నాకుం గలభక్తిభారము చేతనని విన్నవించితిని. ఇఁకమన మరుగుదమని యాశ్యామసుందరమూర్తి మరలుజాడ కవంబఱుపఁగా నల్లనఁ దండ్రీ! హిమాలయ దర్శన



మున ధన్యుఁడనైతిని. ఇఁక నెందుఁ బోవుదమని ప్రశ్నించితిని. కన్నులు మూసికొని యుండుమా యని యాజ్ఞాపించెను. నేనట్లే చేసి యెచ్చటికిఁ దోడుకొనిపోవునో యని మనస్సు తదేకధ్యానమున నిల్పితిని. భూమిని స్పృశింపక యతివేగముగాఁ బోవుచున్నట్లు తెలిసికొంటిని. క్షణకాలమున కింక శయనింపుమనుమాట వినఁబడఁగాఁ గన్నులు తెఱతునా యంటిని ఊఁ అని వినఁబడియె. కన్నులు తెఱచిచూతును గదా నాచిన్నిమంచము. ఆచోటు. అన్నియు నట్లే యుండెను. శ్యామసుందరమూర్తి వత్సా! ఇఁక శయనింపుము. ఈయాత్ర మఱువకుము. ఇందుఁ గల్గినవిజ్ఞానము నెల్లరకుం దెల్పుము. కోటి కొక్కఁడైన గ్రహించుంగాక ఇఁక నేఁ బోయెదనని పల్కెను.

నేను మహానందము చింతయుఁ బెనఁగొన మహాపురుషా! నన్ను వదలిన నాగతి యేమని వేఁడితిని. నన్ను నీవు వీడకున్న నిన్ను నే వీడనని వాగ్దాన మొసఁగెద ననియె. మఱియు నేమో చెప్పఁబోవుచుండఁగాఁ దండ్రీ! నీనామమును దెల్పుమాయని యభ్యర్థించితిని. నీ వేమనుకొంటివని ప్రశ్నించెను. నేను శ్రీకృష్ణమూర్తివని తలంచితినంటిని. మంచిది. అట్లే తలంపుము. అని నవ్వెను. స్వామీ! యీయాత్రయందు మహర్షులు పలికినవాక్కులన్నియు నాకు మఱపునకు రాకుండ నిల్పుకొనుశక్తి గలుగ ననుగ్రహింపుమని యడిగితి "తథాస్తు" అని వరమిచ్చెను. ఇప్పటి యవతారపురుషులమాట సత్యమా యనునాప్రశ్నము రాకమునుపే యంతయు హుళక్కి. ఇదంతయు హుళక్కి. సర్వము హుళక్కి. ఇదంతయు మిథ్య. కల్పితము. ప్రకల్పితము. సంకల్పితము. వత్సా! ఇఁక నీవిట్టిసంశయముల నొందకుము. కాలము

నుపాసింపుము. చేయఁబూనినకార్యమును వదలకుము. మేలు గలుగును. మేలు గలుగును. అనుచు నదృశ్యుఁ డయ్యెను. శ్యామసుందరమూర్తీ! యని స్మరించుచుండఁగా మెలఁకువ వచ్చెను. నలువైపుల దృష్టిఁ బ్రసరింపఁ జేసితిని. నామంచమే. నాయున్న యింటిగదియే.ఆయంధకారాగారమే.ఇదేమిచిత్రమా యనుకొనుచుండ ఘటికాయంత్రము వాడుకచొప్పున ధ్వని చేసెను. స్నానమునకు వేళయాయెఁ గదాయని యూహించుచు భగవంతుఁడు తానదృశ్యుఁడగుచు నిదంతయు హుళక్కియని యెఁగదా యని తలంచుచు నిత్యకృత్యముల నెఱవేర్ప నెంచితిని. శ్యామసుందరమూర్తి కరుణానీరధి సర్వజనులఁ గాపాడుఁ గాక యని కోరుచు నాకృత్యమునకుం బూనితిని.

స్వస్తి సర్వేషాం సన్మంగళాని సంతు.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

స్వప్నయాత్ర సంపూర్ణము.

ఆంధ్ర భాషా నిల

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1929.

| | | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|---|
| వైద్యులకథ | ... | 0 | 4 |
| షేక్స్పియర్ నాటకకథలు | ... | 1 | 8 |
| సంస్కృతనాటకకథలు, శ్రీ సీతారామశాస్త్రిగారిది | ... | 1 | 4 |
| సత్యసేనవిజయము | ... | 0 | 4 |
| సావిత్రిచరిత్ర, చిన్నసైజు, పటములతో | ... | 0 | 4 |
| సూరతు కాంగ్రెసు ఉపన్యాసములు | ... | 0 | 2 |
| హరిశ్చంద్రచరిత్ర, చిన్నసైజు, పటములతో | ... | 0 | 6 |
| హితోపదేశము, వచనము, సులభశైలి | ... | 0 | 12 |
| అస్తమయము, నవల | ... | 1 | 8 |
| ఆంధ్రరాష్ట్రము | ... | 0 | 14 |
| ఆనందమఠ, అట్టబైండు | ... | 0 | 12 |
| ,, కాలికోబైండు | ... | 1 | 0 |
| ఉన్మాదిని, నవల | ... | 0 | 4 |
| ఐవన్హో ,, | ... | 0 | 8 |
| కపాలకుండల, నవల | ... | 0 | 12 |
| టిప్పు సుల్తాన్, అక్కిరాజు, ఉమాకాన్తముగారిది | ... | 1 | 4 |
| తారాబాయి, నవల | ... | 0 | 12 |
| దిలారామ ,, | ... | 1 | 4 |
| దుర్గేశనందని ,, | ... | 0 | 8 |
| బాజీరాయనిచరిత్ర | ... | 0 | 14 |
| మనోహరి, నవల, టి, యస్. రామశాస్త్రి | ... | 0 | 14 |
| మదాలస, కేతవరపు వేంకటశాస్త్రిగారిది | ... | 0 | 10 |
| రాజశేఖరుడు, గోపాలుడు(Sandford & Merton) | ... | 0 | 8 |
| రాజర్షి, రవీంద్రనాథఠాకూర్ గారిది. | ... | 0 | 14 |
| రాధారాణి | ... | 0 | 4 |
| రామచంద్రవిజయము, చి. లక్ష్మీనరసింహముగారిది | ... | 0 | 12 |
| రోషినారా | ... | 0 | 12 |
| లక్షణ, నవల | ... | 0 | 10 |
| లాలాబాయి ,, | ... | 0 | 8 |

| | | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|---|
| లీల, నవల | ... | 0 | 4 |
| విజ్జలదేవి, నవల | ... | 1 | 4 |
| వీరబాల | ... | 0 | 8 |
| సీతారామము, తల్లాప్రగడ సూర్యనారాయణరావు | ... | 1 | 4 |
| సుజనరంజని | ... | 0 | 8 |
| సౌందర్యతిలక, చి, లక్ష్మీనరసింహముగారిది | ... | 1 | 0 |
| హేమలత ” | ... | 0 | 12 |
| ఆంధ్రకన్నడబాలశిక్ష | ... | 0 | 3 |
| ఆంధ్రద్రవిడబాలశిక్ష, అరవ మభ్యసింపఁదలచు ఆంధ్రులకు మిక్కిలి యుపయోగము | ... | 0 | 3 |
| చిత్రలేఖనము (**Drawing**) | ... | 1 | 4 |
| తెనుఁగుసామెతలు, ఇంగ్లీషుసామెతలు; తర్జుమాతోసహా | ... | 1 | 0 |
| పెద్దబాలశిక్ష, నూతనముద్రితము | ... | 0 | 8 |
| బాలచంద్రోదయము, అలఘుకౌముది | ... | 0 | 8 |
| శబ్దార్థచంద్రిక, శ్రీమహాకాళి సుబ్బారాయకృత ఆంధ్రనిఘంటువు, క్రొత్తకూర్పు | ... | 4 | 0 |
| శంకరనారాయణగారి తెనుగు-ఇంగ్లీషు నిఘంటువు | ... | 5 | 0 |
| శంకరనారాయణగారి ఇంగ్లీషు - తెనుగునిఘంటువు, పెక్కుక్రొత్తపదములుచేర్చిసంస్కరింపించి మరల ముద్రింపబడినది | | 8 | 0 |
| షడ్భాషామంజరి(ఆఱుభాషల ఒక్కబిలేరి) | ... | 1 | 0 |
| పరమానందశిష్యులకథ | ... | 0 | 3 |
| బేతాళునికథలు | ... | 0 | 8 |
| రేచుక్క పగటిచుక్కకథ | ... | 0 | 3 |
| శుకసప్తతికథలు | ... | 0 | 6 |

ఇవిగాక అనేకసంస్కృతాంధ్రగ్రంథములు మాయొద్ద దొరకును.


వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ........................................
విభాగ సంఖ్య ........................................

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్ బజారు - హైదరాబాదు
ఈ దిగువ పేర్కొనబడిన తేదినాడు కాని అంతకు పూర్వము కాని ఈ పుస్తకము వాపసు చేయవలెను. (తిరిగి ఈయవలెను)

| | |
|---|---|
| 19 APR 1972 | |
| - 8 NOV 1990 | |
| | |
| | |
| | |

రచయిత ........ [illegible]
పుస్తకము ........ స్వప్న యాత్ర

ఈయవలసిన తేది. | [illegible] | [illegible]

END OF
TITLE